సేవల్లో ప్రతిభకు తెరతీసి పెట్టడం.

ఫ్రెంచి విప్లవకారుల దృష్ట్యా రాజ్యం
పౌరులందరి ప్రయోజనం, ఆనందాల కోసం
కృషి చేస్తుంది. మనిషి వివేకశీలి కాబట్టి
ఏది తనకు మంచో తెలుసుకోగలడు, తన జ్ఞానం-
అనుభవాల ద్వారా తన శక్తులను అభివృద్ధి
చేసుకోగలడు. ఇలా మనుషులందరూ (వారి
శక్తిసామర్థ్యాలు - పెంపొందించిన ద్వారా) చేయగలరు.
అందువల్ల మనుషులకు స్వేచ్ఛ కావాలి, రాజ్య
విధి పౌరుల ఈ స్వేచ్ఛని రక్షించడమే.

నాటి ఇంగ్లాండ్ లో ప్రభుత్వం లో
ఉన్నత, మధ్యతరగతులు చురుకుగా పాల్గొనేవారు.
ఫ్రాన్స్‌లా నిరంకుశమైన ప్రభుత్వాలు, మతాధికారులు

మధ్యతరగతి వారికి ప్రభుత్వంలో ఎలాంటి
భాగమూ కల్పించలేదు:

Read వోల్టేర్ in M.A. Open Uni

page: 24

ఆంగ్ల మేధావి లాక్ వలె సుఖంగా
జీవించడం, స్వేచ్ఛ, ఆస్తి అనే సహజ హక్కులు గురించి
వ్యక్తికి ఉండాలని వాదించాడు. ఈ హక్కులకు భద్రత
ఇవ్వాలని ఏ ప్రభుత్వ వ్యవస్థకు విధేయత చూపవ
సవసరం లేదు.

ఇంగ్లాండులో ప్రవాస జీవితం వోల్టేర్ ఈ దేశపు
స్వేచ్ఛా, రాజకీయ వాతావరణాన్ని చూశాడు
ప్రభావితుడై 1726 నుండి సంవత్సరాలకాలం
లో "లెటర్స్ ఆన్ ఇంగ్లీష్" అనే గ్రంథం రాసి
ఆ దేశంలోని వర్ణించారు ఫ్రెంచ్ ప్రభుత్వం ఈ
గ్రంథాన్ని తగులబెట్టించింది. ఇంగ్లాండ్ లో
1 చట్టపరమైన సమానత్వం, 2 భావ స్వాతంత్ర్యం
3 మధ్యతరగతి ప్రజలకు వారి గౌరవం
4 వర్తకులు, 5 మేధావులకు స్వేచ్ఛ కలవని
అవి ఫ్రాన్స్ లో లేవని వోల్టేర్ విమర్శించాడు

స్వాతంత్ర్యం

Q. Causes of Industrial revolution

Ans: పారిశ్రామిక విప్లవాన్ని వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో కలిగిన అసాధారణ ప్రగతి పర్యవసానం గా భావిస్తుంది.

వాణిజ్య విప్లవం ఒక పెట్టుబడిదారీ వర్గం తలెత్తేందుకు దారి తీసింది. వీళ్లు తమ మిగులు / సంపద ని మళ్లీ పెట్టుబడులుగా పెట్టేందుకు కొత్త అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. మొదట్లో వర్తకం, గనుల తవ్వకం, బ్యాంకింగ్ రంగాల్లో వీళ్లు తమ పెట్టుబడులు పెట్టినా క్రమంగా ఆ రంగాల్లో అవకాశాలు పరిమితమైపోయాయి. ఫలితంగా ఉత్పత్తిరంగానికి అధిక పెట్టుబడులు మళ్లడం మొదలైంది.

వలసరాజ్యాల ద్వారా, స్వదేశాల్లోనే పెరుగుతున్న జనాభా కారణంగా వస్తువులకి గిరాకీ బాగా కొత్త మార్కెట్లు లభించాయి. ఇవి ఉత్పత్తి అవకాశాల ని పెంచాయి.

వాణిజ్య విప్లవం లాంటి మర్కంటలిస్టు విధానం ప్రధానం గా తయారీ వస్తువుల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచడం తద్వారా ఎగుమతుల & సరుకుల లభ్యతని పెంచడం లక్ష్యం గా కలిగి ఉంది. ఇది అనుకూలమైన వర్తక బ్యాలెన్సు ను అందిస్తుంది.

17, 18 శతాబ్దాలలో నూలు వస్త్ర ప్రాచుర్యం పెరగడం లో ప్రాచీన స్పిన్నింగ్ చక్రం

లో కావాల్సినంత దారాన్ని అందించడం దాదాపు అసాధ్యం అయింది. దారం అవసరాల నిరాటంకంగా మరింత పెరిగిపోతుండడంతో శాస్త్రీయ సంఘాల వాళ్ళూ, వ్యాపార సంస్థలూ దారం ఉత్పత్తిలో మెరుగైన పద్ధతులు కనిపెట్టిన వారికి బహుమతులు ప్రకటించారు. ఈ యాంత్రిక అవసరాల పట్ల కనబర్చిన ప్రత్యేక ఆసక్తి, శ్రద్ధ వల్లే. జాన్‌కే ఫ్లయింగ్ షటిల్ [illegible] వంటివి ఆవిష్కరించబడ్డాయి.

పారిశ్రామిక విప్లవానికి కారణాలు

1. వాణిజ్య విప్లవం
2. గిరాకీ
3. పెట్టుబడులు – ఉత్పత్తి రంగానికి అధిక పెట్టుబడులు
4. సాంకేతిక - సంస్థాగత అభివృద్ధి
5. మార్కెంటలిస్టు విధానం
6. యాంత్రిక అవసరాల పట్ల కనబర్చిన ప్రత్యేక శ్రద్ధ

Q: పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండులోనే (59 W)

మొదట తలెత్తడానికి గల పలు కారణాలు తెల్పుము.

జ: వాణిజ్య విప్లవం నుంచి బ్రిటన్ ఎక్కువ లాభం పొందిన దేశం. 18 వ శతాబ్దం నాటికి బ్రిటన్ (1) పెట్టుబడిదారీ దేశాల్లో అగ్రగామిగా ఎదిగింది.

యూరోప్ లో ఇంగ్లాండుకే ఉత్కృష్టమైన (2) బ్యాంకింగ్ వ్యవస్థ ఉంది.

ఫ్రాన్స్ లాంటి చాలా దేశాలకంటే ఇంగ్లాండ్ చాలా (3) సుస్థిరంగా ఉంది. వ్యక్తి స్వాతంత్ర్యాలు, ఆస్తి పరిరక్షణలకు మించి రాజ్యం జోక్యం చేసుకోకూడదని తెల్పే విధి చూపింది. స్వేచ్ఛా వాణిజ్యం మీదున్న పలు ఆంక్షలు ఎత్తివేయబడటం, వాణిజ్యం మీదున్న పలు ఆంక్షలు రద్దు చేయబడటం జరిగింది.

(4) వలసరాజ్యాల బ్రిటన్ స్వర్గంగా భాసిల్లింది. ఆయా కాలనీల ప్రాంతాల్లో నుంచి వారి సేవలు లభ్యమయ్యేవి.

ఆయా సమయంలోని సాంఘిక పరిస్థితులు పా. వి. కి అనుకూలంగా తోడ్పడేవిగా ఉన్నాయి. ఆయా కులవృత్తులు కేవలం వారసత్వ వృత్తులు కులం గా మాత్రమే ఉండే స్థితి తొలగించబడింది. అది (5) భూస్వామ్య కులాల వ్యవస్థ

వర్షం గా త్వరితగా మారిపోయింది. అదృష్టం కొద్దీ ధనికులైన ఎవరైనా సొంతంగా ఉత్పన్నత స్థానం పొందవచ్చు. ఆదాయం పెట్టే సంవత్సరానికి $10,000 ఆదాయం గల వారెవరైనాను అతను ఎంత అల్పమైన వర్గం లో కన్పించినా పోలిక & మార్పు ఉండాలి ఉంటుందని ప్రమాణించాడు ఇలాంటి నిర్ణయాలు _ ప్రొటెస్టెంట్ ఆలయాన్ని ఉద్యోగం చేశారు.

ఆనాటి యూరోప్ లో మిగిలిన దేశాల్లో మాదిరిగా గిల్డ్ (6) విధానం ద్వారా ఉత్పత్తి చేసే వ్యవస్థ ఇంగ్లాండు లో ఎప్పుడూ లేదు బలంగా నాటుకోలేదు. పైగా చిన్న పెద్దవాటి నియమాల్ని కాదని ఉత్తర కొండల్లో లాగే వేయడం జరిగింది. పరిశ్రమలు ఉత్తర ఇంగ్లాండు లో మొదలవడానికి ఇదొక ముఖ్య కారణం.

బ్రిటన్ లో వాతావరణ (7) పరిస్థితులు కొంత మారుతున్న ఉత్పత్తికి చాలా అనుకూలం చేసినా ఉన్నాయి.

యూరోప్ లో పెద్ద తేడా దేనిలోనంటే ఇంగ్లాండు లో సంపద (8) చాలా వరకు సమంగా పంపకం అయి ఉంది. అందువల్ల ఇంగ్లాండు ఉత్పత్తిదారులు ఉద్దేశ్యాలు విలాసవస్తువుల

ఉత్పత్తి మీద గాక పెద్ద పరిమాణం లో సార్వత్రిక సాధారణ ఉత్పత్తుల మీద దృష్టి సారించే అవకాశం కలిగింది.

1. 1789 నాటికి ఇంగ్లాండు [illegible] టన్నుల బొగ్గు / ఏడాదికి
   ఫ్రాన్స్ 7 లక్షల టన్నుల బొగ్గు / ఏడాదికి
   జన బాహుళ్యం వాడటానికి భారీ ఎత్తున సరకుల ఉత్పత్తి సామర్థ్యం
2. ఇంగ్లాండు శిక్షలు తక్కువ
3. శరణార్థులకి స్వర్గం Edict of Nantes
4. ఎన్క్లోజర విధానం < రైతులు / నగరాలకి ఆవారం
5. పెట్టుబడిదారీ దేశాల్లో అగ్రగామి
6. అద్భుత బ్యాంకింగ్ వ్యవస్థ
7. యాజమాన్య నిర్వహణా నైపుణ్యం
8. ఆనకట్టల [illegible] పరిణామం
9. ఫ్యూడల్ విధానం ఇంగ్లాండులో నాటుకోలేదు.
10. అనుకూల సాంఘిక పరిస్థితులు — ధనికుల కొత్త వర్గం.
11. చాలా వరకు సంపద సమానంగా పంచిపెట్టి ఉండక ఉండడం.
12. ఉదార ప్రభుత్వం

Read [illegible] P. 167

[illegible] : ప్రపం.చ. (తె.అ.) P. 132

12

22-7-05

Q: ప్రచ్ఛన్న యుద్ధం అంతం కావడానికి దారితీసిన పరిస్థితులేవి? అంశాలను పేర్కొనుము. ప్రపంచంలో యు.ఎస్.ఎ. ఆధిపత్యాన్ని తెల్పుము.

End of cold war and U.S. ascendency in the world.

A: ప్రచ్ఛన్న యుద్ధం 1991లో అంతం అయింది. అగ్రరాజ్యాల్లో ఏ ఒకటి లేదా రెండూ అణ్వాయుధ పోటీలోని అర్థంలేని తనాన్ని, నిష్ఫలత్వాన్ని గ్రహించటం, ఇరుపక్షాలలో ఏ ఒకటి లేదా ఇద్దరూ ఈ ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతం చేయాలని చిత్తశుద్ధిగా కోరుకున్నారని అంగీకరించటం వలన ఇది సాధ్యమైంది. ప్రచ్ఛన్న యుద్ధం అంతానికి దారితీసిన ముఖ్య అంశాలు:

1. యు.ఎస్.ఎ. - సోవియట్ల మధ్య సంబంధాలలో వచ్చిన మార్పు: ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య ఉన్న సంబంధాలలో మార్పుల పర్యవసానంగానే ప్రచ్ఛన్న యుద్ధం అంతం అయింది. యు.ఎస్.ఎస్.ఆర్, యు.ఎస్.ఎ.లలో సంభవించిన కొన్ని మార్పులే సామాజిక పరిస్థితులే రెండు అగ్రరాజ్యాల మధ్య సంబంధాల మెరుగుదలకు కారణం. 1984లో యు.ఎస్.ఎ. ఎన్నికల్లో జరిగిన మళ్లీ ఎన్నికైన అధ్యక్ష

అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్, వ్యక్తుల మధ్య భావజాలంలో ఉండే తేడాను, వారి మధ్య ఉండే వ్యక్తిగత సంబంధాల ద్వారా అధిగమించవచ్చనే దృక్పథంగా విశ్వసించే వ్యక్తి. 1985లో USSR అధికార పగ్గాలు చేపట్టిన గోర్బచెవ్ నూతన తరహా సోవియట్ నాయకుడని, అతనితో మరింత విశ్వసనీయంగా చర్చలు జరపవచ్చునే మార్గరెట్ థాచర్ అభిప్రాయంతో రీగన్ కూడా ఏకీభవించాడు.

(1) గోర్బచెవ్ గత సోవియట్ నాయకులతో పోల్చినట్లు నిజంగానే విభిన్నమైన నాయకుడు. వార్సా ఒప్పందం మిత్ర రాజ్యాలైన పోలెండ్, చెకొస్లోవేకియా, బల్గేరియా, రుమేనియా మరియు హంగేరీ దేశాలు అవి (1) ఏదో అంతరంగిక, విదేశాంగ విధానాలను రూపొందించు కోటంలో స్వేచ్ఛను స్వాతంత్ర్యం, పశ్చిమ జర్మనీ (2) తూర్పు జర్మనీల పునరేకీకరణకు అంగీకరించటం వంటి చర్యలు సోవియట్ యూనియన్ పట్ల పాశ్చాత్య దేశాలకుండే భయాలను పోగొట్టటానికి దోహదం చేశాయి.

(3) అంతేకాక గోర్బచెవ్ నిరాయుధీకరణను USSR ప్రభుత్వ నూతన విధానంగా చేశారు. ప్రపంచ శాంతి పట్ల గోర్బచెవ్‌కు గల విశ్వసనీయమైన నిబద్ధత

కావుంటే, ఆయుధ ఉత్పత్తి కార్యక్రమాలవల్ల దివాళా తీసిన సోవియట్ యూనియన్ ఆర్థికపరిస్థితి కూడా ఇందుకు ఒక ముఖ్య కారణం. 1964 తర్వాత మొదటి సంవత్సరాలపాటు సోవియట్ రక్షణ వ్యయం వాస్తవ గణాంకాల్లో [illegible] ప్రతి సంవత్సరం 4 నుంచి 5 శాతం పెరుగుతూ వచ్చింది. ఆయుధ పోటీ ద్వారా 1971 నాటికి క్షిపణుల ప్రయోగంలో USA తో సమానత్వం సాధించారు, 1976 నాటికి దాదాపు 25% ఎక్కువ USA ను అధిగమించామని USSR సంతృప్తి చెందగలిగినప్పటికి, సంక్షోభంలో చిన్న ఆయుధం USA ను నిలువరించగలిగే స్థాయికి చేరుకోవడం సోవియట్ల ఆయుధ పోటీ అర్థం సరకులను పైగా సోవియట్ల ఆర్థిక సమస్యలను అధికం చేసి ఒక సంక్షోభానికి గురిచేసింది. ఈ పరిస్థితులే ప్రచ్ఛన్న యుద్ధాన్ని ముగించేందుకు గాను చర్చల ఆరంభానికి దారి తీశాయి.

ప్రచ్ఛన్నయుద్ధంపట్ల, యు.ఎస్.ఎ.లో ఉన్నంత ప్రబలమైన భావనలు, సోవియట్ యూనియన్‌లో లేకపోవడం కూడా, ప్రచ్ఛన్నయుద్ధంలో అగ్రరాజ్యాల పోటీకి

[illegible] సోవియట్ నాయకులు [illegible]

[illegible] (అందం) చేసేందుకు ~~చొరవ తీసుకో[illegible]~~

చొరవ తీసుకోవటం లేదని అభిప్రాయపడుతోంది.

చొరవ తీసుకోవటంలోనే కాక, యు.ఎస్. ప్రభుత్వంతో

పాటు, పాశ్చాత్య దేశాల ప్రభుత్వాలను, తన

నాయకులకు, [illegible] తేడా ఉండదని నమ్మించటంలో

కృతకృత్యుడైనందుకు గోర్బచెవ్ అభినందనీయుడు.

తన చుట్టూ [illegible], మార్క్సిస్టులు, [illegible] (3)

ఉన్నా, తన సరళమైన భావజాలంతో [illegible]

రీగన్ కూడా ప్రచ్ఛన్న యుద్ధం అంతానికి తనవంతు

కర్తవ్యాన్ని నిర్వర్తించాడు. గోర్బచెవ్ చేసిన

చాలా ప్రతిపాదనలు అనుకూలంగాను, త్వరగాను

స్వీకరించవలసిందిగా తన ప్రభుత్వాలపై

వత్తిడి తీసుకురావటం ద్వారా మార్గరెట్ థాచర్

కూడా ప్రచ్ఛన్న యుద్ధం అంతం కావడానికి ~~అంతాని~~ ~~అంతం చేయటంలో~~

ముఖ్య పాత్ర పోషించారు.

రీగన్ - గోర్బచెవ్ శకంగా వర్ణించబడే

1980 దశకంలో ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసిన

పెనుమార్పు మొదలు సంభవించింది. ఈ ఇరువురు

అగ్రనాయకులు 5 సార్లు సమావేశం జరిపారు. (4)

1985 జనీవాలో జరిగిన ప్రథమ సమావేశం

శుభారంభాన్ని పలికింది. తదుపరి ముఖ్య సమావేశం

1986లో రేక్‌జావిక్‌లో జరిగింది.

సమావేశంలో గోర్బచేవ్ సంపూర్ణ అణ్వాయుధ నిరాయుధీకరణ ఒప్పందాన్ని ప్రతిపాదిస్తూ, రీగన్ నుంచి 'స్టార్ వార్స్' ను విరమించే ప్రతిపాదనను ఆశించాడు. కానీ రీగన్ స్టార్ వార్స్ ను ప్రయోగశాల మాత్రమే పరిమితం చేయాలన్న గోర్బచెవ్ ప్రతిపాదనను అంగీకరించలేదు. చర్చలు విఫలమయ్యాయి. అయితే ఈ చర్చలు ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొనడానికి నాంది పలికాయి.

~~కానీ సోవియట్ యూనియన్ రక్షణ ఖర్చును తగ్గించుకోవలసిన అవసరం, దానికి పాశ్చాత్య సాంకేతిక పరిజ్ఞానం సహకారం కావలసిన ఆవశ్యకత, మాస్కో, వాషింగ్టన్ ల మధ్య జరిగే చర్చలు ప్రారంభం అయ్యాయి.~~ 1987లో వాషింగ్టన్ లో రీగన్, గోర్బచేవ్ లు ఐ.ఎన్.ఎఫ్ (ఇంటర్మీడియట్ రేంజ్ న్యూక్లియర్ ఫోర్సెస్) ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం మధ్యశ్రేణి క్షిపణుల ఉత్పత్తిని, పరీక్షలను నిషేధించింది. ఈ ~~[illegible]~~ అప్పటికే ఉత్పత్తి అయిన క్షిపణులను నాశనం చేయాలని కూడ నిర్దేశించింది. ఇరుదేశాల మధ్య ప్రత్యక్షంగా ఉండే పోరాటాలను మాత్రమే కాక, ప్రపంచ వ్యాప్తంగా కూడా పోటీని తగ్గించవలసి

ఈ కూడ ఈ ఒప్పందం ఒక కాలక్షేపంగా మిగిలిపోయింది.
రెండు అగ్రరాజ్యాల మధ్య సత్సంబంధాలకు తెరతీసింది.

మాల్టా శిఖరాగ్ర సమావేశం: చూ.పే.: 70

(5) **సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ వైఫల్యం:** [పెట్టుబడిదారీ]

ప్రపంచ వ్యవస్థలో సోవియట్ తరహా సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ ప్రత్యామ్నాయమని సోవియట్ యూనియన్ భావించింది. కానీ 1960 తర్వాత సోషలిజం వెనుకపట్టు ప్రారంభమైంది. ఆయా దేశాల రెండు అగ్రరాజ్యాల ఆర్థిక వ్యవస్థల మధ్య తేడా పెరిగిన మాట నిజమే. అయితే 1980 దశకంలో యు.ఎస్.ఎ. అప్పటికే తొలుకుపోయినా, పెట్టుబడిదారీ ప్రపంచ వ్యవస్థ, ఆ అవసరాలను తీర్చగలిగింది. సోవియట్ యూనియన్ వస్తూత్పత్తిని పెంచిన ప్రజల కోరికలను తీర్చగలిగిన స్థాయి వేగం లేనందున, వెలుపలగాని ఎదగలేకపోయింది. యు.ఎస్.ఎ. మిత్ర రాజ్యాలు కూడా త్వరగానే కోలుకుని తమ ఆర్థిక వ్యవస్థలను చక్కదిద్దుకోగలిగాయి. ప్రస్తుతం సోవియట్ యూనియన్ మిత్ర రాజ్యాలు ఎల్లప్పుడూ దానిపైనే ఆధారపడినాయి కానీ స్వతంత్రంగా నిలబడలేకపోయాయి. [ఇది USSR ఆర్థిక వ్యవస్థ మీద భారం అయింది.] సాంకేతిక పరంగా కూడా పాశ్చాత్య దేశాలు అనేక రెట్లు ముందంజ వేశాయి. ఈ విషయంలో సోవియట్ యూనియన్ ఏ మాత్రం పోటీ పడలేక పోయింది. ఈ కోణంలో చూసినప్పుడు

ప్రచ్ఛన్న యుద్ధం ఆనాటి ~~[illegible]~~ ~~[illegible]~~ [illegible]
సమస్యలు కావని చెప్పవచ్చు.

Ψ Ψ Ψ Ψ

(10) సోవియట్ యూనియన్ పతనం : వాషింగ్టన్ శిఖరాగ్ర సమావేశంలో ప్రచ్ఛన్న యుద్ధం దాదా అంతం అయినట్లయినా అది సంపూర్ణంగా అంతం అయినదనుకుంటే [illegible]. సాంకేతిక పరంగా ~~[illegible]~~ [illegible], ~~[illegible]~~ సోవియట్ యూనియన్ అస్తిత్వంలో కొనసాగుతున్నది ప్రచ్ఛన్న యుద్ధం అంతం అయిందని చెప్పవచ్చు. 40 ఏళ్ల పాటు కొనసాగిన ఆయుధాలు, భయం అంతా తేటగా చెరిగిపోయి. 1989లో సోవియట్ సామ్రాజ్య పతనం, 1989-91 లో USSR విచ్ఛిన్నం అవటం, [illegible] ప్రచ్ఛన్న యుద్ధం అంతం అయింది ~~చెప్పవచ్చు~~

Ψ ~~[illegible]~~ నమీబియా సమస్య : నమీబియాకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, నెల్సన్ మండేలా విడుదల కావించబడి, ఆయన ప్రిటోరియా ప్రభుత్వంతో జరిపిన చర్చలు, ఆ జాతి వివక్షులతో కూడిన ప్రభుత్వం స్థానే వివిధ జాతులతో కూడిన ప్రజాస్వామ్య ప్రభుత్వానికి అవకాశాలు మెరుగైనాయి. సోవియట్ యూనియన్, [illegible] సహాయ [illegible] ప్రపంచ దేశాలు ప్రిటోరియా ప్రభుత్వ జాతి వివక్షతను [illegible] కాలంగా [illegible] వచ్చాయి. ఉదాహరణకి కంబోడియన్, [illegible]

సోవియట్ బాలు ప్రజాస్వామ్యాన్ని అంగీకరించాయి. ఇవి
దశాబ్దాలుగా ఉద్రిక్తత తగ్గేందుకు తోడ్పడం చేసింది.
ఈ విధంగా రెండు అగ్రరాజ్యాలు దశాబ్దాల
⑥ సమస్యపై ఒకదానికొకటి దగ్గర అయ్యాయి. ఇది
ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రత తగ్గేందుకు తోడ్పడింది.

⑦ ψ జర్మనీ ఏకీకరణ: 1990 అక్టోబరులో, రెండు
అగ్రరాజ్యాల ఆమోదంతో తూర్పు, పశ్చిమ జర్మనీలు
ఏకీకరణ కావటం కూడ ప్రచ్ఛన్న యుద్ధం అంతం
అయ్యేందుకు చేసిన ప్రయత్నాలకు తోడ్పడింది.

⑧ ψ నాటో, వార్సా పాక్ట్ ల మధ్య ~~[illegible]~~ సంధి: 1990
నవంబరులో పారిస్ లో "కాన్ఫరెన్స్ ఆన్ సెక్యూరిటీ
అండ్ కో-ఆపరేషన్ ఇన్ యూరోప్" పై 34 దేశాలు
జరిపిన శిఖరాగ్ర సమావేశంలో NATO, ~~[illegible]~~ వార్సా
పాక్ట్ నాయకుల మధ్య నవంబర్ 19, 1990 నాడు చారిత్రాత్మక సంధి కుదిరింది.
దీనితో ప్రచ్ఛన్న యుద్ధ మేఘాలు చాలా ~~[illegible]~~ వరకు
చెదరడం మొదలైనాయి.

⑨ ψ వార్సా పాక్ట్ అంతం కావడం: నాటో, వార్సా పాక్ట్ ల
మధ్య కుదిరిన సంధికి పర్యవసానంగా, జూలై 1991లో
వార్సా పాక్ట్ దేశాలు ప్రేగ్ లో సమావేశమై వార్సా
పాక్ట్ రక్షణ కూటమిని రద్దు చేసే పత్రంపై
సంతకాలు చేశారు. దీనితో గత 36 ఏళ్లుగా ఉన్న
తూర్పు-పశ్చిమ ఘర్షణ అంతం అయింది.

దీనితో ప్రచ్ఛన్న యుద్ధం చరమాంకానికి చేరుకుంది.

<u>మాల్టా శిఖరాగ్ర సమావేశం</u>: 1989 డిసెంబర్‌లో మాల్టాలో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో ఇరుదేశాల నాయకులు ఉద్రిక్తతను తగ్గించడానికి, మధ్య ప్రాచ్య వంటి ప్రాంతాలలో పెరుగుతున్న ఘర్షణలను నివారించడానికి సీరియస్‌గా ప్రయత్నం చేశారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ~~ప్రపంచ~~ అగ్రరాజ్యాల సంబంధాలలో ఒక నూతన దశకు నాంది పలికింది ఈ మాల్టా సమావేశమని భావించబడింది. ఈ సమావేశం యు.ఎస్.ఎ., యు.ఎస్.ఎస్.ఆర్.ల మధ్య రాజకీయ సహకారానికి పునాది వేసింది.

\+ రెండు అగ్రరాజ్యాల [illegible] ఆలోచనా విధానంలో వచ్చిన మార్పు ప్రచ్ఛన్న యుద్ధం అంతం కావడానికి ఎంతగానో దోహదపడింది. రెండు అగ్రరాజ్యాలు అణ్వాయుధాలలో సమ ఉజ్జీలు అయినప్పటికి, ఆ అణ్వాయుధాలు ఆత్మహత్యా సదృశాలని ఇరుదేశాలు గ్రహించాయి. అణ్వాయుధాలతో యుద్ధం వలన ఇరుదేశాలు తిరిగి బాగుపడలేనంతగా నాశనంకావడం తప్ప, ఏ ఒక్కరు గెలవడం అనేది జరుగదని

రెండు అగ్రరాజ్యాలు తెలుసుకున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఖండాంతరాలలో సైనిక స్థావరాలను ఏర్పాటుచేసి నిర్వహించటం అలాంటి ఖర్చులతో కూడినది కావటంతో, అది అమెరికా ఆర్థిక వ్యవస్థను కృంగదీసింది. ~~ఈ వృథా వ్యయాన్ని, ముఖ్యంగా~~ అట్టి సైనిక స్థావరాల నిర్వహణ వల్ల కలిగేలాభం అతిస్వల్పం కనుక, ఈ వృథా వ్యయాన్ని అరికట్టాలని భావించటం జరిగింది.

పైగా రెండు అగ్రరాజ్యాలు, ప్రాంతీయ ఘర్షణలు, వియత్నాం, అంగోలా, ఆఫ్ఘనిస్థాన్ లలో జరిగినట్లు ప్రాక్సీ యుద్ధాల వల్ల జనాధిక ప్రయోజనం ఏమీ లేదని గ్రహించాయి. పైగా ~~పోటీ~~ పోటీ వలన రెండు అగ్రరాజ్యాల ఆర్థిక పరిస్థితి ఒడిదుడుకులకు లోనైంది. ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. USA బడ్జెట్ లోటు రికార్డు స్థాయికి చేరుకున్నది. అట్లే సుదూర ప్రాంతాలలో సైనిక పరమైన నిబద్ధతల వల్ల సోవియట్ ఆర్థికరంగంకూడా దెబ్బతిన్నది. ఈ పరిస్థితులు ఇరుదేశాల నాయకుల అంతర్మథనం వారు ఆక్రమించుకున్న స్థానాల నుంచి దిగివచ్చేట్లు చేసి, సైనిక ఖర్చును తగ్గించేట్లు చేశాయి.

24.7.05

U.S. ascendency

ప్రచ్ఛన్న యుద్ధం అంతం అయిన తరువాత, ఈ ప్రపంచంలో USA కు సైద్ధాంతిక పరంగా ఎదురులేకుండా పోయింది. చైనాలో కమ్యూనిజం ఉన్నా అది USAను ఏమీ చేయలేదు. USSR విచ్ఛిన్నమైన తర్వాత, ప్రపంచ రాజకీయాలలో తనదైన విధానాలతో శాసనం చేసేదని ఏకైక అగ్ర రాజ్యం అయినది. 1991లో కువైట్ కు విమోచన కలిగించడంలో USA నేతృత్వంలోని 28 దేశాల సంకీర్ణం ఇరాక్ పై చర్య తీసుకోవడంలో ప్రపంచంలో USA ఆధిపత్యం పెరిగింది.

~~ఆధిపత్యం~~ ప్రచ్ఛన్న యుద్ధం అంతం అయిన తర్వాత దశలో USA, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, అణ్వాయుధ వ్యాప్తి నిరోధం అంశాలను తన ప్రపంచాధిపత్య వ్యవహారం సాధించటం. అణ్వాయుధ వ్యాప్తి నిరోధానికి చేసే కృషిలో భాగంగా ఉత్తరకొరియా, ఇరాన్, ఇరాక్, లిబియా మొదలగు దేశాల అణు కార్యక్రమాలను తప్పు పట్టి ఆయా దేశాలపై ఆంక్షలు విధించింది. UNO ద్వారా ఆంక్షలు విధించ-టానికి ఒత్తిడి చేసింది.

మానవ హక్కులను USA తన విదేశాలలో

పెర స్పష్టంగా వాడుకుంటుంది. అంశంపై "కంట్రీ రిపోర్ట్స్ ఆన్ హ్యూమన్ రైట్స్ ప్రాక్టీసెస్ ఫర్ 1994" లో చైనా, ఇండియాలలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని ఆ రెండు అల్పసంఖ్యాక జనాభాల ఆదివాసీల గురించి ప్రస్తావన పెట్టి ప్రచారం చేసింది.

End of cold war Gist

Intro →

1. రీగన్, గోర్బచేవ్ ల నాయకుల ధోరణి
2. ప్ర.యు. పై అమెరికా లో ఉన్నత తీవ్ర భావన USSR లో లేకపోవడం
3. నేతల, ఐరోపా ప్రజల పాత్ర నేతలు = రీగన్, గోర్బచేవ్
4. సమావేశాలు a) జెనీవా b) రేక్‌జావిక్ c) వాషింగ్టన్ d) మాల్టా
5. సోవియట్ యూనియన్ ఆర్థిక దుస్థితి
6. [illegible]
7. 1990 అక్టోబరు జర్మనీల విలీనం
8. 1990 నవంబరు NATO - వార్సా ఒప్పందాల సంధి
9. 1991 జూలై వార్సా ఒడంబడిక రద్దు [illegible] రద్దు
10. USSR పతనం

Q: a) what is meant by the term appeasement? (b) How could such a be justified? (c) what part did it play in international affairs 1933-39?

Ans: (a) సామ్రాజ్యవాద భావాలు కలిగిన జపాన్, ఇటలీ, జర్మనీ వంటి దేశాలతో యుద్ధాన్ని నివారించటానికి, ఆ దేశాల మరీ అసంబద్ధం కాని కోర్కెలను ఆమోదించటానికి బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు అనుసరించిన విధానానికి 'బుజ్జగింపు విధానమని' పేరు వచ్చింది.

బుజ్జగింపు విధానంలో రెండు దశలు వున్నాయి.

మొదటి దశ: 1920 దశకం మధ్య నుండి 1937 వరకు ఉన్న దశ. ఈ దశలో ఏ విధంగానైనా సరే యుద్ధాన్ని నివారించాలనే ఒక అస్పష్ట భావనతో బ్రిటన్, కొన్ని సందర్భాలలో ఫ్రాన్స్ కూడా దానికి లోబడి, జర్మనీ వర్సైల్ సంధిని ఉల్లంఘించడాన్ని, (జర్మనీ పునరాయుధీకరణ), సామ్రాజ్యవాదాన్ని (మంచూరియా, అబిసీనియా, రైన్ లాండ్ ను ఆక్రమించడం మొ||) అంగీకరించారు.

రెండవ దశ: 1937 మేలో నెవిల్లీ ఛాంబర్లెయిన్ బ్రిటన్ ప్రధాన మంత్రి అయిన తర్వాత బుజ్జగింపు విధానానికి నూతనోత్తేజాన్నిచ్చాడు. అతడు హిట్లర్ ఏమి కోరుకుంటున్నాడో తెలుసుకొని, అసంబద్ధమైనవి కాని కోర్కెలను బలప్రయోగంతో కాక చర్చల ద్వారా తీర్చడానికి చొరవ చూపడం మంచిదని అతని నమ్మకం.

జర్మన్లను సంతుష్టులను చేయడానికి డావెస్, యంగ్ ప్రణాళికల ~~అనుసరించడం~~ ద్వారా 1920 దశకంలో బ్రిటన్ అనుసరించిన విధానంలో మనకు ఈ బుజ్జగింపు విధానం మూలాలు గోచరిస్తాయి. అట్లే లొకర్నో ఒప్పందాలు - వీటిలో పశ్చిమ యూరపులో జర్మనీ యొక్క తూర్పు సరిహద్దులను నిర్దిష్టంగా పేర్కొనడానికి ఇంగ్లాండ్ అంగీకరించకపోవడం. బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆస్టిన్ ఛాంబర్లెయిన్ పోలిష్ కారిడార్ రక్షణ కోసం బ్రిటన్ తన గ్రెనేడియర్లలో ఒక్కరిని కోల్పోవడానికి కూడా ఇష్టపడదని ప్రకటించినప్పుడు, జర్మన్లు తూర్పు విస్తరణకు బ్రిటన్ వెన్నుదన్నుగా ఉంటుందని భావించారు. బ్రిటన్, ఫ్రాన్సులు జర్మనీతో

యుద్ధాన్ని నివారించడానికి స్థిరంగా నిల్చియుంటుందని వాల్పర్డ్ సుదెటెనలాండ్ ను బహూకరించిన (తర్వాతం చెకొస్లొవేకియా నాశనానికి నాంది పలికి-నట్లుయుంది) మ్యూనిచ్ లో బుజ్జగింపు విధానం తారాస్థాయికి చేరింది. హిట్లర్ వంటి అతి పెద్ద రాయిలోని ఇచ్చినప్పటికి బుజ్జగింపు విధానం వైఫల్యాన్ని చవి చూసింది.

(b) బుజ్జగింపు విధానాన్ని అనుసరించిన కాలంలో ఆ విధానానికి అనుకూలంగా పెక్కు మంచి కారణాలు కన్పించాయి. ~~బుజ్జ ...~~

బుజ్జగించిన మెక్ డొనాల్డ్, బాల్డ్విన్, సైమన్, హోర్, చాంబర్లేన్ మొదలైనవారు లాయిసెఫెయిర్ విధానం సరైనదేనని విశ్వసించారు.

మొదటిది: నాజీజం అంటువ్యాధి కల్గిన కల్పిత భయానక దృశ్యాల దృష్ట్యా యుద్ధాన్ని నివారించడం ఏ విధంగానైనా అవసరం అని భావించబడింది. పైగా మరొకసారి యుద్ధం సంభవిస్తే అది భయంకర ప్రాణనష్టం ఉంటుందని ఇంగ్లండ్ విపరీతంగా ఉంటుందనే భయం ఉంది. లండన్ వంటి నగరాలపై బాంబులు కురిపిస్తారనే భీతి ఉండేది. ఇంకా ఆర్థిక సంక్షోభంలోనే కొట్టుమిట్టాడుతున్న బ్రిటన్

భారీ ఎత్తున ఆయుధీకరణ చేపట్టే స్థోమతగాని,
పెద్ద యుద్ధం వస్తే ప్రారంభ దశ ఖర్చులను
భరించే స్థోమతగాని లేదు. బ్రిటిష్ ప్రజలు
శాంతిని కోరుకోవడం కూడ బ్రిటన్ విధానాన్ని
ప్రభావితం చేస్తూ ఉంది. 1933 లో
ఆక్స్‌ఫర్డ్ యూనియన్ యుద్ధానికి వ్యతిరేకంగా
ఓటువేసింది. 1935 లో ~~బాల్డ్విన్~~ "
ఆయుధీకరణ భారీ ఎత్తున చేపట్టనని
మాటిస్తున్నానని" చెప్పి బాల్డ్విన్
ఎన్నికల్లో విజయం సాధించాడు.

2. జర్మనీ, ఇటలీ లకు ~~[illegible]~~ న్యాయమైన బాధలున్నాయని
చాలమంది భావించారు. వర్సెయిల్ లో ఇటలీ
మోసగించబడింది. జర్మనీ చాలా దారుణంగా
చూడబడింది. కనుక బ్రిటిష్ వారు పరిస్థితి
చక్కదిద్దాలని - వర్సెయిల్ సంధిలో
విధించబడిన అధికరణాలను మార్చివేయడానికి
ప్రయత్నించాలని భావించబడింది. ఇలా చేయడం,
జర్మనీ దురాక్రమణలకు పాల్పడే అవకాశాలు
పొరపొచ్చాలు ఉండవని, ఆ తర్వాత - జర్మనీ స్నేహభావాన్ని
పొందవచ్చునని భావించబడింది.

3. 'లీగ్ ఆఫ్ నేషన్స్' నిస్ప్రయోజనస్థితిలో ఉండగానే, వివాదాలు పరిష్కరించుకోవడానికి, నాయకుల మధ్య వ్యక్తిగత సంబంధాలు ఒక్కటే మార్గమని చాంబర్లైన్ విశ్వసించాడు. ఈ విధంగా హిట్లర్, ముస్సోలినిలను నియంత్రించి, నాగరికులుగా తీర్చిదిద్దవచ్చుని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించేటట్లు చేయవచ్చుని చాంబర్లైన్ భావించాడు.

4. ఆర్థిక సహకారం ఉండటం బ్రిటన్, జర్మనీ దేశాలు రెండింటికీ మంచిదే. బ్రిటన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి తోడ్పడితే, జర్మనీలో అంతర్గత హింస తగ్గిపోతుంది.

5. బ్రిటన్‌లో ముఖ్యంగా బ్రిటిష్ కన్సర్వేటివ్‌లలో కమ్యూనిస్టు రష్యాపట్ల భయం నెలకొని ఉంది. చాలామంది హిట్లర్ నుంచి ఉన్న ప్రమాదంకంటే కమ్యూనిస్టుల నుంచి పొంచి ఉన్న ~~[illegible]~~ ప్రమాదం ఎక్కువని భయపడ్డారు. కమ్యూనిస్టు రష్యా నుంచి పశ్చిమానికి విస్తరించకుండా జర్మనీ అడ్డుపడుతుందని భావించి, బ్రిటిష్ రాజకీయనాయకులు కొందరు నాజీజమలోని ~~[illegible]~~ మింగుడు-పడని విధానాలను కూడా చూసీచూడనట్లు వ్యవహరించారు సానుభూతి చూపారు. నిజానికి చాలామంది హిట్లర్ యొక్క చొరవని, అతని ~~[illegible]~~ విజయాలను శ్లాఘించారు.

6. ఒకవేళ తూర్పు స్థావరాలలో యుద్ధం రావటం అంటూ జరిగితే, దానికి బ్రిటన్ సన్నద్ధంగా లేదు తనకు

బ్రిటన్ ఇటువంటి సైనిక పరమైన చర్యలతో పాటుగా సమిష్టిక ఒకటి అంతర్లీనంగా ఉండేది. ఏకకాలంలో ఒకటి కంటె ఎక్కువ దేశాలతో బ్రిటన్ యుద్ధం చేసే స్థితిలో లేదని చాంబర్లేన్ కు బ్రిటిష్ మిలిటరీ ఉన్నతాధికారులు తేటతెల్లం చేశారు. యు.ఎస్.ఎ. ఇంకా ఏకాకితనానికే కట్టుబడి ఉండగా, ఫ్రాన్స్ బలహీనంగాను, అనైక్యంగాను ఉంది. ఎప్పుడూ బ్రిటన్ కు అగౌరవంగా [illegible] ఉండేందుకు, చాంబర్లేన్ ఆయుధీకరణ ~~[illegible]~~ వేగవంతం చేశారు. బుజ్జగింపు విధానం వెంట ఎక్కువకాలం ఉంటే, అంత ఎక్కువగా బ్రిటన్ బలోపేతం అవుతుందని, బ్రిటన్ [illegible] విదేశం [illegible] చేయి సాధించటానికి చాంబర్లేన్ భావించారు.

(C) అంతర్జాతీయ సంబంధాలు ~~[illegible]~~

నెలకొనే విధానంపై బుజ్జగింపు విధానం ఒక ప్రగాఢమైన ప్రభావాన్ని చూపింది. ~~[illegible]~~ జర్మనీ ఇటలీ వంటి ప్రభుత్వాలలో ఈ బుజ్జగింపు విధానం తాత్కాలికంగా [illegible] ఉండవచ్చునేమోకాని, [illegible] అది విఫలమవక తప్పదు. బ్రిటన్, ఫ్రాన్స్‌ల బలహీనత, ~~[illegible]~~ సరిపుచ్చుకొనే ధోరణి హిట్లర్‌ను

విషయాన్ని ప్రోత్సహించిందని, అలాగే రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసిన పోలెండ్ పై దాడికి కూడా సిద్ధపడేట్లు చేసిందని పెక్కుమంది చరిత్రకారులు విశ్వసించారు.

యుద్ధానంతర విధానం ముఖ్యంగా బ్రిటన్ వైఖరిని, ఈ విధానంలో ఫ్రాన్సు ఇష్టపడకపోయినా అంగీకరించవలసిన విధానం గ్రహించడం ముఖ్యం. ~~ఫ్రాన్సు ప్రధాన మంత్రి పాయినకేర్.~~ బ్రిటన్ జర్మనీ పట్ల ~~అనుకూలమైన~~ సానుకూల వైఖరిలో ఉన్నా, ఫ్రాన్సు ప్రధాన మంత్రి పాయినకేర్ జర్మనీ పట్ల వ్యతిరేకించారు. ఆస్ట్రియా-జర్మనీల మధ్య ~~[illegible]~~ 1931లో ప్రతిపాదించిన కస్టమ్స్ యూనియన్‌ను కూడా వ్యతిరేకించారు. 1934లో ఫ్రాన్సు విదేశాంగ మంత్రిగా ఉన్న లూయిస్ బార్థౌ (Barthou) హిట్లర్ పట్ల దృఢవైఖరి అవలంబించడమే కాక, ఇటలీ, రష్యాలను కలుపుకొని జర్మనీకి బలమైన ప్రత్యర్థి కూటమిని ఏర్పాటు-చేయడానికి ప్రయత్నించారు. ఈ కారణంగానే అలాగే నానాజాతి సమితిలో రష్యా ప్రవేశానికి మద్దతు పలికారు. 1934లో ~~[illegible]~~ రష్యా నానాజాతి సమితిలో సభ్యత్వం పొందింది. వర్సైల్స్ సంధికి వ్యతిరేకంగా జర్మనీ ఆయుధీకరణ చేపట్టడాన్ని చూస్తూ బద్ధత కల్పించటాన్ని ఫ్రాన్సు అంగీకరించదని, బ్రిటన్‌తో అలాగే తేటతెల్లం చేశారు.

బార్థౌ వారసుడైన పియర్రే లావల్ 1935లో రష్యాతో సంధి కుదుర్చుకున్నాడు కాని, సైనిక సహకారానికి అంగీకరించలేదు. దీనికి కారణం లావల్ కు కమ్యూనిస్టుల పట్ల ఉన్న అపనమ్మకమే. అదేకాక ముస్సోలినీతో స్నేహానికై తన ఆశలు పెట్టుకున్నాడు కాని, హోర్ - Laval ఒప్పందం విఫలమవ్వటంతో ~~ఆ~~ ఆశలు నిరుకారంపోయాయి. ఆ తరువాత ఫ్రాన్స్‌లో లెఫ్ట్, రైట్ వింగ్ లలో అభిప్రాయభేదాలు వచ్చాయి. రైట్ వింగ్ హిట్లర్ ను అభిమానించగా, ఫ్రాన్స్ బ్రిటన్ విధానానికి మద్దతునిచ్చింది.

బుజ్జగింపు విధానం ప్రారంభ పరాకాష్ట సందర్భాలు ఆరు ఉదాహరణలు:

1) జర్మనీ ఆయుధీకరణ ను నిరాయుధీకరణ సూత్రాల ఉల్లంఘన వంటి చర్యలు ఉపేక్షించబడ్డాయి.

2) బ్రిటన్ కు ఉన్న నౌకాబలంలో 35 శాతానికి మించకుండా, నౌకాబలాన్ని జర్మనీ నిర్మించుకోవటానికి అనుమతి ఇచ్చిన ఆంగ్లో-జర్మన్ నావల్ అగ్రిమెంట్ పై బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్సులను సంప్రదించకుండానే సంతకం చేసింది. ఇది స్ట్రెసా ఫ్రంట్ ను ఛిద్రం చేయటమేకాక, బ్రిటన్ పై ఫ్రాన్సుకు గల నమ్మకాన్ని బాగా దెబ్బతీసింది.

అధికార యంత్రాంగాన్ని, హిట్లర్ లతో అవగాహనకు లావల్ ను ఆలోచింప చేసింది.

3. అబిసీనియా యుద్ధ సమస్యలో దండయాత్ర (సంక్షోభం) బ్రిటన్ అర్థ మనస్కంగా మాత్రమే వ్యవహరించింది.

4. జర్మనీ రైన్ లాండ్ ను తిరిగి ఆక్రమించినపుడు (1936 మార్చి), ఫ్రెంచ్ వారు కలవరపడినప్పటికీ, తమ సేనలను తరలించలేదు. వారిలో ఐక్యత లేదు. అతి జాగ్రత్త వహించారు. బ్రిటిష్ వారి నుండి ఫ్రెంచి వారికి మద్దతు లభించలేదు. హిట్లర్ ప్రతిపాదించిన 25 సంవత్సరాల కాలాన్ని బ్రిటిష్ వారు మెచ్చుకున్నారు. నిజానికి తనస్థితిని సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఎయిర్ (1931-35) అయిన లార్డ్ లండన్‌డెర్రి, హిట్లర్ విజయాన్ని అభినందిస్తూ ఒక టెలిగ్రామ్ పంపినట్లు చెప్పబడింది. లార్డ్ లోథియన్ (ఒక లిబరల్) జర్మన్ సేనలు తమ స్వంత వెనుకవైపు తోటలోకి మాత్రమే ప్రవేశించినట్లు-యనడని చెప్పినారు.

5. స్పానిష్ అంతర్యుద్ధ సంఘర్షణలో ఫ్రాంకో కు ఇటలీ, జర్మనీలు నిర్ణయాత్మకమైన సహాయాన్ని అందించగా, బ్రిటన్, ఫ్రాన్స్ లు కాని ఏ మాత్రం జోక్యం చేసుకోలేదు. ఇటలీ అబిసీనియాను ఆక్రమించు

ఆంగ్లో-ఇటాలియన్ ఒప్పందం (1938 ఏప్రిల్) ~~ముస్సోలిని~~ ~~[illegible]~~ తద్వారా ముస్సోలినీని తన సేనలను ఉపసంహరించేందుకు ఒప్పించే ప్రయత్నాన్ని బ్రిటన్ చేసింది. కాని ముస్సోలినీ ఈ బేరసారాలకు లొంగలేదు.

6. జర్మనీ, ఆస్ట్రియాల మధ్య అన్ష్లస్ (Anschluss) పట్ల బ్రిటన్, ఫ్రాన్స్‌లు తమ తీవ్ర నిరసనను వ్యక్తం చేసినప్పటికీ, బ్రిటన్‌లో చాలామంది దానిని ఒక జర్మన్ గ్రూపు ఇంకొక దానితో చెందిన సహజ విలీనంగా భావించారు. బ్రిటన్ ఎటువంటి చర్యలు ఉపక్రమించక పోవడంతో చెకోస్లోవేకియాపై తన డిమాండ్ ను పెట్టేటట్లు ప్రోత్సహించినవారయ్యారు. ఫలితంగా మ్యూనిచ్ లో చాంబర్లేన్ బుజ్జగింపు విధానం తారాస్థాయికి చేరి, హిట్లర్ అత్యంత గొప్ప విజయాన్ని సాధించాడు

U.S. Ascendency

ప్రజాస్వామ్యం: అమెరికా

అమెరికా ప్రపంచంలో తన ఆధిపత్యాన్ని నిల్పుకునేలా దాని జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఇరాక్ లాంటి దేశాల్లో 'విప్లవాల' ద్వారానూ ఆఫ్ఘన్, సౌదీ అరేబియా, పాకిస్థాన్ లాంటి దేశాల్లో "పరిణామ ప్రక్రియ" ద్వారానూ ప్రజాస్వామ్య వ్యాప్తి చేయాలని ప్రయత్నిస్తుంది. 2005 లో "అమెరికా - ఇండియా గ్లోబల్ డెమొక్రసీ ఇనిషియేటివ్" ను కుదుర్చుకుని ఈ ఒప్పందాన్ని కూడా యు.ఎస్. ప్రజాస్వామ్య వ్యాప్తి కి తన పరపతి విస్తరణకి వాడుకుంటోంది.

ఈ ప్రజాస్వామ్య వ్యాప్తి పేరుతో మధ్య ఆసియా దేశాల్లో "వెల్వెట్ రివల్యూషన్స్" ని తెర వెనుక నుంచి యు.ఎస్. నడిపించి తనకు అనుకూలంగా ఉండే ప్రభుత్వాల్ని ఆయా దేశాల్లో నిలిపింది. జార్జియా లోని "రోజ్ విప్లవం" లోని "ట్యూలిప్ విప్లవం" ఉక్రెయిన్ లోని "ఆరెంజ్ విప్లవం" ఇందుకు ఉదాహరణలు.

సూక్ష్మం గా పరిశీలిస్తే రష్యా సరిహద్దుల్లో ఉన్న మధ్యఆసియా దేశాలన్నింటా తనకి అనుకూలంగా ఉండే ప్రభుత్వాల్ని ఏర్పర్చి రష్యాని శాశ్వతంగా ఇరకాటం లో పెట్టి బలహీన పరిచే లక్ష్యంగా ఇది కన్పిస్తుంది. ఈ దేశాల్లో అమెరికా నిధులతో పనిచేసే NGOలు గట్టి బలం కలిగి ఉండడం గమనించదగింది.

మరోవైపు మధ్యఆసియా చమురు నిల్వల్ని తన ప్రయోజనాలకి వాడుకోవడానికి కూడా యు.ఎస్. ఈ ప్రాంత దేశాల ప్రభుత్వాల్ని తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఈ వెల్వెట్ విప్లవాలు ఉపయోగిస్తుందని చెప్పవచ్చు.

ఉగ్రవాదం

యు.ఎస్. "గ్లోబల్ వార్ ఆన్ టెర్రరిజం" పేరుతో ప్రపంచ దేశాలకి ఉగ్రవాద వ్యతిరేక పోరాటం లో నాయకత్వ ~~పా~~త్ర పోషిస్తుంది. ఆఫ్ఘన్ లో తాలిబన్ల అధికారాన్ని అంతం చేసింది. ఈ క్రమంలో భాగం గా ప్రపంచం లోని వివిధ దేశాల లో ముఖ్యంగా మధ్యఆసియా దేశాల్లో యు.ఎస్. తన రక్షణ సంబంధ సైనిక స్థావరాల్ని ఏర్పరుచుకుంది. తద్వారా ప్రపంచం లోని వీలయినంత విస్తృత


భూభాగం లో తన సైనిక శక్తి ని విస్తరించే విధానాన్ని యు.ఎస్. అవలంబిస్తుందని ఆధునిక ప్రపంచ వ్యవహారాల విశ్లేషకులు వివరిస్తున్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం

ప్రపంచ దేశాలపై తన పెత్తనాన్ని చెలాయించేందుకు యు.ఎస్. వినియోగించే మరో ప్రాతిపదిక అణ్వస్త్రవ్యాప్తి నిరోధం. ఈ పేరు తోనే ఇరాక్ మీద యుద్ధం చేసింది. ఉత్తరకొరియా మీద ఆంక్షలు విధిస్తున్నది ఈ కారణం తోనే. వేధిస్తున్నది ఈ అంశం ఆధారంగా ఇరాన్ ని పైననే. అణ్వస్త్రవ్యాప్తి నిరోధం కోసం యు.ఎస్. "ప్రొలిఫెరేషన్ సెక్యూరిటీ ఇనిషియేటివ్" ను ప్రతిపాదించింది. అమెరికా నేతృత్వం లో ఎంపిక చేసిన దేశాల గ్రూపు నౌకా బలం, వైమానిక దళాలు అంతర్జాతీయ జలాలలో అణు పరికరాలు, పదార్థాల రీత్యా అనుమానాస్పదమైన నౌకలను నిలువరించడం దీని ముఖ్య ఉద్దేశం. అనుమానం ఉన్న ఓడ పైకి ఒక దేశానికి చెందిన నౌక, వైమానిక బలాలు దాడి చేయవచ్చని యు.ఎస్. ఏ అధికారం తో దేశాలు దాడి చేయగలదనే ప్రశ్న ఇందులో ఉదయించి భారత్ వంటి దేశాలు ఈ PSI కి దూరంగా ఉన్నాయి. కానీ యు.ఎస్. పెత్తనపు ధోరణి కి ఇదొక నిదర్శనం!

"గ్రేటర మిడిల్ ఈస్ట్" పథకం యు.ఎస్. మధ్య ప్రాచ్యం లో తన ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి తోడ్పడేది. అరబ్ ప్రపంచం, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్, టర్కీ, ఇజ్రాయెల్ లను కలిపి మహా మధ్యప్రాచ్యం గా యు.ఎస్. ప్రకటించింది. ఈ ప్రాంత దేశాల్లో ప్రజాస్వామ్యం, మంచి ప్రభుత్వం, విజ్ఞానం గల సమాజం, ఆర్థిక పరంగా అవకాశాలు అందించడానికి పాశ్చాత్యమైన అభివృద్ధి చెందిన దేశాలు కృషి చేయాలని తెలిపి ఇస్లాం నుంచి ఉగ్రవాదం, అక్రమ వలసలు వంటి అంతర్జాతీయ సమస్యలు తలెత్తుతాయని యు.ఎస్. ప్రతిపాదించింది. ఈ అభివృద్ధి కార్యక్రమం లో యు.ఎస్. నాయకత్వం అందిస్తుంది.

- మానవ హక్కులు
- ప్రజాస్వామ్యం
- ఉగ్రవాదం
- అణ్వస్త్ర వ్యాప్తి
- గ్రేటర మిడిల్ ఈస్ట్



① "Q"

Unification of Italy

" The only thing wanting to 20 millions of Italians, desirous of emancipating themselves is not power, but faith " (Mazzini)

Ans: ఇటలీ ఏకీకరణోద్యమానికి జోసఫ్ మాజిని ఆత్మశక్తిని అందించాడు. అతడు ఆదర్శవాది, గొప్ప దేశభక్తుడు.

"పరాయి పాలన నుండి విముక్తి పొంది ఐక్య ఇటలీగా రూపొందాలని కోరుకుంటున్న 20 మిలియన్ల ఇటాలియన్లకు కావాల్సింది, వారు పొందాల్సి ఉన్నది శక్తి కాదు, నమ్మకం" అన్నది మాజిని అంతరంగం. అందువల్లనే మాజిని తన జీవితం లో ప్రధానంగా ఇటాలియన్ల లో జాతీయతా భావాన్ని నిరంతరం రగిలించడం, తాము ఐక్య ఇటలీగా ఏర్పడగలమన్న నమ్మకాన్ని విశ్వాసాన్ని వారి లో పెంపొందించడం కోసమే కృషి చేశాడు.

మాజిని మొదట తన ఆశయసాధన కోసం కార్బొనారి సంఘం లో చేరాడు. కాని అందులో సామర్థ్యం, క్రమశిక్షణ లేవు. కచ్చితమైన ఆశయాలు కూడా లేవు. కనుక మాజిని 1831 లో మార్సెల్స్ లో "యంగ్ ఇటలీ" అనే కొత్త సంఘాన్ని స్థాపించాడు. ఈ యంగ్ ఇటలీ ప్రధాన ఆదర్శం

విప్లవానికి ముందు ఒక పునరుజ్జీవనం జరగాలి (Revolution should be preceeded by a Renaissance). ~~అంటే~~ ఇటలీ ఏకీకరణ కోసం ఒక ఉద్యమాన్ని ప్రారంభించే ముందు ఇటాలియన్లందరిలో తాము ఇక్కడ ఇటలీని తప్పక సాధించగలమన్న గట్టి ఆత్మవిశ్వాసం ఏర్పడాలి, ఆ మానసిక స్థితికి వారు ఎదగగలగడాన్ని మాజినీ పునరుజ్జీవనంగా తలచాడు.

ఈ ఆత్మవిశ్వాసాన్ని ఇటాలియన్లలో కలిగించేందుకు మాజినీ ఇటలీ అనేది కేవలం "భౌగోళిక నామం కాదు, అది ఒక జాతి, దానికి గొప్ప వారసత్వం ఉన్నది" అని ఇటాలియన్లు భావించి జాతీయ భావాన్ని కలిగి ఉండడం తన ప్రధాన ఆశయంగా పెట్టుకున్నాడు.

జాతీయ భావ ప్రచారాన్ని యంగ్ ఇటలీ విద్యార్థి విద్యను వ్యాప్తి చేయడం, తిరుగుబాట్లు చేయడం వంటివి చేసింది.

మాజినీ రచనలు ఇటలీలో గొప్ప చైతన్యాన్ని తెచ్చాయి. ~~అతని~~ రచనల్ని ప్రభుత్వం నిషేధించినప్పటికీ ప్రజలు రహస్యంగా చదివేవారు. 1848 లో మాజినీ చేయించిన తిరుగుబాటు విఫలమై ~~అతడు~~ ఇంగ్లాండు పారిపోవలసి వచ్చింది. ~~అయితే~~ ప్రవాసంలో ఉంటూ కూడా మాజినీ తన రచనల ద్వారా యంగ్ ఇటలీ ఉద్యమాన్ని కొనసాగించాడు. ఫలితంగా ఇటాలియన్లలో

జాతీయ భావం నానాటికుండా సజీవంగా కొనసాగింది. మాజినీ భావాలు ఇటలీ అంతటా ప్రచారం జరుగుతూనే ఉన్నాయి. దాని ఫలితంగా కొద్ది కాలం తర్వాత కవూర్, గారిబాల్డి, విక్టర్ ఇమాన్యుయేల్ లు సులభంగా ఇటలీ ఐక్యత ను సాధించగలిగారు. అందువల్లే 'ఇటలీ ఐక్యత సంధానకర్త గా ఆధునిక చరిత్ర లో ఉన్నతమైన స్థానం లభించినది' అని లిప్సన్ శ్లాఘించాడు.

"Q" (2) "The war of the princes was finished, that of the peoples begun" (Mazzini)

Ans: ఇటలీ ఏకీకరణ కోసం 1820 ల నుండే ప్రయత్నాలు జరిగాయి. 1821 పీడ్మాంట్ తిరుగుబాటు 1830 పాపల్ రాజ్యాల తిరుగుబాటు విఫలమయ్యాయి. 1848 ఫ్రెంచి విప్లవం ప్రభావం లో కౌంట్ కవూర్ సార్డీనియా రాజైన ఛార్లెస్ ఆల్బర్ట్ ను ఇటలీ విముక్తి కోసం పోరాడమని శక్తివంతంగా విజ్ఞప్తి చేశాడు —

"సార్డీనియన్ రాచరికానికి & కీలక సమయం ఆసన్నమైంది. జాతికి రాజు కి తెరచబడ్డ ఒక మార్గం — తక్షణ యుద్ధం!"

ఇప్పుడిక ఇటలీ విముక్తి పోరాటం విప్లవాత్మకమైన తిరుగుబాటు కాదు. ఇప్పుడది ఒక ఇటాలియన్ రాజవంశీయుడి నేతృత్వం లో ఇటాలియన్ సైన్యం మద్దతు తో ఒక జాతీయ యుద్ధం గా మారింది. కానీ 1848 కస్టోజా యుద్ధం లో ఆస్ట్రియన్ సేనలు ఇటాలియన్ల ను ఓడించాయి. దాంతో జాతీయ విప్లవం కు అడ్డుకట్ట పడింది.

1848 కస్టోజా యుద్ధం లో ఆస్ట్రియన్ విజయం ఇటలీ ఏకీకరణ పై తీవ్ర ప్రభావం చూపింది. సార్డీనియన్ రాజు జాతీయ పోరాటం నుంచి తప్పుకున్నాడు. రాచరిక పక్షం దాని ప్రతిష్ట కోల్పోయింది.

ఇటలీ ఏకీకరణకై మూడు భిన్న మార్గాల మధ్య మొదటి నుంచీ పోటీ ఉండేది. అవి

1) మాజినీ నేతృత్వం లో రిపబ్లికన్ మార్గం
2) జియోబర్టీ ప్రతిపాదిత - పోప్ ప్రెసిడెన్సీ లో ఇటాలియన్ రాజ్యాల సమాఖ్య.
3) సవాయ్ వంశం అంటే పీడ్మాంట్ రాజు నేతృత్వం లో ఇటలీ ఏకీకరణ - రాచరిక పక్షం.

ఎప్పుడైతే కస్టొజా యుద్ధ ఓటమి వల్ల రాచరిక పక్షం దాని బలాన్ని కోల్పోయిందో అప్పుడది రిపబ్లికన్ ఉద్యమ పక్షాన్ని బలపరిచింది. దాంతో ఇటాలియన్ ప్రజలు మాజినీ నాయకత్వం కోసం చూడక తప్పలేదు. ఈ సమయం లోనే మాజిని

"రాజకుమారుల యుద్ధం ముగిసింది,
ప్రజలది మొదలైంది"

అని ప్రభావవంతం గా ప్రకటించాడు. పరిస్థితి ని ఆసరాగా చేసుకుని మాజిని గారిబాల్డీ సహాయం లో పోప్ ను ఓడించి మధ్య ఇటలీ లో రిపబ్లిక్ స్థాపించాడు. కాని మాజిని విజయం తాత్కాలికమే అయ్యింది. కథొలిక్కుల సానుభూతి సంపాదించేందుకు గానూ ఫ్రాన్స్ రాజు మూడవ నెపోలియన్ రిపబ్లిక్ ని అంతం చేసి పోప్ ని పునః ప్రతిష్ఠించాడు.

మాజినీ రిపబ్లిక్ అంతం చేయబడటం తో రిపబ్లికన్ మార్గం ప్రజల్లో దాని బలాన్ని

చెప్పబడింది. అయితే మాజినీ ప్రభావం వల్ల ఇటాలియన్లందరూ వారు ఇటలీ లో ఏ భాగం లో ఉన్నప్పటికి దానితో సంబంధం లేకుండా ఇటలీ జాతీయ ఉద్యమం లో పాల్గొన్నారు. జాతీయవాద & ఉదారవాద లక్షణాలైన ఐక్యతా భావం చివరికి సాధించబడింది.

అంతిమంగా చార్లెస్ ఆల్బర్ట్ తన కొడుకు విక్టర్ ఎమ్మాన్యువల్ II కి సింహాసనాన్ని అందించడం, ఎమ్మాన్యువల్ II నేతృత్వం లో కవూర్ ప్రధానమంత్రి మేధస్సు లో ఇటలీ ఏకీకరణ సాధించబడింది.

Q4 "Good News! The Piedmontese have been beaten. Now we shall be our own masters. We will fight a people's war, we will chase the Austrians out of Italy and set up a federal republic"

— Cattaneo, the leader of Milanese republicans

(3) "Q" "The die is cast, and we have made history"
(Cavour)

Ans: 'ఇటలీ అనే మహావృక్షం కి మేధస్సు' అని ఆంగ్లకవి జార్జి మెరిడిత్ కవూర్ ని పొగడటం అక్షరసత్యం. అటువంటి కవూర్ మేధస్సు, ఆయన చెప్పిన 'The die is cast, and we have made history' అన్న కవూర్ మాటల్లోనే వ్యక్తమౌతుంది.

ఇటలీ భూభాగాల నుంచి ఆస్ట్రియాను తరిమి వేయడానికి ఇటాలియన్లకు విదేశీ సహాయం చాలా అవసరమని తొలుత గుర్తించిన నేత కవూర్. ఆ విదేశీ సాయం కోసమే కవూర్ ఇటాలియన్ సేనల్ని క్రిమియన్ యుద్ధం లో పాల్గొనేట్లు చేశాడు. యుద్ధానంతరం కవూర్ స్వయంగా పారిస్ సంధి కి హాజరయ్యాడు. మూడవ నెపోలియన్ మద్దతు సంపాదించాడు.

ట్యూరిన్ లో పార్లమెంట్ ప్రారంభ సమావేశంలో విక్టర్ ఎమాన్యుయేల్ ఇటలీ లోని విభిన్న ప్రాంతాల నుంచి వినవస్తున్న ఆర్తనాదాల్ని పీడ్మాంట్ విస్మరించ లేదని ప్రకటించాడు. ఈ ప్రకటన ప్రాధాన్యం అందరికీ తెలిసిందే! ట్యూరిన్ లోని ఇంగ్లాండు మంత్రి 1815 ఒప్పందాల పై రాకెట్ పడబోతుందని యూరోప్ మరో యుద్ధాన్ని చూడనుందని వ్యాఖ్యానించాడు. యుద్ధాన్ని నివారించడానికి దౌత్యవేత్తలు చేయగలిగిందంతా చేసింది. దౌత్యపర ఒత్తిడి ఎంత తీవ్రంగా ఉందంటే మూడవ నెపోలియన్ తాను ఎమాన్యుయేల్ కు పీడ్మాంట్ అన్యాయంగా దురాక్రమణకు గురవుతుంటే మాత్రమే సహాయం అందిస్తానని వాగ్దానం చేయాలని చెప్పాల్సి వచ్చింది.

ఇటాలియన్ ప్రశ్న ని సమాన స్థాయి లో చర్చించేందుకు గానూ ప్రతిపాదించిన యూరోపియన్ కాంగ్రెస్ లో తనను చేర్చుకోనేటట్లయితే తాను నిరాయుధీకరణ చేపడతానని సార్డీనియా వెల్లడించిన తరుణం లో ఆస్ట్రియా సార్డీనియా వేగిరంగా నిరాయుధీకరణ చేపట్టాలని అల్టిమేటం ఇచ్చింది. కవూర్ ఈ అల్టిమేటం ను ఆనందాతిరేకం లో "The die is cast and we have made history" అని ఉద్ఘాటించాడు.

ఆస్ట్రియా తో యుద్ధాన్ని, ఈ యుద్ధం లో విదేశీ సాయాన్ని కోరుతున్న కవూర్ అవి రెండూ లభించే పరిస్థితి ని ఆస్ట్రియా కల్పించిన ఆనందం లో అలా అన్నాడు. తన పాచిక పారిందని పొంగి పోయాడు.

సార్డీనియా అల్టిమేటం ను తిరస్కరించింది. ఆస్ట్రియా సేనలు పీడ్మాంట్ లో ప్రవేశించాయి. యూరోప్ కళ్ల లో ఆస్ట్రియా దురాక్రమణ దారు గా నిలిచింది. నెపోలియన్ III పెట్టుకున్న నిబంధన నెరవేరినట్లయ్యింది. దాంతో ఫ్రాన్స్ కూడా యుద్ధం ప్రకటించింది. ఇటాలియన్, ఫ్రెంచి సేనలు మాజెంటా, సాల్ఫరినో యుద్ధాల్లో ఆస్ట్రియన్స్ ను ఓడించారు. ఇటలీ కి లాంబార్డీ దక్కింది.

"Q" (4) "They have stopped me from making Italy by diplomacy from the north; I will make it by revolution from the South"

Ans: ఇటలీ ఏకీకరణోద్యమం లోని ఘట్టం లో ఫ్రాన్సు, ఇటలీ ఉమ్మడి సేనలు ఆస్ట్రియా ని మాజెంటా, సల్ఫెరినో యుద్ధాల్లో ఓడించినాయి. ఫలితంగా ఇటలీ కి లాంబార్డీ దక్కింది. ~~అయితే~~ నెపోలియన్ III అర్ధాంతరంగా సమరయాత్ర నిలిపివేయడం తో వెనీషియా ఆస్ట్రియా వద్దే ఉండిపోయింది.

లాంబార్డీ విముక్తి తర్వాత మధ్య ఇటలీ లో తిరుగుబాట్లు చెలరేగాయి. టస్కనీ, మొడెనా, పార్మా లలో పాలకుల్ని బహిష్కరించారు. బొలోగ్నా, రొమాగ్నా లలో పాపల్ లెగేట్స్ ను బహిష్కరించారు.

రొమాగ్నా పీడ్మాంట్ లో విలీనం అంగీకరించింది. మొడెనా ఎమ్మాన్యుయేల్ పంపిన 'ఫరిని' ని కమీషనర్ గా ఒప్పుకుంది. పార్మా కూడా నియమించిన గవర్నర్ ను అంగీకరించింది. టస్కనీ లో ఎమ్మాన్యుయేల్ (Pallieri) బానకాంపగ్ని ని కమీషనర్ గా నియమించాడు. తిరుగుబాట్లు అనంతరం సంధి కుదిరిన తర్వాత పీడ్మాంట్ కమీషనర్లందరూ పదవిని విడిచి రావాలని ఎమ్మాన్యుయేల్ చెప్పాడు. బానకాంపగ్ని మరలిన తర్వాత అక్కడ టస్కనీ నియంత అయిన రికసోలి, మొడెనా-రొమాగ్నా లలో ఇంకా దేశ ఫరిని వీరిద్దరూ వారి రాజ్యాల్లో నిర్మాణాత్మకమైన

ఇటాలియన్ రాజ్యం లో విక్టర్ ఎమ్మాన్యువల్ రాజ్యాంగబద్ధ అధికారం క్రింద సభ్యులుగా చేర్చుకోవాలని కోరారు. జ్యూరిచ్ శాంతి సమావేశం ముగిసేదాకా రాజు నిర్ణయం వాయిదా పడింది. ఇంతలో మధ్య ఇటలీ రాజ్యాలు కలిసినా రాణిమాతని రెజెంట్ గా ఎన్నుకున్నారు. ఈ రెజెంట్ విక్టర్ ఎమ్మాన్యువల్ ను అప్పగిస్తాడని భయపడిన నెపోలియన్ III అతడి నియామకాన్ని వీటో చేసి మధ్య రాజ్యాల వ్యవహారమంతా యూరోపియన్ కాంగ్రెస్ కు అందించాలన్నాడు. కాని యూరోపియన్ శక్తులు ఈ విషయం పై అంత ఆసక్తి లో లేవు.

చివరికి మధ్యరాజ్యాల ప్రజలే వారి భవిత నిర్ణయించుకోవచ్చని సూచించారు. వారు సార్డీనియా లో కలిసిపోవాలనే కోరుకుంటారనే విషయం తెలిసిందే కాబట్టి నెపోలియన్ ఎన్నో త్యాగాల తర్వాత లాభ ఇంతవరకూ తనది నీస, సెవాయ్ లను ఫ్రాన్స్ కి కలిపేయాలని కోరాడు. ఈ కోరిక కి అంగీకరించి తద్వారా నెపోలియన్ III ముందరి కాళ్ళకి బంధం వేసి మధ్య రాజ్యాలు ఇటలీ లో విలీనం అయ్యేందుకు అతని అంగీకారాన్ని కవూర్ సంపాదించాడు. మధ్య రాజ్యాల్లో ప్లెబిసైట్లు జరిగి అవన్నీ ఇటలీ లో విలీనమయ్యాయి.

తర్వాత కవూర్ తన పంథా మార్చాడు

"దౌత్య మార్గం లో ఇటలీ నిర్మించేందుకు
నన్ను వారు ఉత్తరాన అడ్డగించారు, నేను
దానిని విప్లవం ద్వారా దక్షిణం నుంచి సాధిస్తాను"

అని కొత్త మార్గాన్ని ప్రవచించాడు.

రాజులు, విదేశీ సహాయకుల నుంచి కవూర్ మాజిని, గారిబాల్డీల వైపు ప్రజలని విప్లవ మనస్తత్వం వైపు లాగాడు. ఇది కవూర్ అవకాశవాది అన్న విషయం తెల్పుతుంది.

మధ్య రాజ్యాల విలీనం తర్వాత ఒక ఏడాది లోనే మొత్తం నేపుల్స్, సిసిలీ రాజ్యాల్ని ; రోమ్ దాని పరిసరాలు తప్ప మిగిలిన పాపల్ జమీనులన్నీ స్థానిక ప్రజల తిరుగుబాట్లు, గారిబాల్డీ సైనిక చాతుర్యం తో ఇటలీ లో విలీనమయ్యేలా కవూర్ చేశాడు. చెప్పింది చేసి చూపాడు.

"Q" (5) "Italy must be saved from foreigners, evil principles and men" (Cavour)

Ans: ఇటలీ ఏకీకరణోద్యమం లో తొలి ఘట్టం ఫ్రాన్సు సాయంతో ఆస్ట్రియా ని ఓడించి 'లొంబార్డీ' సంపాదించడం. దాని వెంటనే మధ్య ఇటలీ రాజ్యాలు (x) ప్లెబిసైట్లు ప్రజాభిప్రాయం కారణం గా అవన్నీ ఇటలీ లో విలీనం పొందాయి. (x) తిరుగుబాట్లు చెలరేగి చివరికి

సిసిలీ, నేపిల్స్ విలీనం కోసం కవూర్ దౌత్యనీతి మీద కాక ప్రజా తిరుగుబాట్ల మీద ఆధారపడ దలిచాడు. సిసిలీ తిరుగుబాటు దార్లు 1859 లో గారిబాల్డి సాయం కోరారు. వారు విక్టర్ ఇమ్మాన్యుయేల్, ఇటలీ పేరు మీదుగా తిరుగుబాటు చేస్తున్నట్లయితే సాయం చేస్తానన్నాడు. కవూర్ బహిరంగంగా తటస్థంగా ప్రవర్తించినా తిరుగుబాటు కు రహస్య మద్దతు ఇచ్చాడు.

గారిబాల్డి తన రెడ్ షర్ట్స్ తో సిసిలీ లో ప్రవేశించి "కాలటాఫిమి" యుద్ధం లో స్థానిక నియపొలిటన్ పాలక సైన్యాన్ని ఓడించి తనను సిసిలీ పాలకుడి గా ప్రకటించుకున్నాడు. నేపిల్స్ లో గారిబాల్డీ కి ప్రజలు రెండవ క్రీస్తు మాదిరిగా నీరాజనాలు పట్టారు. అది చూసి నేపిల్స్ రాజు 'ఫ్రాన్సిస్' కి పారిపోయాడు. గారిబాల్డీ నేపిల్స్ కి కూడా పాలకుడిగా ప్రకటించుకున్నాడు.

సిసిలీ విలీనం తప్పనిసరిగా చేయాలన్న ప్రతిపాదన కి గారిబాల్డీ వెంటనే అంగీకరించకపోవడం

కవూర్ ని ఆందోళనకి గురి చేసింది.

గారిబాల్డి రోమ్ పై ఆ తర్వాత

జాతీయ ప్రయోజనాన్ని విదేశీ జోక్యాన్ని రెచ్చగొట్టే తెగించే విప్లవ మార్గం అవలంబించడం ద్వారా గానీ ; వ్యతిరేక సూత్రాల్ని ఆదరించడం - సవాయ్ వంశ నేతృత్వం లో రాజ్యాంగ బద్ధ రాచరికం అనే దానికి వ్యతిరేకం గా రిపబ్లికనిజాన్ని చెప్పడం ద్వారా గానీ ప్రమాదం లో పడవేయరాదు. సరైన నిర్దేశకత్వం లేని అత్యుత్సాహవంతుడైన గారిబాల్డి అతని అనుయాయుల వంటి (పిచ్చి మనుషులు) వారి చర్యల నుంచి కూడా జాతీయ ప్రయోజనాన్ని కాపాడాల్సి ఉంది.

రిపబ్లికన. అతను ఏకీకరణోద్యమానికి ప్రజా పంథాన్ని అందించే ప్రమాదం ఉంది. దాని ఫలితం జాతీయతా ప్రయోజనాన్ని దెబ్బతీసే అంతర్యుద్ధం రావొచ్చు. దాన్ని నివారించేందుకే కవూర్ ఈ సాహసోపేత చర్య తీసుకున్నాడు.

విక్టర్ ఎమ్మాన్యుయెల్ పాపల్ రాజ్యాలపై దండెత్తి అంబ్రియా, మార్చెస్ లను ఆక్రమించాడు.

కవూర్ ని ఆందోళనకి గురి చేసింది.

గారిబాల్డీ రోమ్ పై ఆ తర్వాత వెనిస్ పై దాడి చేయాలని తలచాడు. అలా ముందుకెళ్లడం అంటే ఫ్రాన్స్, ఆస్ట్రియా లతో యుద్ధం కొని తెచ్చుకోవడమే! అందువల్ల కవూర్, ఎమ్మాన్యువల్ లు రోమ్ పై దాడి చేసి ప్రస్తుత విజయాల్ని వృథా పోనీయవద్దని గారిబాల్డీ ని హెచ్చరించారు. కాని గారిబాల్డీ దాన్ని పట్టించుకునే మూడ్ లో లేడు. గారిబాల్డీ ముందుకు చొచ్చుకెళ్లి రోమ్ పై దాడి చేయడం ఎంత ప్రమాదమో అంచనా వేసిన కవూర్ అతన్ని అడ్డగించ నిశ్చయించాడు. గారిబాల్డీ ని ఆపేందుకు ఎమ్మాన్యువల్ నాయకత్వం లో భారీ సైన్యాన్ని పంపుతూ కవూర్

"ఇటలీ ని ఎలాగైనా విదేశీయులు,
చెడు శక్తులు, మనుషుల నుంచి కాపాడాలి"

అని చెప్పాడు.

కవూర్ ఈ నిర్ణయం తీసుకోవడానికి మరో ముఖ్య కారణం ఉంది. గారిబాల్డీ హృదయం లో గొప్ప రిపబ్లికన్. అతను ఏకీకరణోద్యమానికి రిపబ్లికన్ ప్రభావాన్ని ఆపాదించే ప్రమాదం ఉంది. దాని ఫలితం జాతీయతా ప్రయోజనాల్ని చావుదెబ్బ తీసే అంతర్యుద్ధం రావొచ్చు. దాన్ని నివారించేందుకే కవూర్ ఈ సాహసోపేత చర్య తీసుకున్నాడు.

విక్టర్ ఎమ్మాన్యుయేల్ పాపల్ రాష్ట్రాల పై దండెత్తి అంబ్రియా, మార్చెస్ లను ఆక్రమించాడు.

రోమ్ కెళ్తున్న గారిబాల్డీ ని అడ్డగించేందుకు తొందరపడ్డాడు. గారిబాల్డీ సిసిలీ, నేపిల్స్ లను సార్డీనియా రాజు కి అప్పగించి నిస్వార్థం గా, కేవలం బస్తా విత్తనాల తో కాప్రెరా దీవికెళ్ళి పోయాడు.

"Q" (6) "If we do not reach the Volturno before Garibaldi reaches La Cattolica, the monarchy is lost and Italy will remain in the prison-house of the revolution"

విప్లవాల అలజడి పాపల్ రాజ్యాల కి (ప్ర)బలింది. ఈ విప్లవాలు విజయవంతమైతే ఇక గారిబాల్డీ నించి రోమ్ ని వేరు చెయ్యడం వల్ల కాదు. వాటిని కనుక అణిచివేస్తే పాపల్ ట్రూప్స్ కొత్తగా కలిపేసుకున్న పాపల్ ప్రాంతం రొమాన్యా కి ఎసరు పెట్టొచ్చు. అందువల్ల కవూర్ సాహసోపేత చర్య తీసుకున్నాడు. అలాగే గారిబాల్డీ కన్నా ముందుగా తానే పాపల్ రాజ్యాలపై దండెత్తి గారిబాల్డీ నుంచి రోమ్ ను రక్షించదలిచాడు. నెపోలియన్ III సలహా కోరగా 'వెంటనే చెయ్యండి' అని సమాధానం వచ్చింది. Castelfidardo వద్ద పాపల్ సైన్యాన్ని పీడ్మాంట్ సేనలు ఓడించాయి, అంబ్రియా, మార్చెస్ వారి వశమయ్యాయి. తర్వాతి పీడ్మాంట్ సేనలు నేపిల్స్ వైపు కదిలాయి.

"గారిబాల్డీ లా కాట్టలికా చేరుకునేందుకు ముందుగానే మనం వోల్టర్నో చేరుకోక పోతే రాచరికం అంతమౌతుంది, ఇటలీ విప్లవ జైలు లో మిగిలి పోతుంది"

'కవూర్' నిర్ణయం వల్ల గారిబాల్డీ అనుకున్నంత బాగా
ఆలస్యం చేయబడ్డాడు. కవూర్ గెలిచాడు.
దక్షిణ ఇటలీ ఆక్రమించగానే సిసిలీ, నేపుల్స్ లలో ప్లెబిసైట్లు
జరపగా సార్డీనియా లో విలీనానికి భారీ మద్దతు వచ్చింది.

(7)
"Q" 'Italy as a Nation is the legacy, the life-work of Cavour' (Phillips)

Ans: Read from Guide

"Q" (8) "The Italians who drunk deep nationalism in the fountain of the French Revolution became restless and aspiring to liberate their mother country from the clutches of foreign yoke after the fall of Napoleon".

Ans: ఫ్రెంచి విప్లవ ఫలితంగా యూరోప్ అంతటా ప్రజాసార్వభౌమత్వ ప్రాధాన్యత, వ్యక్తిగత హక్కులు, జాతీయతా దేశభక్తి భావాలు బాగా ప్రభావం చూపాయి. [illegible] రాజకీయ పునర్వ్యవస్థీకరణలో వాటిని మౌలిక సూత్రాలుగా పరిగణించడం మొదలు పెట్టారు.

"ఫ్రెంచి విప్లవ జలపాతం లో జాతీయతా ని బాగా సేవించిన ఇటాలియన్లు తమ మాతృదేశాన్ని విదేశీయుల నుంచి విముక్తి చేయడానికి నెపోలియన్ పతనానంతరం తీవ్ర ప్రేరేపితులయ్యారు"

కాని యూరోప్ రాజులు భిన్నంగా తలచారు. వారికి ఫ్రెంచి విప్లవం న్యాయబద్ధ అధికారం పై

తొలగుబాటు. సింహాసనాన్ని వదిలిపెట్టు మొత్తం అధికారాన్ని విపత్తు పాలు చేసేది గా విప్లవాన్ని భావించారు. అందువల్ల ఈ రాజులు ప్రగతినిరోధకులు గా మారి ఫ్రెంచి విప్లవ ఆచారాలను కూడా అంతమొందించ నిర్ణయించుకున్నారు. ఈ విధంగా నాటి ఉదార, జాతీయ భావాలు అరిష్టపు తెగటుమాడే నాయకులచే ఎదిరించబడ్డాయి. అందువల్ల నాడు సనాతన - జాతీయవాద శక్తుల మధ్య పోరాటం యూరోపియన్ చరిత్ర ముఖ్యాంశం గా అందునా ఇటలీ చరిత్రలో మరీ ముఖ్యంగా కన్పిస్తుంది.

ఫ్రెంచి విప్లవం రగిలించిన ఆదర్శాలు ప్రధానంగా రెండు — ప్రజాస్వామ్యం, జాతీయవాదం.

ఫ్రాన్స్, స్పెయిన్, ఇంగ్లాండుల మాదిరిగా జాతీయ ఐక్యత, స్వాతంత్ర్యం ముందే ఉన్న దేశాల ప్రజలు ప్రజాస్వామ్యం కోసం ఉద్యమించారు. రాచరిక నియంతృత్వాన్ని అంతం చేసి రాజ్యాంగబద్ధ ప్రభుత్వ ఏర్పాటు కోసం వీరు ఉద్యమించారు.

అయితే జాతిపరంగా ఒకటే అయి ఉండి రాజకీయంగా విభజింపబడి ఉన్న, విదేశీ పాలన క్రింద మగ్గుతున్న జర్మనీ, ఇటలీ లాంటి దేశాల ప్రజల ప్రాథమిక కోరిక జాతీయ ఐక్యత.

వీరు జాతి వివక్షగా, స్వాతంత్ర్యం కోసం పోరాడారు.

ఈ విధంగా ఫ్రెంచి విప్లవం, దాని సూత్రాలు ఇటాలియన్ జాతీయుల మీద గాఢమైన ప్రభావాన్ని చూపాయి.

"Q" (9) "This spirit of oneness, after the defeat of Napoleon, gave birth to nationalism."

Ans: 1795 లో ఫ్రాన్స్ లో అధికారంలోకి వచ్చిన డైరెక్టరీ శత్రువులైన ఇంగ్లాండ్, ఆస్ట్రియా లను అణచివేయ దలచింది.

మొదట ఆస్ట్రియా పై గురి పెట్టి దాన్ని రెండు విధాలుగా - ఆస్ట్రియా ని ఆస్ట్రియా భూభాగం పైనా & ఇటాలియన్ ద్వీపకల్పం పైనా దెబ్బ తీయదలచి తలచింది. ఇటలీ ద్వీపకల్పం లో దాడి ని నెపోలియన్ & అప్పగించింది. ఈ దాడులు ఇటాలియన్ చరిత్ర లో కొత్త అధ్యాయాన్ని తెరవడమే గాక ఇటాలియన్ల లో కొత్త చైతన్యాన్ని కలిగించాయి.

ఇటాలియన్ దాడుల్లో నెపోలియన్ ఆస్ట్రియన్లను సార్డీనియన్లని పాపల్ దళాల్ని ఓడించాడు. ఈ దాడుల్ని నిర్వహించే క్రమం లో నెపోలియన్ జాతీయ భావాన్ని ఇటాలియన్లలో విజయవంతం గా సృష్టించి వ్యాప్తి చెందించగలిగాడు. ఇటువంటి రెండు రిపబ్లికన్ రాష్ట్రాల సృష్టి — సిస ఆల్పైన్, లిగూరియన్ రిపబ్లిక్స్ ఏర్పడింది. నెపోలియన్ ఈ రిపబ్లిక్లను సృష్టించడం మాత్రమే గాక ఇటాలియన్లకు వాటిని పాలించే అవకాశం కూడా ఇచ్చాడు. ఇంతకు ముందు వరకూ విదేశీ పాలకుల క్రింద ఉన్న ఇటాలియన్లకు ఇది వింత అనుభూతిని ఆనందాన్ని ఇచ్చింది. ఇది అలా క్రమంగా వారి మాతృదేశం పై ప్రేమని

విదేశీయులపై ద్వేషాన్ని రగిలించింది.

1804-1807 మధ్య నెపోలియన్ ఫ్రాన్సు చక్రవర్తి గా ఉన్నప్పుడు మొత్తం ఇటాలియన్ ద్వీపకల్పాన్ని జయించి దాన్ని ఇటాలియన్ సామ్రాజ్యం గా మార్చాడు, తనని ఇటలీ చక్రవర్తి గా ప్రకటించుకున్నాడు. అంతవరకూ ఇటాలియన్లకు ఒకే సమస్త అధికారాన్ని అంటే మొత్తం ఇటలీ అంతా ఏకచ్ఛత్రాధిపత్యం క్రిందకి ముందెన్నడూ తీసుకురాబడలేదు, ఇది ఇటాలియన్లకి నెపోలియన్ అందించాడు.

జాతి ఉమ్మడి, ఏకరూప పరిపాలన ఇటాలియన్లలో విప్లవాభావాన్ని పెంపొందించింది. 'ఈ విప్లవాభావ చైతన్యం, నెపోలియన్ పతనానంతరం, జాతీయతా భావానికి జన్మనిచ్చింది.'

"The cutting of the Italian Melon" fanned the flames of Italian nationalism.

Ans: ఇటాలియన్ మెలన్ (ఒక పండు) ని కోయడం అంటే వియన్నా కాంగ్రెస్ లో చేసిన ఇటాలియన్ భూభాగాల సవరణలు/సర్దుబాట్లు - ఇవి ఇటాలియన్లలో జాతీయవాద భావాన్ని రగిలించాయి.

1) లాంబార్డీ, వెనీషియా, మోడెనా, పార్మా & టస్కనీలు ఆస్ట్రియా క్రింద ఆస్ట్రియన్ హాప్స్‌బర్గ్ రాజవంశాల నియంత్రణ లో ఉంచబడ్డాయి. ఈ ప్రాంతాల్లో విదేశ పాలన అసమర్థమైందే గాక కఠినమైంది, కేంద్రీకృతమైంది, వియన్నా నుంచి నిర్దేశించబడేది. ఇది కావాలని "ప్రజల రాజకీయ జీవితాన్ని ఆస్ట్రియన్లే చేసి వారి జాతీయ ఆశను నష్టం చేసేందుకు" ఉద్దేశించ బడింది.

2) రోమ్, రొమాగ్నా, అంబ్రియా పాపల్ రాష్ట్రాల్లో థియోక్రసీ ఉండేట్లు

3) నేపుల్స్, సిసిలీ లలో ఫెర్డినాండ్ I పాలన రాజరిక నిరంకుశత్వాన్ని ఎదుర్కొంది, పైగా ప్రజాస్వామ్యాన్ని అణచివేసింది.

4) ప్రగతివిరోధక వియన్నా కాంగ్రెస్ బలమైన నిర్ణయాంశాల్ని సృష్టించి ఇటాలియన్ జాతీయుల కై పరోక్షంగా సహాయం చేసింది. ఇది ఇటాలియన్ రాజకీయాల్ని

విక్టర్ ఎమ్మాన్యువల్ I - ఇతను ఇటాలియన్ రాజ్యాల ఏకీకరణం సవాయ్ వంశానికి చెందినవాడు, ఇతని నియంత్రణలో ఉండేది. ఇతను మెటర్నిక్ ప్రభావితుడై (reactionary) విధానాల్ని అనుసరించినా అతని వారసులు ఆ విధానాల్ని మార్చుకొని గాక ఇటాలియన్ ఐక్యతకు ఉద్యమాన్ని నడిపారు.

విప్లవ సాహిత్యం యొక్క ముఖ్య ధోరణి నుంచి జనించిన మంచి ఫలితమిది.

M1) Q. "Success without unity was impossible, Unity was the cry of a few leaders and not the creed of the masses" (Italy)

Ans: 1821 పీడ్మాంట్ తిరుగుబాటు వైఫల్యం
1830 పోపల్ రాజ్యాల తిరుగుబాటు వైఫల్యం

(2) [ఈ ఉదార తిరుగుబాట్లు, ఉద్యమాలు అన్నీ అప్పుడున్న పరిస్థితులపై నిరసనగా వెల్లువెత్తినవే తప్ప ఒక్క ఐక్యతకి స్పష్టమైన చిహ్నాలు కావు. అవి మరీ స్థానికమైనవి, మరీ అస్పష్టమైనవి మరోవైపు వాటికి వ్యతిరేకంగా ఉన్న శక్తులు బాగా బలమైనవి. " ___ " ~~అయితే~~ 19 వ శతాబ్దం లో రిసార్జిమెంటో, మాజిని ద్వారా ఇటాలియన్ జాతీయ ఉద్యమం ఐక్యత వైపు తిరిగింది]. (2) (x)

Starting of answer

(1) 1820 లో స్పెయిన్, పోర్చుగల్ లలో విప్లవాలు జరిగి ~~ఉదార~~భావ రాజ్యాంగాన్ని వారి పాలకులు అంగీకరించేలా చేశారు.

ఈ విప్లవాల ప్రేరణతో ఇటాలియన్ గడ్డపై తొలిసారిగా 1820 లో నేపుల్స్ లో సైన్యం మద్దతు తో తిరుగుబాటు జరిగింది. వారు స్పెయిన్ మాదిరి ఉదార రాజ్యాంగాన్ని కోరారు. ఫెర్డినాండ్ I మొదట ఆ రాజ్యాంగాన్ని అంగీకరించినప్పటికీ తర్వాత మెటర్నిక్ విప్లవాన్ని అణచివేశాడు.

విప్లవోద్యమం నేపథ్యంలో పరిణామం

కానీ ఈ ఉద్యమం ఇటలీ అంతా అది తేనెతుట్టె లా వ్యాపించింది, ఎన్నో రహస్య సంఘాలు వెలిశాయి. 1821 లో పీడ్మాంట్ లో తిరుగుబాటు జరిగింది. ఇక్కడ తిరుగుబాటు దార్లు ఉదార రాజ్యాంగాన్ని కోసం ఆస్ట్రియా పై యుద్ధం కూడా చేశారు. ఆస్ట్రియా సైన్యం, తిరుగుబాటు దార్ల 8 సరైన ప్రణాళిక లేకపోవడం లో ఇది విఫలమైంది. లాంబార్డీ తిరుగుబాటును కూడా ఆస్ట్రియా అణచివేసింది.

ఫ్రాన్స్ లో 1830 జూలై విప్లవం ఇటలీ అంతటా ప్రభావం చూపింది. ఇటలీ లో విప్లవ కేంద్రం పాపల్ రాజ్యాలు. ఇక్కడ నుంచి పరిసర డచీలు పార్మా, మోడీనాలకు వ్యాపించింది. ~~అయితే~~ జూలై విప్లవం ప్రభావం, తిరుగుబాటు ఇటలీ లో తి.బా. శైలులు ప్రణాళిక లేక ఆస్ట్రియా జోక్యం వల్ల అణచి వేయబడ్డాయి. (1)

(3) (x) ఇటలీ స్వతంత్ర-ఏకీకరణ ని సామాన్య ప్రజల ఆకాంక్ష గా కూడా మార్చేందుకు రిసార్జిమెంటో భావన ఇటలీ వైభవాన్ని స్మరింపజేసే ప్రచారం చేసింది. జోసెఫ్ మాజిని తన "యంగ్ ఇటలీ" ద్వారా విప్లవాలకు ముందు పునరుజ్జీవనం అవసరం అంటూ సామాన్య ఇటలీ ప్రజల్లో ఏకీకరణ సాధించాలన్న విశ్వాసాన్ని పెంపొందించేందుకు నిరంతరం ప్రచారం చేశాడు. (3)

Q. " Place the youth at the head of the insurgent multitude, you know not the secret power hidden in those youthful hearts nor the major influence exercised on the masses by the voice of youth " (Mazzini)

Ans: మాజినీ 'యంగ్ ఇటలీ' సంస్థ ... guide గా చెప్పవచ్చు.

Q. It was a bold gamble in politics, but none the less a master-stroke of diplomacy

Ans: కవూర్ క్రిమియన్ యుద్ధం లో పాల్గొన నిర్ణయించడం ...

1) ఇంగ్లాండు, ఫ్రాన్స్ లాంటి దేశాల సరసన అంతర్జాతీయం గా సార్డీనియా స్థాయి ని పెంచుకుంది

2) ఇటలీ ఏకీకరణ కు వారి లో ఎవరో ఒకరి సాయం లభించే అవకాశం ఏర్పడింది.

క్రిమియన్ యుద్ధానంతరం

1) పారిస్ సంధి లో పాల్గొనే అవకాశం కవూర్ కి లభించింది.

2) యూరోపియన్ దేశాల దృష్టి కి ఇటలీ విషయం తీసుకువచ్చాడు ...

దాంతో ఇటాలియన్ సమస్య యూరోపియన్ సమస్య అయింది, ఇది అంతర్జాతీయంగా సార్డీనియా ప్రతిష్ఠ మరింత పెంచింది.

Q. Emmanuel sensed that the determination of the future of Italy had passed out of the hands of diplomats into those of the people.

Ans: విల్లాఫ్రాంకా సంధిని నెపోలియన్ III ఉల్లంఘించడాన్ని కవూర్ తట్టుకోలేకపోయాడు. కవూర్ తన రాజును ఈ మోసపూరిత సంధిని తిరస్కరించమని కోరాడు. కాని ఈ కీలక దశలో కవూర్ నిర్ణయం కన్నా విక్టర్ ఇమాన్యుయేల్ నిర్ణయమే మెరుగైంది. ప్రస్తుతం లభించిందాన్ని అందుకుని తక్కిన వాటి కోసం భవిష్యత్తులో కృషి చేయడమన్నది -- ఏదో ఒక ఆవేశ, కఠిన మార్గాన్నవలంబించి మొత్తం పోగొట్టుకోవడం కన్నా మేలని ఇమాన్యుయేల్ స్పష్టంగా గ్రహించాడు. దానితో పాటే " ఇటలీ భవిష్యత్తును నిర్ణయించడమనేది దౌత్యవేత్తల చేతుల్లోంచి ప్రజల చేతుల్లోకి వెళ్ళిపోయిందని " ఇమాన్యుయేల్ గ్రహించాడు.

ఆ తర్వాత వెంటనే జరిగిన సంఘటనలు ఇమాన్యుయేల్ యొక్క ఈ గ్రహింపు నిజమేనని రుజువు చేశాయి. ఇక్కడ ఇమాన్యుయేల్ సాహసోపేత నిర్ణయం, మంచి భావనాశక్తి అతని దేశానికి ఎనలేని సేవ చేసిన గొప్ప ఘడియలు చెప్తాయి.

ప్రజల చేతుల్లోకి వెళ్ళడం →

లాంబార్డీ విలీనం తెలియగానే

మధ్య ఇటలీ రాజ్యాల్లో ప్రజాభిప్రాయం ఉప్పెనలా వెల్లువెత్తి తిరుగుబాట్లు జరిగి పార్మా, మొడెనా, టస్కనీ లాంటి వాటి పాలకులు పారిపోయారు.

"Q" "There was romance, thrill, excitement, heroism and above all supreme sacrifice in his exploits"

Ans: గారిబాల్డీ గురించి Guide లో చదవండి.

"Q" "Italy as a Nation is the legacy, the life-work of Cavour"

(Phillips)

Ans: కవూర్ గురించి guide లో చదవండి...

"Q" "Thus the Italian nationalism was checked by the European reaction".

Ans:

1820 నేపుల్స్ తిరుగుబాటు వైఫల్యం
1821 పీడ్మాంట్ "
1830 పోపల్ రాజ్యాలు "
1848 కస్టోజా యుద్ధ ఓటమి
మాజినీ రిపబ్లిక్ పతనం
1849 చార్లెస్ ఆల్బర్ట్ నోవారా యుద్ధ ఓటమి

నోవరా యుద్ధ ఓటమి ఇటాలియన్ల ఆశల్ని కూల్చివేసింది.

1) ఇటలీ పై ఆస్ట్రియా అధికారం బలపడింది.
2) సిసిలీ, నేపుల్స్ పై ఫెర్డినాండ్ అధికారం స్థిరపడింది.
3) నెపోలియన్ III క్యాథలిక్కుల సానుభూతి కోసం పోప్ ను పోప్ అతని స్థానం లో పునఃప్రతిష్ఠించాడు.

ఈ విధంగా ఇటాలియన్ జాతీయతా యూరోపియన్ ప్రతిచర్య (reaction) వల్ల అణచివేయబడింది. నాయకత్వం సరైంది లేకపోవడం, ప్రయత్నాలు సరిగా సమన్వయం చేయబడక పోవడం వైఫల్యానికి కారణాలు ... మాజినీ ప్రేరణ అందించగలిగాడు, గారిబాల్డి పోరాడగలిగాడు కాని వారిద్దరికీ సమయ స్ఫూర్తి, పరిస్థితులు తమకనుకూలంగా త్రిప్పుకొని వాడుకొనగల మంచి నాయకత్వ లక్షణాలు (statesmanship) లేవు.

Q. "మన ఇష్టం ఉన్నా లేకపోయినా, మన భవిష్యత్తు ఫ్రాన్స్ లో ముడిపడి ఉంది" <u>కవూర్</u>

<u>Ans:</u> చి. ప్ర. చ. (తె. అ.) M.A.

page : 207

Q. "అన్ని జాతీయోద్యమాలలోకి ఇటాలియన్ జాతీయోద్యమం అమిత రసభరితమైంది; రాజకీయం, సైనిక వ్యూహం సంతరించుకున్న ఏకైక జాతీయోద్యమం ఇదే!"

(Lecky)

<u>Ans:</u> ఇటలీ ఏకీకరణ ను క్లుప్తంగా రాయాలి.

Q. "The intellectual rise, the rapid increase of national prosperity, the outburst of fraternization ... are facts, esp. in the period 1805-13, ineradicably registered in history. Notwithstanding our dependence upon French empire, under the heel of pol despotism and despite war the sense of nationality esp. embodied in our brave soldiers, elevated our souls, picturing in the distance, the unity of Italy--"

<u>Ans:</u> ఇటలీ ఇటాలియన్ల లో జాతీయతా భావం పెంపొందించడం లో నెపోలియన్ పాత్ర పై మాజినీ చేసిన వ్యాఖ్యానమిది.

మాజినీ భావాలు

→ కార్బొనరీ మరి కేవలం విప్లవాత్మలైన ప్రభావ వర్గాల మీదనే ఆధారపడింది - మాజినీ మాత్రం విప్లవాలు ప్రజల చేత ప్రజల కొరకు జరగాలని ఆశించాడు.

→ విదేశీ ప్రభుత్వాలతో సమ్మతించవడం, దౌత్యపర కృషి మీద మాజినీ నమ్మకం ఉంచలేదు. జాతీయోద్యమ పోరాటాన్ని ఇటాలియన్లే ఇటలీ కోసం చేపట్టాలి.

→ మాజినీ సమాఖ్యని వ్యతిరేకించి యూనిటరీ ప్రభుత్వాన్ని కోరుకున్నాడు.

→ రిపబ్లికన్ రూపాన్ని సమర్థించాడు, అయితే ఈ విషయం లో అంతిమ నిర్ణయం ప్రజలకే వదిలేయాలని భావించాడు.

"Never rise in any other name than of Italy and of all Italy" (Mazzini)

→ విదేశీ సాయం వద్దు

→ ఫెడరలిజం వద్దు - మొత్తం ఇటలీ అంతా యూనిటరీగా

"Italy wills to be a nation and one she must become, happen as it may."

(Mazzini)

ఐక్య ఇటలీ విజన్ ను మొట్టమొదట గా అందించిన వ్యక్తి గా ఆ ఘనత మాజినీ కే దక్కుతుంది. "-----" ఐక్య ఇటలీ ఆలోచన అనే కలలు కట్టగానే మాజినీ దాన్ని తన సమ దేశీయులలో పంచుకున్నాడు. ఏకీకరణ, స్వాతంత్ర్యం భావాల్ని

సాధించే క్రమంలో విలువైన ప్రాణాలు పోవడాన్ని కూడా అతడు సహించాడు. వీరుల / అమర వీరుల రక్తంలో తడిసినప్పుడే ఆలోచనలు ఎదుగుతాయని మాజిని అన్నాడు. అందువల్ల ఇటాలియన్ల మనసుని ఏకీకరణకు సంసిద్ధం చేసినవాడు మాజినీయేనని తెలుస్తుంది. లోహాన్ని వేడిచేసి కరిగించింది మాజిని, తర్వాత దానికి నిర్దిష్ట రూపాన్నిచ్చింది కౌంట్ కవూర్ .....

"Q" "Piedmont must begin by raising herself by re-establishing in Europe as well as in Italy, a position and a credit equal to ~~her~~ her ambition" — Cavour

"It would" as Cavour said, "gather to itself all the living forces of Italy and will be in a position to lead her to the high destiny to which she is called"

Ans: ఇటలీ ఏకీకరణ పీడ్మాంట్ పాలకులైన సవాయ్ కుటుంబ నేతృత్వం లో జరగాలన్నది కవూర్ ఆశ. అందువల్ల ఇతర ఇటాలియన్ రాష్ట్రాలు పీడ్మాంట్ నాయకత్వాన్ని అంగీకరించేలా దాన్ని శక్తివంతంగా ఉదారంగా తీర్చి దిద్దాల్సి ఉంది. నాడు మిగిలిన ఇటాలియన్ రాష్ట్రాలు ఆస్ట్రియా కనుసన్నల్లో ఉండి ఆయా రాజుల చేతుల్లో తీవ్ర అణిచివేతకు ఎదుర్కొంటున్నందున వారు అంతర్గతంగా బలోపేతమైన పీడ్మాంట్ ను తప్పక నేతగా ఆహ్వానిస్తారు. "అది తప్పక" కవూర్ చెప్పినట్లు "ఇటలీ యొక్క అన్ని జీవ శక్తుల్ని ప్రోది చేసుకుని ఇటలీని ఉన్నత స్థాయికి తీసుకెళ్ళేందుకు నాయకత్వం వహించడమనే బాధ్యత కైతే పిలవబడిందో దాన్ని నెరవేర్చగలదు."

కవూర్ కృషి రెండు మార్గాల్లో సాగింది.

1) పీడ్మాంట్ ఆర్థిక ప్రగతి
2) పీడ్మాంట్ పార్లమెంటరీ ప్రభుత్వ అభివృద్ధి

కవూర్ వ్యవసాయం, పరిశ్రమల్ని ప్రోత్సహించాడు. స్వేచ్ఛా వర్తక విధానం ద్వారా వాణిజ్య వర్తకాన్ని విస్తరింపచేశాడు. రోడ్లు, కాలువలు, రైల్వేలు నిర్మించాడు. బడ్జెట్ ను పునర్నిర్మించి పన్నులు బాగా పెంచేశాడు.

చర్చి యొక్క అధిక ప్రివిలేజెస్ ను తగ్గించి చాలా సంస్థల్లో మొనాస్టరీస్ ను అణచివేశాడు. మతాన్ని రాజకీయాల నుండి వేరు చేయాలనే తన ఆదర్శాని కనుగుణంగా ఇలా చేశాడు. చాలామంది మతాధికారులు సార్డినియా నేతృత్వం లో ఇటలీ ఏకీకరణ అనే భావాన్ని గట్టిగా వ్యతిరేకించారు దాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలా చేశాడు. "స్వేచ్ఛా రాజ్యం లో స్వతంత్ర చర్చి" అనేది అతని సూత్రం.

ఈ చర్యలన్నీ కవూర్ పార్లమెంటు లో పార్లమెంటు ద్వారా చేశాడు, ఫలితంగా పార్లమెంటు కూడా రాజకీయ జీవనం లో కేంద్రమైయింది.

జనరల్ లా మర్మోరా నేతృత్వం లో సైనిక పునర్వ్యవస్థీకరణ జరిగి పీడ్మోంట్ సైన్యం సన్నద్ధ పర్చబడింది.

ఈ విధంగా కవూర్ ఆధ్వర్యం లో పీడ్మోంట్ ఇటలీ లో ఆధిపత్య స్థానం సంపాదించి తన పై మోపబడిన బాధ్యతల ని నెరవేర్చేందుకు అన్ని విధాలా సన్నద్ధంగా తయారైంది.

ఐరోపా లో తన ప్రతిష్ఠని పునర్నిర్మించేందుకు
పీడ్మాంట్ కు 1854 లో క్రిమియా యుద్ధం ద్వారా
అవకాశం చిక్కింది.

తె. అ. చూడు

"Q" Cavour's farewell message to the ~~troops~~ troops was "you have the future of Italy in your haversacks". The response came from a soldier in the trenches before Sebastapol: "Out of the mud of Crimea, Italy will be made".

Ans: తె. ప్ర. చ. (తె. అ.) M.A. p: 207

"Q" "No cause was more blessed in leaders of devoted patriotism and of excellent though dissimilar parts than that of the Italian Risorgimento".

Ans: ఇటలీ విముక్తి ఉద్యమం లో త్రిమూర్తులు — మాజిని, గారిబాల్డి, కవూర్. వీరి లో ప్రతి ఒక్కరూ తమ తమ పరిధి లో స్పష్టంగా విభిన్నమైన శైలిలో తమ ~~సేవ~~ అమూల్య సేవలందించారు.

మాజిని ఇటలీ ఏకీకరణ ప్రవక్త, గారిబాల్డి దాని కత్తి, ఇక కవూర్ దాని మేధస్సు.

మాజిని సిద్ధాంతకర్త విప్లవకారులు ఆలోచించలేని ఆదర్శవాది ~~కేవలం~~ ఇటాలియన్ల లో జాతీయభావన ని రగిలించి ఆ పవిత్ర జ్వాల ఆరకుండా కాపాడిన ఘనుడు. ~~ఆతను~~ ప్రజల భావన ని ఏకీకరణ దిశగా ప్రజ్వలించాడు, క్రియాత్మకంగా వారికి ఆదర్శాన్ని

ఆదేశించాడు, ఇటాలియన్ ప్రజానీకాన్ని బలమైన జాతీయత లో ప్రవేశించాడు. ఇతరులు మరింత విజయవంతం గా పనిచేయగలిగిన పనిచేసిన ఘనుడి గా చెప్పబడింది మాజినీయే!

మాజినీ ఆలోచనాపరుడు, నిర్దేశకుడు కాగా గారిబాల్డి కార్యశూరుడు. అతడు ఇటాలియన్ విముక్తి యోధుడు. తన సేవల్ని నిస్వార్థంగా తన దేశ పాదాల వద్ద అర్పించాడు. ఇటలీ విముక్తి కోసం ఏ అవకాశాన్ని వదులుకోలేదు. రాజకీయ సూత్రాలు, రాజకీయ అవసరాల్ని అర్థం చేసుకోవడం గానీ అర్థం చేసుకునేందుకు ప్రయత్నించడం గానీ చేయక ఇటలీ విముక్తి కోసం కత్తి నే ఆరాధించాడు. అవకాశాన్ని కొట్టడమో లేదా తప్పిపోవడమో అంతే. ఈ recklessness జాగ్రత్తలేనితనం కారణం గా ఓ సమకాలికుడు అతన్ని "సింహం గుండె ఎద్దు మెదడు" గలవాడు అనేలా చేసింది. కచ్చితంగా అతని మెదడు అతని హృదయం ముందు తక్కువదే! ఒక్కసారి అతని చర్యలు కావూర్ కి చాలా ఇబ్బందికరం గా తోచేవి. అయితే కవూర్ చాతుర్యం ముందడుగు వేయలేని స్థితి లో ఏకీకరణోద్యమాన్ని తన కత్తి తో ముందుకు నడిపిన ధీరుడు గారిబాల్డీయేనని గమనించాలి. అరుదైన నిస్వార్థం తో తన విజయఫలాల్ని ఎమాన్యుయెల్ II కి అప్పగించేసి ఏ ప్రతిఫలమూ ఆశించలేదు. తాను రిపబ్లికన్ అయినా సార్డీనియా రాజు నేతృత్వం

లో పొరబడవేటగా తన నియమాలకి విరుద్ధంగా మద్దతిచ్చాడు — ఆ రాజు కింద ఇటలీ ఏకీకరణ కి గారిబాల్డీ తన నియమాలు కన్నా తన దేశాన్ని అధికం గా ప్రేమించాడు. అతను లేకుండా ఇటలీ 1860 లో ఏర్పడేది కాదు.

గారిబాల్డీ అంటే ప్రజాదరణ పేరుపొయిన ఇటలీ ఏకీకరణ లో అత్యంత కీలక వ్యక్తి <u>కవూర్</u>. మాజినీ, గారిబాల్డీ లకు లేని తెలివితేటలు, ముందుచూపు తో వారు మొదలిడిన కార్యాన్ని పూర్తి సాధించాడు.

" మాజినీ ప్రేరణ/స్ఫూర్తి ని దేశభక్తి గా గారిబాల్డీ శక్తి ని జాతీయ ఆయుధం గా మలిచిన మేధస్సు అతనిది." కవూర్ విజయవంత దౌత్యం, తెలివైన నిర్ణయాలు లేకపోతే మాజినీ ఆదర్శం, సరైన నిర్దేశం లేని గారిబాల్డీ ఉత్సుకతల చరిత్ర కి తెలిసిన అనేక విఫల పోరాటాల మరొ అధ్యాయం జోడించి ఉండేది.

సార్డీనియా రాజు <u>విక్టర్ ఎమ్మాన్యువల్ II</u> కవూర్ సహాయాన్ని తీసుకున్న కీలక సమయాల్లో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం, సమయస్ఫూర్తి చూపడం చేసి ఇటలీ ని కాపాడాడు. సైనిక వ్యవస్థీకరణ, ముఖ్యంగా ధనం, అన్నిటికీ మించి కవూర్ కి అతని విలువైన మద్దతు ఇటలీ ఏకీకరణ లో అమూల్యమైనవి.

"Q" It was good diplomacy" to have tied up the hands of Napoleon III with some spoils of the Italian freedom." Comment.

Ans: ఆస్ట్రియన్లు లాంబార్డీని ఖాళీ చేశారు వాళ్ళు మధ్య రాజ్యాల్లో ప్రజాభిప్రాయ వెల్లువకు దారితీసింది. పార్మా, మొడెనా, టస్కనీలు తిరుగుబాటు చేసి వారి పాలకుల్ని తొలగించారు. రొమాగ్నా లో పోప్ నిర్వాహకుల్ని కాదన్నారు. ఈ రాష్ట్రాలన్నీ తాత్కాలిక ప్రభుత్వాల్ని ఏర్పాటు పీడ్మాంట్ లో విలీనానికి ఏకగ్రీవంగా ఓటు వేశారు.

అటువంటి ప్రజాభిప్రాయ వెల్లువ లో సింహాసనాలు కోల్పోయిన పాలకుల్ని పునఃప్రతిష్ఠించడం నెపోలియన్ కు కష్టతరమైంది. ఇంగ్లాండు విధానం వల్ల బలప్రయోగం మరింత కష్టమయ్యింది.

ఈ సమయం లో బ్రిటన్ ఇటాలియన్ల ఆకాంక్షలకు అనుకూలంగా సానుభూతి ప్రకటించింది. తాను జోక్యం చేసుకోరాదని నిర్ణయించింది. ఇటాలియన్ ప్రజలు వారి భవితవ్యం వారే నిర్ణయించుకుంటారని అంగీకరించాలని చెప్పింది. ఇంగ్లాండు యొక్క ఈ దౌత్యపర మద్దతు ఇటాలియన్లకు గొప్ప వరం.

ఆస్ట్రియా సహకారం గానీ నెపోలియన్ రాజ్యాన్ని పెంచే పోప్ అధికారాన్ని తగ్గించే ఏ విస్తరణనీ అంగీకరించదు.

అందువల్ల అలా ఫ్రాన్స్ ధోరణి మారింది

ఆధార పడింది. నెపోలియన్ III కి వటుంది ముఖ్య వెనుక గొడ్డు లా ఉంది. జ్యూరిచ్ సంధి కి విరుద్ధంగా విస్తరణని చక్రాల్ని ప్రోత్సహించలేదు. అలాగని బలప్రయోగం ద్వారా దాన్ని వ్యతిరేకిద్దామంటే ఇంగ్లాండు దౌత్యనీతి వల్ల అది చేయలేడు.

ఇట్టి క్లిష్ట సమయంలో పదవి తిరిగి చేపట్టిన కవూర్ సవాయ్, నీస్ లను కానుకగా ఇచ్చి మధ్య రాష్ట్రాల్ని సార్డీనియా లో విలీనం చేసేందుకు నెపోలియన్ III అంగీకారం సంపాదించాడు. ఫలితంగా టస్కనీ, పార్మా, మొడెనా, రొమాగ్నా లలో ప్లెబిసైట్లు జరిగి సార్డీనియా కి కలుపబడ్డాయి.

నీస్, సెవాయ్ లను ఇచ్చినందుకు కవూర్ తీవ్రంగా విమర్శింపబడ్డాడు. ఇంగ్లాండు లో ఫ్రెంచి భూభాగం పెరగడం పై గట్టి వ్యతిరేక భావం ఉంది. గారిబాల్డి జన్మస్థానం నీస్. కవూర్ తన మాతృభూమి లోనే తనని విదేశీయుణ్ణి చేశాడని గారిబాల్డి కోపగించాడు.

కాని కవూర్ ఉన్నత రాజకీయవేత్తలాగ పరిగణించి ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఒకవేళ కవూర్ ఈ చర్యకి అంగీకరించకపోతే అది ఫ్రాంకో-ఆస్ట్రియన్ జోక్యానికి దారితీసి దాని ద్వారా మధ్య ఇటలీ రాష్ట్రాల ప్రజలు తిరిగి తమ ప్రాచీన పాలకుల క్రింది కి అణిచివేయబడేవారు. ఇంగ్లాండు దీన్ని వ్యతిరేకించి ఉండేది కాని ఇంగ్లాండు తన నిరసన ని సైనిక జోక్యం ద్వారా బలోపేతం చేస్తుందన్నది

చాలా వరకు జరగని పని. వీటిని గమనించి కవూర్ నీస్, సెవాయ్ లను బేరాని కి పెట్టాడు. అదీగాక "నెపోలియన్ III చేతుల్లో ఇటాలియన్ స్వేచ్ఛ యొక్క కొన్ని తాళముకలలో పెట్టిపడేయడమన్నది" మంచి దౌత్యనీతి ... కవూర్ మనసులో ఉన్న ఇతర ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకుని చూసినట్లు — ఆ ప్రాజెక్టులు — దక్షిణ ఇటలీ రాజ్యాల్ని విలీనం చేసుకోవడం.

కవూర్ దౌత్య నైపుణ్యం

1) క్రిమియా యుద్ధం లో పీడ్మాంట్ పాల్గొనడం .. పారిస్ శాంతి సమావేశం లో ఇంగ్లాండు నైతిక బలాల, ఫ్రాన్స్ సైనికుల సహకారం సంపాదించడం ... ఇటలీ సమస్య ని యూరోప్ అగ్రరాజ్యాల దృష్టి కి తేవడం ... పీడ్మాంట్ ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయిలో పెంచడం...

2) ఆస్ట్రియా యుద్ధాని కి దిగేలా పాచిక వేయడం

3) నెపోలియన్ III కి నీస్, సెవాయ్ లను బేరం పెట్టి మధ్య రాజ్యాల విలీనాని కి అంగీకారం సంపాదించడం + దక్షిణ రాజ్యాల విలీనం కి అడ్డు రాకుండా అతడు చేతుల్ని ముందుగానే కట్టి పడేయడం

4) సిసిలీ, నేపిల్స్ విముక్తి విషయం లో పైకి ప్రభుత్వ తటస్థం గా ఉండి గారిబాల్డీ కి రహస్యం గా చేయగలిగిన సాయమంతా చేయడం.

5) గారిబాల్డీ రోమ్ పై దాడి చేయకుండా నిరోధించడం

Q4 "They were masterly statesmen not masterful supermen" (D. Thomson)

Ans: ఇటలీ ఏకీకరణ లో కవూర్ పాత్ర గురించి చరిత్రకారులు పలు ప్రశ్నలు వేశారు. కొందరు చరిత్రకారులు కవూర్ సెక్యులర్ భవిత కోసం దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించేవాడు కాదని అమోఘమైన తెలివితేటలు గల అవకాశవాది అని అన్నారు. కవూర్, బిస్మార్క్ ఇద్దరూ భవిష్యత్తు లో వ్యవహరించలేదు. వారు సదా ప్రస్తుతం గురించే ఆలోచించారు. వారు వాస్తవ రాజకీయాల (realpolitik) గొప్ప ఆచరణా కర్తలు. వారు అంతిమంగా విజయం పొందడానికి గల కారణం వారికి దీర్ఘ కాలిక ఘటనల మీదున్న నియంత్రణ కాదు. అంతర్జాతీయ రాజకీయాల తక్షణ వాస్తవాల మీద వారికున్న భావనాత్మకమైన పట్టు. అందుకే డి. థాంప్సన్ చరిత్రకారుడు "They were masterly statesmen not masterful supermen" అని అన్నారు.

వాస్తవమేమిటంటే ఇద్దరూ కొన్ని ఆదర్శాలు ప్రేమించారు, ఇద్దరికీ కనీస కార్యక్రమాలే ఉన్నాయి, వాటిని పూర్తి చేయడానికి వారిద్దరూ తమ శక్తి నంతా వెచ్చించారు. కవూర్ ధ్యేయం ఉత్తర ఇటలీ లో ఏకీకరణ సాధించడం. బిస్మార్క్

ప్రష్యా నియంత్రణ లో ఉత్తర జర్మన్ సమాఖ్య ఏర్పాటును కోరుకున్నాడు. 1850 లలో ఇవి రెండూ విధానాల యొక్క ఆచరణాత్మక కార్యక్రమాలుగా కన్పించాయి.

ఈ రెండు ఆశయాలూ ఆచరణలో నిజమవ్వా-లంటే ఆస్ట్రియాని అల్ప్స్ పర్వతాల వెనక్కి తోసేయాలి, మరోవైపు యూరోప్ లోని అగ్రరాజ్యాలేవీ ఆస్ట్రియా తరఫున జోక్యం చేసుకోకుండా నివారించాలి. ఈ లక్ష్యాలు నెరవేరేలా ఒకసారి దౌత్యకదలికలు, సైనిక చర్యలూ మొదలుపెట్టాక సంఘటనలు వాటంతట అవే నియంత్రణ లేకపోవడం మొదలుపెట్టాయి.

బిస్మార్క్, కవూర్ లిద్దరూ వారి వారి విధానాల్ని ఎప్పటికప్పుడు తలెత్తే సందర్భాన్ని పరిగణన లోనికి తీసుకుంటూ సర్దుబాటు చేసేవారు. కొత్త కొత్త పరిస్థితులు తలెత్తినప్పుడల్లా వాటిని వారి సొంత ప్రయోజనాలకి వాడుకునేందుకు గాను కూడా విధానాల్ని సర్దుబాటు చేసేవారు.

ఉదాహరణకు కవూర్ మొదట మాజినీ కాలం నాటి ప్రజా తిరుగుబాట్ల పద్ధతి ని కాదని దౌత్యనీతి, విదేశీ సాయం మార్గం అవలంబించాడు. కాని దక్షిణ ఇటలీ రాజ్యాల విలీనప్పుడు మాత్రం తను పద్ధతి మార్చుకుని సిసిలీ, నేపుల్స్ ప్రజా తిరుగుబాట్లకి రహస్య మద్దతు ఇచ్చాడు. కవూర్ చర్యలు అవకాశవాది అని ఇది తెల్పుతుంది.

Unification of Germany

"Q" "German unification is a sheer romance whereas the Italian unification is a reality"

Ans: ఇటలీ ఏకీకరణ, జర్మనీ ఏకీకరణాలలో ఆయా నాయకులు వారి వారి ప్రజల అభిప్రాయాలకు ఏ రీతి గా విలువ నిచ్చారో ... ఆ భేదాన్ని "జర్మనీ ఏకీకరణ కేవలం రొమాన్స్ కాగా ఇటలీ ఏకీకరణ పూర్తి వాస్తవం" అన్న వాక్యం వెల్లడిస్తుంది.

కవూర్ అడుగడుగునా ప్రజాభిప్రాయాలకు చాలా విలువ ఇచ్చాడు. నిజానికి విక్టర్ ఎమ్మాన్యుయేల్ II గమనించినట్లు గా లాంబార్డీ విలీనం తర్వాత ఇటలీ ఏకీకరణ ప్రక్రియ పెద్దమనుషుల చేతుల్లోంచి ప్రజల చేతుల్లోకి వెళ్ళిపోయింది. మధ్య ఇటలీ రాజ్యాలైన టస్కనీ, పార్మా, మోడెనా పాపల్ రాజ్యమైన రొమాగ్నా లలో ప్రజలే తిరుగుబాట్లు చేసి వారి పాలకుల్ని కూలదోసి పీడ్మాంట్ లో విలీనమౌతామని బహిరంగం గా ప్రకటించారు. ~~అయినప్పటికీ~~ కవూర్ అక్కడ తిరుగుబాటు నాయకవర్గం నాయకుల ద్వారా తాత్కాలిక ప్రభుత్వాల్ని ఏర్పరిచి ఆ తర్వాత అధికారికంగా ప్లెబిసైట్లు నిర్వహించి అప్పుడు మాత్రమే వాటిని ఇటలీ లో విలీనం చేయ అంగీకరించాడు.

దక్షిణ ఇటలీ రాజ్యాల విషయంలో

కూడా ప్రజాభిప్రాయమే ఏకీకరణోద్యమాన్ని ముందుకు నడిపించింది. గారిబాల్డి నేపుల్స్, సిసిలీ లను జయించాడు. ఎమాన్యువల్ ఆంబ్రియా, మార్చెస లను జయించాడు. ఈ సమయంలో ఈ నాలుగు చోట్లా ప్లెబిసైట్లు నిర్వహించగా ప్రజలు భారీ మెజారిటీ లో ఇటలీ లో విలీనం కోరుకున్నారు. వెంటనే గారిబాల్డి తన చేతిలోని సిసిలీ, నేపుల్స లను ఎమాన్యువల్ II కు బదలాయించాడు.

బిస్మార్క్ మాత్రం బలప్రయోగాన్ని గట్టిగా విశ్వసించాడు. అతని దృష్టి లో ప్రజాభిప్రాయానికి ఏ విలువా లేదు. అతడు "Blood and iron" సిద్ధాంతాన్ని నమ్మాడు. జర్మన్ ఏకీకరణ ప్రతి దశలోనూ అతడు ప్రజాభిప్రాయం మీద గాక బలప్రయోగం మీదనే అధికంగా ఆధారపడ్డాడు.

డెన్మార్క్ ని ఓడించి షెల్సవిగ్ ని గెల్చినప్పుడు గాని ఆస్ట్రియా ని ఓడించి హోల్స్టీన్ ని జయించినప్పుడు గాని బిస్మార్క్ ఆ ప్రాంతాల్లో ప్లెబిసైట్లు జరపకుండానే వాటిని విలీనం చేశాడు. అంతేగాక ప్రష్యా పట్ల ఎంతో వ్యతిరేక భావం లో ఉన్న ఉత్తర రాష్ట్రాలైన హానోవర్, నస్సా, ఫ్రాంక్‌ఫర్ట్ స్వేచ్ఛానగరం లను బలప్రయోగం లో ఆక్రమించి ప్రష్యా కు కలిపేశాడు.

విజయాల కారణం గా మిలిటరిజం ఆమోదం పొంది ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న ఉదారవాదం మరుగున పడింది.

ప్రష్యా ను సదా వ్యతిరేకించిన దక్షిణ జర్మనీ రాష్ట్రాల్ని కూడా ఫ్రాన్స్ తో యుద్ధం వల్లే బిస్మార్క్ ఏకీకరణ దిశగా ఆకర్షించాడు. ప్రజాభిప్రాయం తో పని లేకుండా ఓడిపోయిన ఫ్రాన్స్ నుంచి అల్సేస్, లొరైన్ లను బిస్మార్క్ జర్మనీ లో విలీనం చేశాడు.

"Q" "The unification of Germany was one thing Bismarck was determined to prevent." Comment.

Ans: జర్మనీ ఏకీకరణ ప్రక్రియలో బిస్మార్క్ ప్రష్యా తప్పిన జర్మన్ రాజ్యాలతో సమాన స్థాయిలో మొత్తం జర్మనీలో విలీనమై పోవడానికి అంగీకరించలేదు, ప్రష్యా ఆధిపత్యాన్ని అనుసరించాడు --- అని దానిపై వ్యాఖ్యానిస్తూ ప్రొ॥ సిమన్ (Prof. Seaman)

"జర్మనీ ఏకీకరణ అనేది బిస్మార్క్ నిరోధించాలని గట్టిగా నిర్ణయించుకున్న అంశం ఒకటి"

అని అన్నారు.

కవూర్ కి మొదట ఇటాలియన్ ఆ తర్వాతే సార్డీనియన్. ~~అందువల్ల~~ ~~అతడు~~ సార్డీనియా ని ఇటలీ లో కలిపేందుకు సిద్ధపడ్డాడు.

బిస్మార్క్ మొదట ప్రష్యన్ ఆ తర్వాతే జర్మన్. అతడు ప్రష్యాని జర్మనీ లో కలిపేందుకు సిద్ధం గా లేడు. అతడు జర్మన్ పాలకులందర్నీ జర్మన్ ప్రజలందర్నీ ప్రష్యా గొడుగు క్రిందికి తెచ్చాడు. బిస్మార్క్ అఖిల-ప్రష్యానిజం పట్ల వ్యామోహం కలవాడు. (Pan-Prussianism)

బిస్మార్క్ సృష్టించిన జర్మన్ సామ్రాజ్యం మొట్టమొదట విలియం I కు మొత్తం జర్మన్లందరి మీదా సామ్రాజ్యాన్ని ఇవ్వలేదు.

"1871 నుంచి 1914 వరకూ మొత్తం ప్రపంచ అట్లాసులన్నీ వాస్తవం గా ప్రష్యన్ సామ్రాజ్యమైన దాన్ని 'జర్మన్ సామ్రాజ్యం' గా చూపేవి; ప్రపంచం లోని

చరిత్ర ప్రస్తావాలన్నీ ఘనంగా 'జర్మనీ ఏకీకరణ'. అని వర్ణిస్తున్నాయి. నిజానికది జర్మనీ విభజన ప్రక్రియ" అని ప్రొ॥ సియామన్ అన్నారు.

అంతేకాదు, బిస్మార్క్ మొత్తం రాజకీయ వ్యూహం అంతా కూడా ప్రష్యా ను ఆధిక్య స్థానంలో ఉంచడానికి దాన్నలాగే కొనసాగించడానికి ఉద్దేశించబడింది. బిస్మార్క్ ప్రష్యా ను ప్రపంచవ్యాప్త ఆశయాలు గల జర్మనీ మాస్టర్-ఏజెంట్ గా రూపొందించలేదు.

అందువల్ల బిస్మార్క్ నమ్మింది ప్రష్యానీకరణే గాని జర్మనీకరణ కాదు అని తెలుస్తుంది.

4Q. Bismarck thus believed in Prussianisation but not in Germanisation.

ఫ్రాంక్‌ఫర్ట్ సమావేశం లో ప్రష్యా ఇతర చిన్న జర్మన్ రాజ్యాల కంటే ఏ మాత్రం ఎక్కువగా చూడబడలేదు. ఆస్ట్రియా & ప్రష్యా ని తన సమఉజ్జీ గా చూసే ఉద్దేశం ఎంత మాత్రం లేదు – ఈ విషయాలు తెలుసుకున్న బిస్మార్క్ బాగా ఆవేదన కి గురయ్యాడు.

అనేక చిన్న చిన్న జర్మన్ రాజ్యాలు వాటి వాటి ప్రాంతీయతల్ని కాపాడుకోవాలని తలచి జర్మనీ ఏకీకరణ విధానం చేపట్టిన ప్రష్యా ను అనుమానం గా చూసేవి, ఎందుకంటే ఆ నూతన జర్మనీ లో అవి మునిగిపోతాయి కాబట్టి.

అందువల్ల ఫ్రాంక్‌ఫర్ట్ లో బిస్మార్క్ ఆస్ట్రియా వ్యతిరేక విధానాన్ని బలంగా ఏర్పరుచుకున్నాడు. ~~అందుకే~~ బిస్మార్క్ "Germany is too narrow for Austria and Prussia" అన్నాడు. జర్మన్ సమస్య యొక్క ప్రాథమిక సమస్య ఆస్ట్రియాని తరిమికొట్టడమే కొట్టడమేనని బిస్మార్క్ గుర్తించాడు.

ప్రష్యా పార్లమెంటు లో జర్మని ప్రష్యా ఉదారత్వం కోసం గాక ప్రష్యా శక్తి కోసం చూస్తుందని ప్రకటించాడు.

జర్మని ఏకీకరింపబడాలి, అయితే ఆ ఏకీకరణ ప్రష్యా యొక్క ఆధిక్యత గల నాయకత్వం క్రిందే జరగాలి. అతని దృష్టి లో ఐక్య జర్మని అంటే ప్రష్యానీకరణ పొందిన జర్మని.

Q. "Cavour built the 'New Italy' with stones quarried largely by others."

Ans: ఇటలీ ఏకీకరణలో ప్రముఖ వ్యక్తులు - మాజినీ, గారిబాల్డి, కవూర్, విక్టర్ ఎమ్మాన్యువల్ II.

ఇటలీ అనేది కేవలం "భౌగోళిక నామమే" అన్న అపోహ పోగొట్టి, రాజకీయంగా ఐక్య ఇటలీ విజన్ ను ఇటాలియన్స్ కి అందించి, తన రచనల ద్వారా ఇటాలియన్స్ లో జాతీయతా భావాన్ని జ్వలింపచేసి ఆ భావాల ఆధారంగా నిరంతరం సాధించిన ఘనుడు మాజినీ. సాహిత్యం ద్వారానే గాక మరోవైపు ప్రజా తిరుగుబాట్ల ద్వారా కూడా మాజినీ జాతీయోద్యమానికి ప్రయత్నించాడు, ఈ ప్రయత్నాల్లో అతని కి గారిబాల్డి కత్తి అండగా నిల్చింది.

పీడ్మాంట్ ను క్రిమియా యుద్ధం లో పాల్గొనేలా చేసి తద్వారా ఫ్రాన్స్ సహకారం సంపాదించి (పీడ్మాంట్ ఒంటరిగా చేయలేని దాన్ని ఫ్రాన్స్ తో కలిసి చేయాలని) ఆ ఫ్రాన్స్ సాయం తో ఆస్ట్రియాని ఓడించి లాంబార్డీ ని సంపాదించిన ఘనత కవూర్ దే.

అయితే ఫ్రాన్స్ అకస్మాత్తుగా సాయం నిలిపి వేసినప్పుడు కవూర్ స్థిమితం కోల్పోయాడు. అప్పుడు ఎమ్మాన్యువల్ ప్రాక్టికల్ నిర్ణయం లో సమయస్ఫూర్తి తో వ్యవహరించి లాంబార్డీ ని స్వీకరించి వెనీషియా కోసం ఎదురు చూడాలని నిర్ణయించాడు.

మాంజనీ కృషి ఫలితంగా ఇటాలియన్లలో

జ్వలిస్తున్న జాతీయతా కారణంగా లాంబార్డీ వెనీషియా

మినహా మిగత ఇటలీలో ప్రజా తిరుగుబాట్లు జరిగి పీడ్మాంట

లో విలీనాన్ని కోరుతున్నారు. వారి విలీనానికి ఇంగ్లాండు

మద్దతు లభించడం ఇటలీకి వరమే! కాని ఫ్రాన్స్

అడ్డుపడేలా ఉంది.. ఈ కీలక దశలో కవూర్

రాజనీతి తో నీస్, సెవాయ్ లను నెపోలియన్ III

కి కానుకగా ఇచ్చి పోపు మధ్యరాష్ట్రాల విలీనానికి అతని

అంగీకారాన్ని సంపాదించడం అటు తన భవిష్యత్

పథకాలకి అతను అడ్డుపడకుండా అతని చేతులు

కట్టిపడేయడం చేశాడు.

"దౌత్యంతో ఉత్తరంనుంచి సాధించ

కుండా అడ్డుకున్నారు - నేను దాన్ని విప్లవాలతో

దక్షిణం నుంచి సాధిస్తాను" ఆ కవూర్ మాటల్లో

అతని అవకాశవాదం కన్పిస్తుంది. సిసిలీ, నేపుల్స్

ప్రజల తిరుగుబాటుకు గారిబాల్డీ సైన్య సాయం,

ఆయుధాస్త్రం అందించాడు. కవూర్ ఈ తిరుగుబాట్ల

పట్ల పైకి పూర్తి వ్యతిరేకంగా ఉన్నా రహస్యంగా

చేయూత సాయమంతా చేశాడు.

సిసిలీ, నేపుల్స్ విజయానంతరం

గారిబాల్డీ రోమ్ పై దండెత్తితే రాజరిక - రిపబ్లిక్

పక్షాల మధ్య అంతర్యుద్ధం, ఫ్రాన్స్ - ఆస్ట్రియా జోక్యం

ప్రమాదాన్ని శంకించి గారిబాల్డీ తాను చేరకుండా నిరోధించ దలిచాడు. అందుకు పాపల్ రాజ్యాలపై దండెత్తమని ఎమాన్యుయేల్ ను పంపాడు.

ఎమాన్యుయేల్ అంబ్రియా, మార్చెస్ లను జయించగానే కవూర్ సిసిలీ, నేపుల్స్, అంబ్రియా, మార్చెస్ లలో ప్లెబిసైట్లు జరిపడం, అవి విలీనానికి అంగీకరించడం, గారిబాల్డీ సిసిలీ, నేపుల్స్ ఎమాన్యుయేల్ కివ్వడం వేగంగా జరిగాయి.

అందుకే "కవూర్ 'నవ ఇటలీ'ని చాలా వరకు ఇతరులు త్రవ్విన రాళ్లతో నిర్మించాడు" అని అంటారు.

"Q" "When France catches cold Europe sneezes" — was Metternich's epigram.

Ans: Guide లో 1830 జూలై విప్లవం ; 1848 ఫిబ్రవరి విప్లవం చదవాలి.

Index   M.I (W.H.) Vol 5

Topic   పల్లవి. [illegible]   Page

[illegible]

రెండో ప్రపంచ యుద్ధానంతరం స్వాతంత్ర్యం పొందిన రాజ్యాల సమూహాన్ని "తృతీయ ప్రపంచం" అని మొట్టమొదటిసారిగా ఆల్ఫ్రెడ్ సావీ రచయిత "ఫ్రాంకో ఫోనీ" అన్నాడు.

ఇర్వింగ్ లూయిస్ హారోవిట్జ్ "Three World of development" అనే గ్రంథంలో తృ.ప్ర.న్య అభివృద్ధి ప్రక్రియను విశ్లేషించాడు. అమెరికా & పశ్చిమ యూరోప్ మొదటి ప్రపంచం; రష్యా & తూర్పు సోషలిస్ట్ రెండో ప్రపంచం; వలస పాలన నుంచి విముక్తి పొంది అభివృద్ధి చెందుతున్న దేశాలు 'తృ.ప్రం.' గా పేర్కొన్నాడు.

చైనా నాయకుడు మావో అమెరికా, సోవియట్ యూనియన్లు మొదటి ప్రపంచంగా, బ్రిటన్, యూరప్, కెనడాల్ని రెండో ప్రపంచంగా, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాల్ని మూడో ప్రపంచంగా పేర్కొన్నారు.

Chapter-20 Cold war:

Q: Emergence of Third world & Non-alignment

A: 1950 దశకంలో "మూడవ ప్రపంచం" అనే పదం ఉపయోగించడం ప్రారంభం అయింది. పారిశ్రామికీకరణ చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థ కలిగిన దేశాలను "మొదటి ప్రపంచం" అని, పారిశ్రామికీకరణ చెందిన కమ్యూనిస్టు రాజ్యాలను "రెండవ ప్రపంచం" అని వ్యవహరించి, మొదటి ప్రపంచం లో గాని, రెండవ ప్రపంచంలో గాని ~~భాగాలు~~ భాగాలుగా ఏర్పడని దేశాలను వర్ణించుటకు "మూడవ ప్రపంచం" అని, అలాంటి దేశాలను మూడవ ప్రపంచ దేశాలని వ్యవహరిస్తున్నారు. వలస పాలన సామ్రాజ్యాలు విచ్ఛిన్నం చెంది, స్వతంత్ర దేశాలు నూతనంగా ఏర్పడటంతో 1950 దశకం, 1960 దశకంలలో మూడవ ప్రపంచ దేశాల సంఖ్య త్వరితగా పెరిగింది. ~~1970 నాటికల్లా మూడవ ప్రపంచం లో, ఆఫ్రికా, ఆసియా (USSR, చైనా మినహా మొత్తం), ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, లాటిన్ అమెరికా, మధ్య ప్రాచ్యం (Middle East) లు దేశాలు~~ చాలా ఈ దేశాల్ని ఒకప్పుడు పశ్చిమ రాజ్యాలకు వలసలుగాను, మాండేట్స్ (mandates) గాను ఉన్నవి.

అవి స్వాతంత్ర్యం పొందినాటికి అభివృద్ధి చెందుతుండగా, లేదా అరకొర అభివృద్ధి చెందినవి (under-developed) గాని ఉన్నాయి.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధం (cold war) ఆసియా, ఆఫ్రికా ఖండాలను విస్తృతంగా ప్రభావితం చేసింది. అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న కాలంలో, ఈ రెండు కూటముల్లో చేరకుండా స్వతంత్ర విధానాన్ని అనుసరించే ధోరణి ఆసియా, ఆఫ్రికా దేశాలలో మొదలైంది. ఇదే అలీన ~~[illegible]~~ non-alignment విధానముగా రూపొందింది. ~~[illegible]~~ మూడవ ప్రపంచ దేశాలకు అగ్రనాయకునిగా వున్న భారతదేశ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ (1947-64), ఈ మూడవ ప్రపంచం ప్రపంచ శాంతికి ప్రబలమైన శక్తి అని భావించారు.

తమ అంతరంగిక వ్యవహారాలలో, ~~పైన~~ పైన 3
(నవ వలసవాద విధానం) పెత్తనాన్ని రెండు కూటములు బాహాటం చేసుకోవడాన్ని
6 మూడవ ప్రపంచ దేశాలు తీవ్రంగా గర్హించాయి.
ఉదాహరణకు యు.ఎస్.ఎ. తాను అంగీకరించని
ప్రభుత్వాలను కూల్చివేయడానికి తోడ్పడిందనేది,
అలాగే, దక్షిణ అమెరికా దేశాల అంతరంగిక
వ్యవహారాలలో నిర్లజ్జగా బాహాటం చేసుకుంది. ఇది
గ్వాటెమాల (1954), డొమినికన్ రిపబ్లిక్ (1965),
చిలీ (1973) లలో జరిగింది. పాశ్చాత్య రాజ్యాలలో
ఫ్రాన్స్, బ్రిటన్, సోవియట్ యూనియన్‌లు బాహాటం
చేసుకున్నాయి. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన
ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా రాజ్యాలు తమ
స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలని కోరాయి. తమ
రాజకీయ సార్వభౌమత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలనే
అభిలాష ఎదురుపడే అలీన విధానం. ఆర్థిక, రాజకీయ
స్వాతంత్ర్యాలకు భద్రత కల్పించే ప్రపంచ నిర్మాణమే
ఈ దేశాల ఆశయం.

~~ఈ~~ అలీన విధానమే పైన ~~[illegible]~~ మూడవ
ప్రపంచ దేశాలను కూటమి గ్రూపులలో ఉండడాన్ని చాలా
తీవ్రమైన రీతిలో నిరసించింది. అంతరంగిక
వ్యవహారాలలో, అగ్రరాజ్యాల 'కూటమి రాజకీయాలను'

ఈ మధ్య జెండాను చెప్పేందుకు అలీన విధానము ఉద్భవించబడినది. వలస ఆధిపత్యము నుండి బయట స్వాతంత్ర్యము పొంది ప్రపంచ వ్యాప్తమైన దేశాలన్నీ స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పేందుకు కూడ

* అలీన విధానం యొక్క ఉద్దేశము. ప్రపంచంలో శాంతి వర్ధిల్లేటట్లు చేయటం కూడ అలీన విధాన ముఖ్య ఉద్దేశం. బెల్‌గ్రేడ్‌లో 1961 లో జరిగిన బెలగ్రేడు సదస్సులో అలీన విధానం స్థిరమైన రూపాన్ని సంతరించుకుంది. అలీన విధానమునకు ~~ప్రాతిపదిక వేసిన నాయకులు~~ ముఖ్యమైన:

1) యుగోస్లేవియా ప్రెసిడెంట్ టిటో
2) ఈజిప్ట్ ప్రెసిడెంట్ నాజర్
3) ఘనా ప్రెసిడెంట్ క్రుమా (Nkrumah)
4) ఇండొనేషియా ప్రెసిడెంట్ సుకర్ణో
5) శ్రీలంక ప్రధాని మంత్రి సిరిమావో బండారునాయకే
6) భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ

జీవం పోశారు.

* అలీన విధానం అనే పదాన్ని మొదటి సారిగా ఐక్యరాజ్యసమితి (U.N.) లో శ్రీ వి.కె. కృష్ణమీనన్ 1950లో ప్రస్తావించారు. అలీన విధానమనే భావం ప్రతికూలమైనది కాక రాజకీయంగా కూడా తటస్థ వైఖరిని పెంపొందిస్తుందే కాని మాటలో కలిసి మాత్రం కాదు, కార్యదక్షతని శ్రీ కృష్ణమీనన్ స్పష్టీకరించారు. అలీన దేశాలు పశ్చిమ దేశ మార్గాల్లో కాని సోవియట్ రష్యా వారి మార్గాల్లో కాని పోకూడదని అలీన ప్రకటించారు

అలీన విధానముపై జరిగిన మొదటి సదస్సు ప్రిపరేటరీ కమిటీ క్రింది అలీన విధానమునకు 5 లక్షణాలను రూపకల్పన చేసినది

1) ఏ దేశమైన శాంతియుత సహజీవనం, అలీన విధానం ప్రాతిపదికగా స్వతంత్ర విధానాన్ని అనుసరించాలి లేదా అటువంటి విధానమునకు అనుకూలమైన వైఖరిని ప్రదర్శించాలి

2) విముక్తి, స్వాతంత్ర్య ఉద్యమాలకు నిరంతరం మద్దతునివ్వాలి

3) అగ్ర రాజ్యాల మధ్య గొడవల నేపథ్యంలో కుదుర్చుకొనే బహుముఖ సైనిక ఒప్పందాలలో సభ్యురాలు కాకూడదు

4) ఏ దేశమైనా తన భూభాగంలో సైనిక స్థావరాల ఏర్పాటును ఇతరులకు అంగీకరిస్తే, అది అగ్ర రాజ్యాల మధ్య గొడవల సందర్భానికి సంబంధించింది కారాదు.

5) ఏ దేశమైనా ద్వైపాక్షిక, లేదా ప్రాంతీయ రక్షణ ఏర్పాటులో సభ్యురాలైతే, అది అగ్ర రాజ్యాల మధ్య గొడవల సందర్భానికి సంబంధించింది కారాదు.

1961 లో 25 అలీన రాజ్యాలు మాత్రమే ఉండేవి. కాలక్రమేణ వాటి సంఖ్య గణనీయంగా 102 కి పైగా పెరిగింది.

సాధారణంగా అలీన సదస్సు ప్రతి మూడు సంవత్సరా-
లకు ఒకసారి జరుగుతుంది. రెండవ సదస్సు కైరోలో
1964లో జరిగింది.

అలీన విధానం ప్రపంచ దేశాల మధ్య శాంతియుత(1) సహజీవనాన్ని పెంపొందించడానికి నిరంతరం కృషి చేస్తుంది. అలీన విధాన దేశాలు ప్రత్యేకంగా ప్రపంచ వ్యవహారాల్లో ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నాయి. అంతర్జాతీయ రంగంలో అలీన విధానం ఒక ముఖ్యమైన ఉద్యమంగా పరిణమించింది. అలీన రాష్ట్రాలు ప్రపంచ దేశాల మధ్యగల ఆర్థిక(2) అసమానతలను తొలగించడానికి అంతర్జాతీయంగా కొత్త పద్ధతులను రూపొందించవలసిన అవసరాన్ని నొక్కిచెప్పాయి. అలీన దేశాలు వలసరాజ్య(3) విధానాన్ని నిర్మూలించడంలోనే కాక, నవవలస(4) విధానాన్ని (Neo colonialism) జాతి వివక్షత(5)ను కూడా నిర్మూలించడానికి పూనుకున్నాయి. సామ్రాజ్య విస్తరణను, వలస రాజ్య విస్తరణను అరికట్టడానికి అలీన రాష్ట్రాలు చాల కృషి చేశాయి. ~~1950~~

అలీన విధానం ప్రపంచ శాంతి(6)కోసం తీవ్రమైన కృషి చేసింది. సైనిక ఒప్పందాలకు అతీతంగా ఉండి పరస్పర సహకారంతో సమస్యలను శాంతియుతంగా సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవటమే దీని ఉద్దేశం. ప్రపంచ శాంతికై కృషి,

సూయజ్ కాలువ, లెబనాన్, జోర్డాన మొదలైన జటిల[7]
సమస్యల పరిష్కారానికి అలీన రాజ్యాల కృషి చాలా
దోహదం చేసింది. అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న
యుద్ధాన్ని నిర్మూలించలేక పోయినా, ప్రపంచ యుద్ధం(7)
రాకుండా అలీన విధానం ఆపగలిగింది.

అలీన విధానం ఎప్పుడూ సమస్యలలో
నిరాయుధీకరణ(8) చాలా ముఖ్యమైనది. కైరోలో
జరిగిన రెండో సదస్సులో, సంపూర్ణ నిరాయుధీకరణ
జరగాలని, అణుశక్తిని శాంతి యుత
ప్రయోజనాలకు వినియోగించాలని మొదలైన
విషయాలపై చాలా తీర్మానాలను ఆమోదించింది.

చూ. పే. 566 ఓ.ప్ర.చ. M.A. M.A. తె.అ.

మూడవ ప్రపంచం అంటే ...
ప్రచ్ఛన్నయుద్ధం – అలీన విధానం
నవ వలస విధానాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటం
అలీన విధాన లక్ష్యోద్దేశాలు 1) కొత్తగా రాజకీయాలకు ఉమ్మడి సమాధానం
2) అంతర్జాతీయ శాంతి స్థాపన
3) స్వాతంత్ర్యోద్యమం చేసే దేశాల మధ్య సహకార సాధన
ఇరాన 1950
బెల్గ్రేడ్ 1961 5 points
ప్రస్తుత అలీన విధాన కార్యకలాపాలు 1) శాంతి
2) నిరాయుధీకరణ
అణ్వస్త్ర వ్యాప్తి నిషేధం
3) ఆర్థిక అసమానతల్ని తొలగించటం
4) నవ వలస విధానాన్ని "
5) జాతి వివక్షలని "

19.6.04

Chapter - 13

Q: Immanuel Kant :

A: (ఇమ్మాన్యుయేల్ కాంట్ 1724లో కోనిగ్స్‌బర్గ్‌లో జన్మించారు.) ఇతడు 1804లో తన మరణించారు. కొద్దికాలం పాటు బోధించటంకోసం పొరుగు గ్రామంలో గడిపినకాలం తప్పించి జీవితాంతం అతడు తన ఉత్తమ నగరంలోనే గడిపాడు. తన జీవితంలో అత్యధిక కాలాన్ని బోధించటంలోనే గడిపాడు. అతని వేదాంత భావాలు చాల నెమ్మదిగా పరిణతి చెందాయి. చాల కాలం అతను అప్రసిద్ధుడైన వానిలా, సంప్రదాయ భావాలుగల ఆలోచనాపరునిగా ఉన్నాడు. 57 ఏళ్ళ వయసులో అతడు తన ప్రసిద్ధమైన " ది క్రిటిక్ ఆఫ్ ప్యూర్ రీజన్" "The critique of Pure Reason" అనే గ్రంథాన్ని వ్రాశాడు. (age of Enlightenment) ప్రాజ్ఞయుగ సిద్ధాంతాలు తన మనసులో ఉన్నవని, వాని తన రాజకీయ భావాల పరిణతికి తోడ్పడినాయని అతడు పేర్కొన్నాడు. మానవుని (1) స్వేచ్ఛ సహజమైన హక్కులపై కాంట్‌కు అచంచల విశ్వాసం ఉంది. వాటిని స్వేచ్ఛ. సంరక్షింపబడాలంటే శాసన, (2) కార్యనిర్వాహక, న్యాయ అధికారాలు విభజింపబడటం అవశ్యకమని అభిప్రాయానికి మద్దతు పలికినాడు.

ఆధునిక సాధారణ రంగంలో 9

కాంట్ 18వ శతాబ్దము హేతువాదం నుండి దూరంగా జరిగాడు. మొత్తం విశ్వాన్ని అతడు రెండు (3) ప్రపంచాలుగా విభజించాడు.

1. భౌతిక స్వభావంగల ప్రపంచం (the world of phenomenon)
2. పరమ సత్యమైన ప్రపంచం (the world of noumena)


అవగాహన చేసుకునే వస్తువులు ఈ రెండు ప్రపంచాలకు పూర్తిగా భిన్నమైనవి. ఇంద్రియాల ద్వారా గ్రహించడం, హేతువాదము మనకు భౌతిక స్వభావంగల ప్రపంచాన్ని గురించి మాత్రమే అవగాహన కల్పిస్తాయి. కాని పరమ సత్యమైన ప్రపంచం గూర్చి అవగాహన కోసం ఇవి నిరుపయోగము. ఇంద్రియాల ద్వారా గ్రహించి విశ్లేషించడం పై సాధారణ జ్ఞానము ఆధారపడి ఉంటుంది. కనుక హేతువాదము ద్వారా కాని, శాస్త్రపరంగా కాని, దేవుడు ఉన్నాడని, మానవ బుద్ధి స్వేచ్ఛగా ఉందని, ఆత్మకు చావులేదని మొదలైన విషయాలను ఋజువు చేయలేము. అయినప్పటికి మనము ఈ విషయములు నిజమైనవని భావించటం సమంజసమే. ధర్మము, సంకల్పము విడదీయలేనంతగా పెనవేసుకొని ఉన్నాయని, విశ్వము నీతి సూత్రాలపై నడుచుచున్నదని,

తనకు మానవుని ~~జీవన~~ జీవన గమనము (కర్మ) భగవంతుని చే నడుపబడు చుండునని మనము విశ్వసిస్తాము. ఇటువంటి ~~అనేక~~ భావన శాస్త్రము ~~[illegible]~~ పరిధులను దాటి పోవచ్చు గాని, భ్రాంతి అని కొట్టివేయుటకు వీలుకాని భావనలు. మనకు గల నిజమని పిస్తాయి. ~~నమ్మకము,~~ ~~అంతఃకరణము,~~

ధర్మము, శాస్త్రము భౌతిక స్వభావంగల ప్రపంచానికి సంబంధించిన జ్ఞానమునకు ~~సాధనాలు~~ ఏ విధంగా సాధనాలో అదే విధంగా నమ్మకము, అంతఃకరణము లోతైన వివేకము (deep conviction) అనేవి పరమసత్యమైన ప్రపంచమునకు సంబంధించిన జ్ఞానమునకు సాధనములు.

కాంట్ అభిప్రాయంలో స్వేచ్ఛ అంటే వ్యక్తి తన పైగల అధికారానికి బద్ధుడై ఉండడం. కాంట్ ప్రతిపాదించిన ఈ స్వేచ్ఛా సిద్ధాంతం ఆలోచనాపరుల వ్యక్తి స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా చేయుటకు వ్యక్తిత్వవాదం వైపు మొగ్గ చూపుతుంది.

ప్రపంచ ప్రభుత్వ స్థాపన, శాశ్వత ప్రపంచ ~~శాంతి కి~~ కాంట్ కొన్ని సూచనలు చేశాడు.



Q: ~~[illegible] of [illegible]~~

21.6.04

British Democratic politics (1815-50)

Parliamentary Reforms:

ఫ్రాన్స్ లో ఆవిర్భవించిన [illegible] భావన ఫలితంగా ఇంగ్లండ్ లో టోరీ పార్టీకి ~~[illegible]~~ [illegible] ~~1815 తర్వాత కాలం~~ ఆ పార్టీ ప్రభుత్వ [illegible]. 1815 తర్వాత 30 ఏండ్ల కాలం ~~పార్టీ~~ బ్రిటిష్ ప్రభుత్వం ఆ పార్టీ అధీనంలో ఉంది. ఈ పార్టీవారు కన్సర్వేటివ్ విధానాన్ని అనుసరించి 18వ శతాబ్దంలో ఇంగ్లండ్ లో ఉన్న రాజకీయ, సాంఘిక వ్యవస్థలను పరిరక్షించుటకు ప్రయత్నించారు. వీరు నెపోలియన్ పతనం తర్వాత 15 సం|| పాటు [illegible] పద నిర్ణయం చేసినవి ~~[illegible]~~ కన్సర్వేటివ్ నాయకులు.

అట్టి టోరి ప్రభుత్వానికి [illegible] వ్యతిరేకత పెరిగింది. అట్టి వ్యతిరేకించిన వారిలో రాడికల్ గ్రూప్ వారు ఒకరు. ఈ రాడికల్ గ్రూప్ నాయకులలో గాడ్విన్, థామస్ పెయిన్, జెరెమి బెంథమ్ ముఖ్యులు. గాడ్విన్ సాంఘికంగా [illegible] సర్వహక్కులు ఉండాలని, థామస్ పెయిన్ ~~[illegible]~~ ఫ్రెంచి విప్లవాన్ని ప్రేరేపించుట చేశారు. బెంథమ్ [illegible] సిద్ధాంతం, ప్రయోజనవాదాన్ని ప్రతిపాదించెను. [illegible] అధిక సంఖ్యాకులకు [illegible], [illegible]

ఎంతెంత ఎక్కువగా చదువు కొన్నా: చేయాల్సిన ఉద్యోగాల వారి కొరత ఉంది. ప్రభుత్వం అనేక విధానాలను అవలంబించినా ఈ రాష్ట్రంలో ఐఎంఎఫ్ లాంటి కార్యకలాపాలను కొనసాగించింది. అయితే ప్రభుత్వ వర్గాల అవినీతి ఉద్యోగాల క్రింద కనిపిస్తుంది.

22.6.04

బ్రిటీష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన ఇంకొకవర్గం కేథలిక్కులు. వీరు మత ఉగ్రవాదానికి, పీడనకు గురయ్యారు. ఇంగ్లాండ్ లో, స్కాట్లాండ్ లో మైనారిటీలుగా ఉన్నవీరు ఐర్లాండ్ లో పెద్ద మెజారిటీలో ఉన్నారు. వారికి రాజకీయ, పౌర హక్కులు లేవు. వారి విమోచన-కోసం వారు రహస్యంగా ఉద్యమాలు చేసేవారు. బ్రిటీష్ ప్రభుత్వాన్ని ప్రొటెస్టెంట్లలో మితవాదులు కూడా వ్యతిరేకించారు. వీరి పరిస్థితి కేథలిక్కులంత దయనీయంగా లేకపోయినా, ఆంగ్లికన్ చర్చిని సమర్థించనందుకు వీరికి విశ్వవిద్యాలయాల చదువు, ప్రభుత్వోద్యోగాలు నిరాకరించారు.

అప్పటికే భారీ యంత్రాలను ఉపయోగించడం ప్రారంభించిన, సంపదను కూడబెట్టుకున్న మధ్యతరగతి ఉత్పత్తిదారులు కూడా బ్రిటీష్ ప్రభుత్వాన్ని బాగా విమర్శించేవారు. బెంథాం రాజకీయ భావాలు, ఆడం స్మిత్ ఆర్థిక సిద్ధాంతాలు వీరిని ప్రభావితం చేశాయి. పార్లమెంట్ లో కొందరు ~~వి~~ విగ్ పార్టీ వారు వీరి వాదాన్ని వినిపించేవారు. ప్రధాన పట్టణాలలో మున్నగువారు

అజ్ఞానంలో కూడిన పట్టణ కార్మికులు కూడ ప్రతిఘ-
టనాత్మకంగా, ఇంగ్లాండు ప్రభుత్వాన్ని వ్యతిరేకించారు.
వీరు ~~అల్లర్లను~~ అల్లర్లను (riots) చేపట్టారు. ఈ
అల్లర్లను ~~లుడ్డైట్~~ లుడ్డైట్ అల్లర్లు (Luddite riots)
అంటారు. నూతన పారిశ్రామిక యంత్రాల కారణంగా
వీరు ఉపాధి కోల్పోవడంతో నూతన యంత్రాలను,
నూతన ఫ్యాక్టరీలను అల్లర్లలో ధ్వంసం చేసినారు.

ఇంగ్లాండు ప్రభుత్వం రాడికలిజమును అణచి-
వేసేందుకు తీవ్ర చర్యలు తీసుకుంది. హెబియస్ కార్పస్
హక్కును హరించింది. ఇష్టం వచ్చినట్లుగా అరెస్టు
చేయడం, శిక్షించడం చేసింది. ~~ప్రజా~~ పత్రికా స్వేచ్ఛను
కూడ కట్టడి చేసింది. అంతేకాక 1819లో బ్రిటిష్
పార్లమెంట్ ఆరు చట్టాలను చేసింది. అవి

1. అనధికార వ్యక్తులు ఆయుధ కవాతులు చేయకుండా నిషేధించడానికి
2. నేరస్తులను త్వరగా విచారించి శిక్షించడానికి
3. ప్రైవేటు ఇళ్లలో ఆయుధాలను స్వాధీనం చేసేందుకు వెతికే వారెంట్లు ఇచ్చేందుకు మేజిస్ట్రేట్లకు అధికారం ఇవ్వడానికి
4. రాజద్రోహకరమైన దూషణ పత్రికలను స్వాధీనం చేసుకొనడానికి, వాటి రచయితలకు దేశబహిష్కరణ విధించడానికి
5. ప్రజా సమావేశాలను నియంత్రించడానికి
6. వార్తా పత్రికలపై భారీగా స్టాంపు డ్యూటీ విధించడానికి ఉద్దేశించబడినవి.

ఇంగ్లాండులో 1820 నాటికి ఉదారవాదం,
సంస్కరణలకు డిమాండ్ నానాటికీ బలాన్ని
పుంజుకున్నాయి. మధ్యతరగతి పారిశ్రామిక వేత్తలు
పార్లమెంటులో (ప్రాతినిధ్యం కోసం, నానాటి
అసంఖ్యాక పత్రికలకు స్వేచ్ఛ అనేకాంశాల
డిమాండ్ చేశారు. శ్రామిక వర్గాలు వీరికి
మద్దతును ఇచ్చాయి. 1822 నాటికి టోరీలలో
అనేక నాయక పారిశ్రామికుల ప్రభావంతో
(సాంప్రదాయిక ధృక్పథాలు ప్రభావాలు తగ్గుతూ)
పెద్ద పరివర్తనం ప్రారంభించింది. వీరి హయాంలో
డిమాండ్లు కొన్ని శాసనాల ద్వారా సాధించారు.
ఈ సమయంలో నాల్గవ జార్జ్ పాలన జరిగింది,
టోరీ పార్లమెంట్ కొన్ని సంస్కరణలు చేసింది.
(1) ప్రొటెస్టెంట్లు కాని రోమన్ కాథలిక్కుల పరంగా ఉన్న
disabilities (వివక్షతలు) 1828 లో తొలగించ
బడ్డాయి. కాథలిక్కులకు 1829 లో కొత్తగా వీరికి
పార్లమెంటులో ప్రవేశం కల్పించటం, (ప్రభుత్వ-
-ఉద్యోగాలలో చేరేందుకు అవకాశం కల్పించబడింది.
(2) సుంకాలను తగ్గించటం. రాతిన (3) మొండి చట్టాలను
(ప్రభుత్వాలను సవరించటం, మెట్రో (4) పోలీసు
పోలీసు వ్యవస్థకు సహకారాన్ని అంగీకరించటం
మొదలైనవి ~~టోరీ ఉదారవాద~~ టోరీ పార్లమెంట్
చేపట్టిన టోరీ ఉదారవాద చర్యలు.

1830 జూలైలో ఫ్రాన్స్‌లో సంభవించిన 15
జూలై విప్లవం ప్రభావం బ్రిటన్‌లో సంస్కరణల కోసం
పెద్ద ఎత్తున ఆందోళన ప్రారంభం అయింది. డ్యూక్ ఆఫ్
వెల్లింగ్టన్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశాడు.
ఎర్ల్ గ్రే (Earl Grey) నాయకత్వంలో విగ్ మంత్రి
మండలి ఏర్పడింది. హౌస్ ఆఫ్ కామన్స్‌లో సంస్కరణల
బిల్లును ప్రవేశపెట్టింది. 1831లో బిల్లు వీగిపోవడంతో, హౌస్
రద్దు చేయబడి కొత్తగా ఎన్నికలు జరుపబడ్డాయి. గ్రే
నాయకత్వంలో విగ్‌లు మెజారిటీగా రెండవ
సంస్కరణల బిల్లు హౌస్ ఆఫ్ కామన్స్‌లో నెగ్గింది.
కాని టోరీలు మెజారిటీ ఉన్న హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో
వీగిపోయింది. రాజైన నాల్గవ విలియం, ఎగువ సభకు
చాలినంత మంది విగ్ పీర్స్ (peers) (సంస్థానాధిపతులను) ను
నామినేట్ చేసి మెజారిటీని మార్చడానికి నిరాకరించడంతో
గ్రే రాజీనామా చేశాడు. డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్ ప్రభుత్వాన్ని
ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించాడు గాని ప్రజాగ్రహానికి
భయపడి ఆ ప్రయత్నం మానుకున్నాడు. అవసరమైతే
చాలినంత మంది విగ్ పీర్స్‌ను ఎగువ సభకు
నామినేట్ చేస్తానని రాజైన నాల్గవ విలియం
హామీ ఇవ్వడంతో (రాజు గత్యంతరం లేక ఈ
నిర్ణయానికి వచ్చాడు) తిరిగి గ్రే విగ్‌లతో కూడిన
1832లో అధికారం స్వీకరించాడు. దీంతో టోరీలు చేసేదిలేక
సంస్కరణ బిల్లుకు అడ్డు చెప్పక పోవడంతో

1832 జూన్ లో రాజు ఆమోదాన్ని పొంది చట్టం అయింది.

1832 కు ముందు, ఇంగ్లాండులో ఓటింగ్ పద్ధతి, ప్రాతినిధ్యము చాలా అప్రజాస్వామికంగా ఉండేవి. 650 మంది సభ్యులుగల హౌస్ ఆఫ్ కామన్స్ లో 1/3 వ వంతు సభ్యులు మాత్రమే ఎన్నుకొనబడేవారని చెప్పవచ్చు. మిగిలినవారు స్థానిక ప్రముఖులచేత నామినేట్ చేయబడేవారు లేదా ఆర్థిక సంపద కలిగిన ఉన్నతవర్గం చేత గాని, అనుకూలమైన గిల్డ్ల చేత సభ్యులచేత గాని ఎంపిక చేయబడేవారు. వారిని 'పాకెట్ బరో' (pocket boroughs) అనేవారు. ఉదాహరణకు old Sarum అనేది నిర్మానుష్యమైన కొండగా ఉండేది. అయినా ఆ old Sarum భూ యజమానికి పార్లమెంటుకు ప్రతినిధులను పంపే హక్కు కొనసాగుతూనే ఉండేది. ఈ విధంగా పార్లమెంటుకు ప్రతినిధులను పంపే హక్కు కొద్దిమంది చేతుల్లోనే ఉంది కనుక, అవినీతికి ఎన్నికల అక్రమాలకు ఆస్కారం బాగా ఉండేది. జనాభాలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ప్రాతినిధ్య విధానంలో మార్పు రాలేదు. పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఏర్పడిన కొత్త పట్టణాలకు (పాత పట్టణాలకంటే అధికంగా జనాభా ఉన్నా) ప్రాతినిధ్యం లేదు. ఐర్లాండులో, స్కాట్లాండ్ లో పరిస్థితి మరీ అధ్వాన్నం. ఐర్లాండ్ ప్రతినిధులు కేవలం 50 మంది పెద్ద భూయజమానుల చేత పంపబడేవారు. స్కాట్లాండ్ ప్రతినిధులు మొత్తంమీద 4000 మంది ఓటర్లచేత

మాత్రమే ఎన్నుకోబడేవారు. ఈ 4000 మంది ఓటర్లో కూడా 150 మంది పౌరసత్వం లేని నివాసం లేనటువంటి వారు. ఓటు ఈ గ్రామీణ విధానంలో కూడా చాల అన్యాయానికి తావిచ్చింది. చాలా ప్రాంతాల్లో 40 షిల్లింగుల విలువ ఉన్న భూమి ఉంటే ఓటు హక్కు ఉండేది. కొన్ని పట్టణాలలో 'టౌన్ కౌన్సిల్' సభ్యులను ఎన్నుకొనేది. కొన్ని ప్రాంతాల్లో ఇండ్లు పొయ్యిమీద వంట చేసుకునే అవకాశం ఉన్న వారికి ఓటు హక్కు ఉండేది.

Reform Act of 1832: 1832 సంస్కరణ చట్టం ద్వారా ఇంగ్లండ్‌లోని పార్లమెంటరీ ఎన్నికల పద్ధతులలో రెండు ముఖ్యమైన మార్పులు చేయబడ్డాయి. అవి

1. 2000 మంది కంటే తక్కువ మంది నివసిస్తున్న (boroughs) (వీటినే rotten boroughs అనే వారు) బరోలను హౌస్ ఆఫ్ కామన్స్ లో ప్రాతినిధ్యం తొలగించారు. 2000 నుంచి 4000 మధ్య జనాభా గల బరోలకు ప్రాతినిధ్యం రెండు స్థానాల నుండి ఒక సీటుకు తగ్గించారు. ఈ విధంగా చిన్న పట్టణాల నుండి తీసివేయబడిన సీట్లను అధిక జనాభా గల ఇంగ్లీషు కౌంటీలకు (counties), మాంచెస్టర్, బర్మింగ్‌హామ్, షెఫీల్డ్, లీడ్స్ వంటి ఇతర పెద్ద పారిశ్రామిక నగరాలకు కేటాయించారు.

(2) ఓటు హక్కును అర్హతలను సరళీకృతం చేసి,

అన్ని కౌంటీస్ (counties) లోను, అన్ని బరోస్ లోను (boroughs) ఒకే విధంగా ఓటు హక్కు చేశారు. ఆస్తికి సంబంధిం-చిన అర్హతలు పూర్తిగా తొలగించబడినాయి కాకపోయినా సాగించబడినాయి రహస్య సార్వజనీన ఓటు హక్కు ఇవ్వబడలేదు.

ఈ సంస్కరణ చట్టం 1832, కి కొనసాగా 1835 లో మునిసిపల్ కార్పొరేషన్ల చట్టం చేయబడింది. ఈ చట్టం ద్వారా పారిశ్రామిక మధ్యతరగతి వర్గాలకు (మున్సిపల్ ~~[illegible]~~ ఇవ్వబడి స్థానిక ప్రభుత్వ పరిపాలనా లోను పట్టు సాధించుకొనుటకు తోడ్పాటు చేసింది.

ఈ ఎన్నికల సంస్కరణలలో కొంత బంధుత్వ అనవసర అంశం ఏమిటంటే ఈ సంస్కరణలు 1689 నాటి నుండి న్యాయవాదుల, వర్తక వర్గాలు బూర్జువా రాజకీయ సిద్ధాంత ఆధిపత్యానికి గండి కొట్టటం. అయితే బ్రిటీషు ప్రజాస్వామ్యంగా ఉద్ధీనుండి కులీనులచేత నడుపబడే వ్యవస్థగానే (oligarchy) ఉంది. అయితే ఈ oligarchy లో ఇప్పుడు కేవలం న్యాయవాదుల, వర్తక నిపుణులేగాక, స్థానికులే కాక భూస్వాములు, మధ్యతరగతి వర్గం వారు ఉన్నారు. ఇది పారిశ్రామిక, వ్యాపారస్తుల ప్రయోజనాలను పరిరక్షిస్తుందని, public policies ను ఉదారవంతంగా చేస్తుందని భావించబడింది

బరోలలో (boroughs) సంవత్సరమునకు కనీసం 19

£ 10 విలువగల ఆస్తి ఉన్న యజమానికి లేదా కౌలు దారునకు ఓటు హక్కు 1832 చట్టం ద్వారా ఇవ్వ-బడినది. శ్రామిక వర్గం అంటూ, ఆస్తి అర్హత లేక పోవటం వల్ల ఓటు హక్కును నోచుకోలేదు. కాని ఆస్తి, సాంఘిక హోదా కలిగిన వారికే ఓటు హక్కు పరిమితమయ్యింది. రహస్య బాలెట్టును ప్రవేశం తప్పించబడలేదు. ఫలితంగా లంచగొండితనం, భయపెట్టడం, ఇతర ప్రభావాలు మొదలైనవి ఎన్నికలలో చాలా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ప్రతి నియోజక వర్గంలో ఎలక్టర్ల సంఖ్యలు ఉండాలనే నిబంధన వల్ల (1832 చట్ట ప్రకారం), సభ్యుల పార్టీలకు ~~సభ్యులకు~~ లేదా ప్రజాప్రతినిధులను ప్రతి నియోజకవర్గానికి నిర్ణయించడానికి ఒక వెసులుబాటు తప్పించింది. ఎ~~న్నికలలో~~ ఇంగ్లాండ్‌లో ఎన్నికలు గందరగోళమయంగాకంటే బాగా ఖరీదైనవిగాను, అవినీతికి ఆలవాలంగాను అస్తవ్యస్తంగాను మారిపోయాయి. అయినప్పటికి ఎన్నికల వ్యవస్థ, కామన్స్ సభకు వీటంలోని ప్రధాన వాదనలను, అభ్యంతరాలను తొలగించి వహించడానికి సభ్యులను పంపగలగటంలో సఫలీకృతం అయిందని చెప్పవచ్చు.

1832 సంవత్సరం చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో విగ్ అధికారంలోకి వచ్చారు. పర్యవసానంగా బూర్జువా వర్గాలకు అనుకూలమైన చట్టాలు చాలా చేయబడ్డాయి. వీటిలో ఒకటి స్థానిక ఎన్నికల్లో ఓటు హక్కు ఉదారవంతం చేయబడి (1) పట్టణాలపై ఆధిపత్యాన్ని వారి నియంత్రణను సాధించేందుకు తోడ్పడింది.

ఇంకొక చట్టం పేద ప్రజల(2) పిల్లలకు ప్రొటెస్టెంట్ పద్ధతిలో విద్య నేర్పించడానికి పాఠశాలల నిర్మాణానికి ప్రైవేటు సొసైటీలకు ధనం అందించేందుకు వీలు కల్పించింది.

1832 చట్టం తర్వాత జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన 'విగ్స్', ఉదారవాద సిద్ధాంతాల పద్ధతిని నిచ్చి. తమని తాము 'ఉదారవాదులుగా' పిలుచుకోవడం ప్రారంభించారు. ఈ విధంగా 1830 దశకంలో విగ్ పార్టీ క్రమంగా ~~లిబరల్ పార్టీగా~~ రూపాంతరం చెందింది. 1832 చట్టం తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయిన టోరీలలో కొంత మార్పు వచ్చింది. వారి సర్ రాబర్ట్ పీల్ నేతృత్వంలో సాగిన ఉద్యమాలలో కన్సర్వేటివ్ నుండి టోరీ పార్టీ పద్ధతుల తుడి గట్టి ప్రయత్నించారు. తమని 'టోరీ' ప్రతిష్ఠను దెబ్బతీసిన 'టోరీ' పేరును వదిలిపెట్టి 'కన్సర్వేటివ్' పేరు

పట్ల అనుగ్రహం చూపారు. ఈ విధంగా టోరీ పార్టీ 21
1830 తరువాత కన్సర్వేటివ్ పార్టీగా
రూపాంతరం చెందింది.

Q: Victorian compromise

A: ఫ్యూడల్, (1832 తర్వాత,) ప్రధానంగా భూ యాజమాన్యమైన కన్సర్వేటివ్స్‌కి, అట్లే ప్రధానంగా పారిశ్రామికవేత్తలైన లిబరల్స్‌కి మధ్య ఒక రకమైన రాజకీయ ~~క~~ అవగాహన ఏర్పడింది. నూతన పారిశ్రామికవేత్తలు ప్రతి ~~విషయం~~ విషయంలోను తాము అనుకున్నది అనుకున్నట్లు చేయలేకపోయారు. అట్లే పాత ~~భూస్వాములు~~ ప్రభువులు కూడా తమ మాటను నెగ్గించుకోలేకపోయారు. అయితే 1832 తర్వాత ఈ అవగాహన అప్రకటితంగా ఉండేది. మొత్తం మీద చూసినట్లైతే ఎక్కువ కాలం లిబరల్స్ పైచేయి కొంత మెరుగ్గా సాగిందని చెప్పవచ్చు. అయినా చాలా సంవత్సరాల వరకు ఎక్కువ కాలం లిబరల్స్ కాని, అట్లే కన్సర్వేటివ్స్ కాని, 1832 రిఫామ్ చట్టాన్ని ప్రజాస్వామ్య దిశగా మార్పు చేయాలని తలచలేదు. పైగా దీనికి విరుద్ధంగా లిబరల్స్, కన్సర్వేటివ్స్ ఒకే విధంగా 1832 సంస్కరణ చట్టం ద్వారా ఉన్న పాలన గ్రూపులతో పరిమితమైన రాజకీయ వ్యవస్థ అని,

ఇటువంటిది ~~[illegible]~~ ప్రపంచానికి ~~ఇంత~~ అందించవచ్చునని
తెలియదని ~~[illegible]~~ వాదించేవారు.

సాంప్రదాయబద్ధమైన దానిని త్యాగం చేయకుండానే, ప్రభుత్వాలు స్థిరంగా నడవటాన్ని సంప్రదాయవాదం. భూస్వాములు (landlords), గ్రామీణ పెద్దమనుషుల ఆధిపత్యాన్ని, గ్రామీణ జనాభాకి ప్రాతినిధ్యం-వహిస్తుండగా, ధనవంతులైన మధ్యతరగతి వారు పారిశ్రామిక, పట్టణ జనాభాకి ప్రాతినిధ్యం వహించారు. ఆ ప్రభుత్వాలు ప్రజాస్వామ్యయుతంగా లేకపోయినా ప్రాతినిధ్యం కలిగినది; ~~[illegible]~~ విప్లవ ఉద్రేకమైనది కాదా నాయకత్వంలో కూడినది కాకపోయినా, పరిణామాత్మకమైనది, వృద్ధి-మైనది అని చెప్పవచ్చు. మొత్తం మీద బూర్జువాలు ఉన్నత, మధ్యతరగతి వర్గాలకు మధ్య సంతృప్తికరమైన ~~సర్దుబాటు~~ ~~[illegible]~~ రాజీ (compromise). ~~(ఉదాహరణకి~~ ~~ఇది ఎంతో ప్రమాదకరమైనది కాదు~~ ~~[illegible]~~,
1832నాటి ఈ రాజకీయ రాజీ, 1867 వరకు కొనసాగింది
~~[illegible]~~ ఇట్లు, ~~1832నాటి~~

(బ్రిటిష్ జాతికి ఇది ఎంతో ప్రయోజనకారిగా నిలిచినదని విపులంగా అర్థం అవుతుంది. ఇంకా వివరంగా చెప్పాలంటే విక్టోరియా మహారాణి పాలనలో మొదటి అర్థభాగం అంతా కూడా ఈ రాజీ ధోరణి కొనసాగింది. ఈ కారణంగా ఈ రాజీ కి "Victorian compromise" అనే మారుపేరు ఏర్పడింది.

Q: Chartist Movement

A: పార్లమెంట్ లో కొత్తగా వచ్చిన రాడికల్స్

పార్లమెంట్ కు వెలుపల పెరుగుతున్న పట్టణ పనివారలు 1832 సంస్కరణల చట్టం పట్ల తమకు తీవ్రమైన, తమ వ్యతిరేకతను మధ్యతరగతి వారికి చేసిన "రాజకీయ శక్తి" పట్ల అసంతృప్తి ని వ్యక్తం చేశారు. (ప్రజాస్వామ్య) వాదులకు ఈ చట్టం మొదటి అడుగు మాత్రమేనని, ఇటువంటి అడుగులు ఇంకా ఎన్నో వేయవలసి ఉందని సాగవలెనని అభిప్రాయపడ్డారు. పట్టణాలలోని పనివారు 1832 చట్టంవల్ల తమ జీవనాలలో చెప్పుకోదగిన పెరుగుదలేమీ రాలేదని, వారి పని గంటలలో కూడా తగ్గుదల ఏమీ లేదని, ఉపాధి కి భద్రత కూడా ఏర్పడ లేదని గ్రహించి, సంస్కరణలను ఇంకా ముందుకు తీసుకుపోయినప్పుడే తాము ప్రయోజనం పొందగలమని భావించారు.

ఉదార సంస్కరణలు చేపట్టనప్పుడే వల్లనే సాధారణ
ప్రజలకు, ఉన్నత వర్గాలు పార్లమెంటులో ప్రత్యక్షంగా
లేని వారికి వినిపించే ఆస్కారం ఉంటుందని
[illegible] విశ్వసించారు. <u>1838</u> నాటికల్లా
కార్మికులలో ఒక గ్రూపు, మధ్య తరగతి రాడికల్స్
నాయకులతో "<u>పీపుల్స్ చార్టర్</u>" డిమాండ్ పేరుతో
ప్రారంభించారు. దీని ప్రకారం క్రింది అంశాలు
నెరవేర్చాలని ప్రతిపాదించారు

1. సార్వజనీన వయోజన ఓటు హక్కు (Universal manhood suffrage)
2. పార్లమెంటుకు వార్షిక ఎన్నిక
3. సమానమైన ఎలక్టోరల్ జిల్లాలు
4. బాలెట్ ఓటు పద్ధతి (రహస్య ఓటింగ్)
5. పార్లమెంటు సభ్యులకు ఆస్తికి సంబంధించిన అర్హతలు
6. పార్లమెంటు సభ్యులకు జీతభత్యాలు చెల్లించాలి

ఈ చార్టిస్టులు కొంతకాలంపాటు దేశంలోని పారిశ్రామిక కేంద్రాలలో శక్తివంతమైన ఉద్యమాన్ని నడిపారు. వారు ప్రజా సదస్సులను నిర్వహించటం, పార్లమెంటుకు పిటీషన్లు సమర్పించటం మొదలైనవి చేపట్టారు. అయితే పార్లమెంటులో టోరీలు, కన్సర్వేటివ్ పార్టీ మెజారిటీ ఉండి ఈ పిటిషన్లను తిరస్కరించటమే కాక అవసరమైతే ఉద్యమకారులపై బలప్రయోగాలు జరిపి సైనిక బలం

తీసుకోవడానికి కూడా సన్నద్ధం అయ్యారు. ఇదిలా ఉండగా చార్టిస్టు నాయకులలో విభేదాలు వచ్చి ఒకరితో ఒకరికి పొసగకపోవటం, వారి అనుచరగణంలో శాంతియుత హింసాయుత మార్గాలలో చేపట్టాలా వద్దా అనే అంశంపైన విభేదాలు వచ్చాయి. 1842 తర్వాత చార్టిస్టు ఉద్యమకారుల సంఖ్య తగ్గినది. ఆందోళన ఉధృతి అంత తగ్గలేదు. ఫ్రాన్స్‌లో 1848లో మళ్లీ విప్లవం సంభవించినప్పుడు చార్టిస్టు ఉద్యమం కొంత ఊపు అందుకుంది. చార్టిస్టులు లండన్‌లో "మాన్‌స్టర్ పిటిషన్" (monster petition) ను పార్లమెంటుకు సమర్పించేందుకు తయారు చేశారు. అయితే వయసు మళ్లినా ధైర్యం సడలని డ్యూక్ ఆఫ్ వెల్లింగ్‌టన్ బ్రిటిష్ ప్రభుత్వం చార్టిస్టులను ఎదుర్కొనేందుకు మామూలు సైన్యమే కాక, 1,70,000 మంది ప్రత్యేకంగా మధ్య తరగతి కానిస్టేబుళ్లను రంగంలోకి దింపారు. దీంతో "పీపుల్స్ చార్టర్" అంతమైనట్లైనది. ఈ సమయానికి బ్రిటిష్ కార్మికులు పనివారు (workmen) స్వేచ్ఛా వర్తకము, ట్రేడ్ యూనియనిజం వైపు దృష్టి మరల్చారు. ~~దాదాపు 20 సంవత్సరాల పాటు~~ ప్రజాస్వామిక డిమాండ్ల కోసం వారు మళ్లీ ఉద్యమించటానికి దాదాపు 20 సంవత్సరాలు ఆగిపోయారు.

Liberal Legislation : బూర్జువా ఉద్యమం వల్ల

1832 సంస్కరణ చట్టం ఏర్పడు మార్పు చేయబడలేదు.

ఈ 1832 చట్టం వల్ల ఓటు హక్కు పొందిన మధ్యతరగతి

వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాలు ~~చేస్తున్న పార్లమెంట్~~

~~చట్ట~~ చేసే దిశనుంచి కూడ పార్లమెంట్ దృష్టిని

బూర్జువా ఉద్యమం మరల్చలేక పోయినది.

సంస్కరింపబడిన పార్లమెంట్ చేసిన ప్రయత్నాలు

1833లో ముఖ్యంగా రెండు చర్యల ద్వారా వ్యక్తం అయినాయి.

ఒకటి బ్రిటీష్ సామ్రాజ్యం అంతటా నీగ్రో

బానిసత్వాన్ని రద్దు చేయటం. తద్వారంగా ప్రైవేటు

ఆస్తి కోల్పోయిన వారికి ప్రభుత్వ ఖజానా నుండి

నష్టపరిహారం చెల్లించబడింది. రెండవది

నిర్దిష్టమైన భక్తిని, ఉదారవాద విజ్ఞానాన్ని సమాజంలో

వ్యాపింపచేయటానికి ప్రైవేటు (చర్చి) పాఠశాలలకు

ప్రభుత్వ ఖజానా నుండి ధన సహాయాన్ని అందజేయటం.

వీటిలో ముఖ్యంగా 1830, 1840 దశకాలలో

~~మాన~~ మానవత్వంతో కూడిన చట్టాలను చేస్తూ

స్థిరమైన ప్రగతిని సాధించేందుకు కృషి

జరిగింది. వీటిలో పీనల్ చట్టాన్ని సంస్కరించటం,

క్రూరమైన శిక్షలను రద్దు చేయటం, ఋణ బాధితుల పట్ల

కొంత దయతో కూడిన చర్యలు తీసుకోవటం,

ప్రజా ఆరోగ్యమునకు గవర్నమెంట్ బోర్డుల ఏర్పాటుచేయటం, సివిల్ సర్వీస్‌ను మెరుగుపరచటం మొదలైన వాటిని పేర్కొనవచ్చు.

1834లో చేయబడిన ప్రముఖంగా పేర్కొనదగిన పేద చట్టం (poor law) కి ఆర్థిక పరమైన అంశాల ప్రోద్బలంతో మాల్థస్ కారణాలు. ఇంగ్లాండులో పేదరికమును సంపూర్ణంగా నిర్మూలించ దానికి కావలసినంత బల చట్టమును ఇది సమర్థించినది. పేదవారికి పునరావాసము కల్పించే బాధ్యతలు స్థానిక అధికారులనుండి ఒక జాతీయ కమీషనుకు బదిలీ చేయబడ్డాయి. స్థానిక అధికారులు మరీ ఉదారంగా వ్యవహరించి ప్రజాధనాన్ని దుర్వి-నియోగం చేస్తుండటంవల్ల, కొత్తగా పటిష్ఠంగా వ్యవహరించే జాతీయ కమీషనుకు ఈ బాధ్యతలను అప్పగించటం జరిగింది.

Free Traders — Repeal of Corn Laws or Free Traders

జ: (*) బ్రిటనులో మధ్యతరగతి వర్గం ఆర్థిక ఉద్దేశములకు/లక్ష్యాన్ని వర్తకము మీద ఉన్న ఆంక్షలను రద్దుచేయాలని, ముఖ్యంగా "కార్న్ చట్టాలను" రద్దు చేయాలని ఉద్యమం ప్రారంభించింది. ధాన్యాల సుంకాలను గనుక రద్దు చేసినట్లయితే, ఉత్పత్తిదారులు పత్తి వంటి ముడిసరుకులను చౌకగా సేకరించి, తమ సరుకుల ఉత్పత్తులను ఎక్కువ లాభాలకు అమ్మే అవకాశం కలుగుతుంది. ధాన్యాల మీద ఉన్న దిగుమతి సుంకాలను గనుక రద్దుచేసినట్లయితే, చౌకగా లభించే ఆహారధాన్యాలు/ఆహార పదార్థాల స్వేచ్ఛా దిగుమతుల వల్ల బ్రిటనులో జీవన వ్యయం తగ్గుతుందని, ఆ కారణంగా ఉత్పత్తిదారులు తమ కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ, అధిక లాభాలు ఆర్జించవచ్చు. 1820 ప్రాంతంలోని లండన్‌లోని ప్రముఖ వర్తకులు, దీర్ఘకాలంగా ఉన్న దిగుమతి సుంకాల విధింపు స్థానంలో పూర్తిగా స్వేచ్ఛా వర్తక విధాన స్థాపన చేయాలని పార్లమెంటుకు పిటిషన్ సమర్పించారు. 1832 సంస్కరణ చట్టం ఆమోదం పొందటంతో [illegible] ప్రభుత్వము ధాన్యాల సుంకాలను తగ్గిస్తూ చట్టాలను ప్రవేశపెట్టగా

అమలు జరిపింది. అయితే ఇంగ్లీషు భూస్వాములు, ఉత్పత్తిదారులు కొన్ని దిగుమతి సరుకుల మీద సుంకాలను తగ్గించడానికి, పరిశ్రమల ప్రభావం వల్ల అవసరమైతే విదేశీ వాణిజ్యం మీద సుంకాలు తగ్గించడానికి సుముఖత వ్యక్త-పరిచారు కాని, "కార్న్ చట్టాలలో" తీవ్ర మార్పులు చేయడానికి వ్యతిరేకంగా ఉన్నారు. టోరీ పార్టీ (కన్సర్వేటివ్ పార్టీ) లో మెజారిటీ భూస్వాములే. లిబరల్ పార్టీలో ఉన్న వారి సభ్యులు కూడా భూస్వాముల వలె తమ స్వంత ~~ఆర్థిక లాభాలను~~ ఆర్థిక ప్రయోజనాలను అంతిమ ధ్యేయంగా కాని స్వేచ్ఛా వర్తక సిద్ధాంతాలను పూర్తిగా పట్టించుకోనేలేదు. — continued in next page

---

(*) 1776 లో ఆడం స్మిత్ ప్రచురించిన "The wealth of Nations" పుస్తకము ప్రచురించిన నాటి నుండి స్వేచ్ఛా వర్తక వాదులు బ్రిటన్ లో తమ గళం విప్పారు. అంతర్జాతీయ వర్తకం అంటే ఒక దేశం తన సరుకులను ఇతర దేశాలు ఉత్పత్తి చేసిన సరుకులతో మార్పిడి చేసుకోవటమే. బ్రిటన్ లోకి విదేశీ వస్తువులు రాకుండా నిషేధించి ఉంచితే, బ్రిటిష్ సరుకులు బయటకు పోయేందుకు అడ్డంగా నిలుస్తాయని స్వేచ్ఛా వర్తకవాదులు వాదించారు.

1838లో మాన్చెస్టర్‌లో వ్యాపారులు "కార్న్ చట్ట - వ్యతిరేక లీగ్" ను ఏర్పాటు చేశారు. వర్తకం అభివృద్ధి చెందటానికి కార్న్ చట్టాలు అవరోధాలుగా ఉన్నాయని ఉత్పత్తిదారులు గ్రహించటం - రద్దు చేయడం, కార్న్ చట్టాల వల్లనే ఆహార పదార్థాల ధరలు పెరుగుతున్నాయని ప్రజలను నమ్మచెప్పడం, ఈ చట్టాల వల్ల వ్యవసాయదారుల కార్న్‌కు స్థిరమైన రేటును పొందలేకపోతున్నారని వ్యవసాయదారులను ఒప్పించడం ఈ లీగ్ ఉద్దేశము. రిచర్డ్ కోబ్డెన్ (Richard Cobden) యొక్క మేధావితనాన్ని, జాన్ బ్రైట్ యొక్క వాక్చాతుర్యాన్ని, ఉత్సాహవంతులైన ఇతర పారిశ్రామికవేత్తల ఆర్థిక సహాయాన్ని ఆసరా చేసుకొని కార్న్ చట్ట వ్యతిరేక లీగ్ దేశం అంతటా, కార్న్ చట్టాలు రద్దు చేయాలని, తీవ్రమైన ప్రచారాన్ని చేపట్టింది. అన్ని నగరాలలో ప్రజా సమావేశాలు ఏర్పాటు చేయబడ్డాయి. భారీ ఎత్తున కరపత్రాలు పంచిపెట్టబడ్డాయి. మహజర్లు వ్రాయబడి, పార్లమెంటుకు సమర్పించబడ్డాయి.

శ్రీ టైమ్స్ పత్రిక ప్రత్యేకంగా సహకరించింది.

1845లో ఇంగ్లండ్‌లో అతివృష్టి మూలంగా పంటలు నాశనం అయింది. ఐర్లాండ్‌లో ఒక తెగులు వల్ల బంగాళాదుంప పంట నాశనం అయింది. వీరి రైతులు కరువు కాటకాల వల్ల లక్షలాది సంఖ్యలో మరణించారు. (శ్రామికులు మార్కెట్లో జీవించే ఇంగ్లీషు వారి) జీవనాధార సరుకుల అధిక ధరలు చెల్లించవలసిన స్థితి ఏర్పడింది. కార్న్ చట్టం - వ్యతిరేక లీగ్ యొక్క ఆందోళనలో ఈ పరిణామం వెలుగెత్తి చూపారు. ఈ క్రమంలో "పీపుల్స్ చార్టర్" యొక్క రాజకీయ ఉద్యమ నినాదాలు కొట్టుకుపోయాయని చెప్పవచ్చు. చాలామంది పార్లమెంట్ సభ్యులు కూడా కార్న్ చట్టం వ్యతిరేక లీగ్ పట్ల శ్రద్ధ చూపారు కాని "పీపుల్స్ చార్టర్"ను పెడచెవిని పెట్టారు.

1841 నుండి హౌస్ ఆఫ్ కామన్స్‌లో కన్సర్వేటివ్స్ కి మెజారిటీ ఉండేది. వారి నాయకుడు "సర రాబర్ట్ పీల్" వరుసగా ప్రధానమంత్రిగా కొనసాగారు. ఇతడు భూస్వామి కాదని, ఉత్పత్తిదారుడు అనేది గమనార్హం. 1846లో టోరీ పార్టీలో మెజారిటీ వారు వ్యతిరేకిస్తున్నా,

లిబరల్స్ అయితే ఉద్యమ ధ్రువంపైన పెద్దలో పార్లమెంటులో కార్న్ చట్టాలు ఎత్తివేసేందుకు ధనస్వామ్య స్వేచ్ఛా వర్తకాన్ని సమర్థించటంలో ఉద్దేశించిన బిల్లు పాస్ అవటంలో తోడ్పడారు.

కార్న్ చట్ట వ్యతిరేక లీగ్ తన ఉద్యమంలో విజయం సాధించింది. లీగ్ నాయకుడైన రిచర్డ్ కాబ్డెన్‌కు సహచర-ఉద్యమకారులు £ 80,000 నగదును కృతజ్ఞతలతో బహూకరించారు. అయితే పీల్ కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వాన్ని, ప్రధాన మంత్రి పదవిని కోల్పోవలసి వచ్చింది. కన్సర్వేటివ్స్, రెండు గ్రూపులుగా చీలిపోయారు. వ్యవసాయ తరగతి వర్గం మెజారిటీ కాగా, పారిశ్రామిక పెట్టుబడి వర్గం మైనారిటీలో ఉంది. ఈ మైనారిటీ వర్గాన్ని పీలైట్స్ (peelites) అనేవారు.

లిబరల్స్ అధికారంలోకి వచ్చారు. పారిశ్రామిక స్వేచ్ఛను అంగీకరించే విధానాలను తృప్తిపరిచారు. 1849లో నావిగేషన్ చట్టాలు ఎత్తివేయబడినాయి.

ఫ్రెంచి విప్లవం Chapter-14

Q1: ఫ్రెంచి విప్లవ కారణాలు ఏవి?

జ: చూ.పే. 196 కృష్ణారెడ్డి ఆ.ప్ర.చ.

Q2: ఫ్రెంచి విప్లవ ఫలితాలు ఏవి?

జ: చూ.పే. 198 కృష్ణారెడ్డి ఆ.ప్ర.చ.

Q3: ఫ్రాన్స్ లో 1789లో విప్లవం మొదలు కావడానికి కారణాలు ఏవి?

జ: చూ.పే. 200 కృష్ణారెడ్డి ఆ.ప్ర.చ.

Q4: Napoleon the child of the French Revolution.

జ: చూ.పే. 153 of V.D. Mahajan

Q. "The Napoleonic Empire was doomed because of its inherent and self-defeating contradictions" Elucidate.

A: నెపోలియన్ సామ్రాజ్యం అంతర్గత స్వీయ పరాజయం చెందే వైరుధ్యాలతో కూడుకుంది. అది బలప్రయోగం మీద ఆధారపడినది కనుక బలప్రయోగం వల్లనే నిర్వహించబడి ఉంటుంది. కాని నెపోలియన్ సామ్రాజ్యం సామంత రాజ్యాలపై ఆధారపడినది కనుక స్థానిక ప్రజల వల్ల వారు ఎక్కువ విశ్వాసపాత్రులుగా ఉండలేదు. విప్లవ సైన్యాలు సమానత్వ సూత్రాలను యూరప్ దేశాల్లో విమోచనకర్త (liberator)గా ఆహ్వానించ గౌరవించారు. కాని చక్రవర్తియైన నెపోలియన్ వల్ల ఆ అభిమానం నశించింది. నెపోలియన్ కూడా చాలా నిరంకుశంగా వ్యవహరించాడు. తనకు సైన్యాలు సరఫరా చేయాలని. ఫ్రెంచ్ సైన్యాన్ని పోషించాలని జయించిన రాజ్యాలను నిర్బంధించాడు. స్థానిక

నిరంతర కల్పన్ని ప్రతిఘటించడానికి నిజ్మతెన్ని
ప్రజలు వాదిని నిరంతర కల్పన్ని సహించవలెను
కదా! అందువల్ల వారు ఆ నిద్రావలయాన్నుండి
వ్యతిరేకమైనట్లు వంటి అనేక పనులని గతించారు.
అరుదు అనేక దేశాలను పాలించే రాజ్యాలుగా
మార్చారు. చివరకు బల ప్రయోగాన్ని ప్రదర్శించారు.
ఓడిపోయిన రాజ్యాలను తమ రాజ్యపాలనపై
అటువంటి మార్పు లేదు. పాత దేశాల సింహాసనాల్లోని
తన బంధువులను ప్రతిష్ఠించారు. ఆ దేశస్థులను
వ్యక్తిగతంగా గాని, పాలనా వ్యవహారాలలో గాని స్వేచ్ఛ
లేకుండా చేశారు. తనకు సైన్యాలు
సరఫరా చేయవలెను, ఫ్రెంచ్ సైన్యాలను పోషించ-
వలెను, జయించిన రాజ్యాలను నిర్బంధించారు.
అలాగే పన్నులు, బలవంతంగా సైన్యశిబిరాలకి ఇవ్వడం
చేయించడం, యుద్ధాలు యుద్ధాంతర సంబంధించిన
వ్యవహారాలలో వారి ఇష్టానికి వదిలారు. ఫ్రెంచ్
పాలన అంతే స్వేచ్ఛ వంటి ఆచారాలను
అందించినా, రానురాను జనం ఆ ప్రభుత్వ
బానిసలుగా తలిచారు, ఫ్రెంచ్ ప్రభుత్వ (5)
పాలన క్రింద ఉన్నామని వాస్తవాన్ని గ్రహించారు.
నిరంతర కల్పన్ని ప్రతిఘటించడాన్ని నిజ్మతెన్ని

ప్రజలు వీరిని నిరంకుశత్వాన్ని సహించలేకపోయారు!
నెపోలియన్ చర్యలన్నీ ఆయా దేశాల ప్రజల
ఆర్థిక సారాన్ని దోచుకోవడంతో వారు వీరి
పాలనను ద్వేషించసాగారు. ఈ విధంగా ఫ్రెంచి
నిరంకుశ పాలన ఆక్రమించిన రాజ్యాలలో
దేశభక్తి (6) భావనా భావాలను ప్రేరేపించింది. ఈ విధంగా
ఆ రాజ్యాల ప్రజలు నెపోలియన్‌కు వ్యతిరేకంగా
ఉద్యమించి ఫ్రెంచి పాలనకు చరమగీతం
పాడారు.

నెపోలియన్ చేసిన గొప్ప యుద్ధాల ద్వారా
లోను కావించిన రాజ్య ప్రజలలో అంతవరకు
నిద్రాణమై ఉన్న (7) జాతీయవాద భావాన్ని
రగుల్కొలిపాడు. మొదటిసారిగా నెపోలియన్
ఇటలీ ప్రభుత్వాలను ఓడించి, వాటిని
విలీనం చేసి ఇటలీ సంయుక్త ఒకే రాజ్యంగా
చేసాడు. ఇది ఇటాలియన్లలో జాతీయ భావం
పెరగడానికి దోహదం చేసింది. అట్లే 1792
సంవత్సరం నాటికి జర్మని భూభాగంలో 360
రాజ్యాలు ఉన్నవి. నెపోలియన్ ఆధిపత్యం క్రింద
మొత్తం జర్మన్ రాజ్యాలు 39 రాజ్యాలుగా కుదించ-
-బడినవి. ఈ రాజ్యాలలో నెపోలియన్ అనేక

ఉదారవాద ప్రజాస్వామ్య సంస్థలను ప్రవేశపెట్టాడు.
ఒక పాలనా విధానాన్ని అమలు జరిపాడు. దానిలో
జర్మన్ ప్రజలు విశ్వాసము చూపలేకపోయారు. వారిలో
జాతీయభావం అంకురించింది. అయితే ఇంగ్లాండుపై
సాధారణంగా చేసిన దాడులన్ని విఫలమై
(8) బ్యూరోక్రసీ విధానములను అమలు చేయుటలో
నిరంకుశ నియంతృత్వ విధానం నిర్వహించటం
వర్తక వాణిజ్యాలు దెబ్బతిని నిత్యావసర సరుకుల
ధరలు బాగా పెరిగిపోయాయి. ప్రజలు వారి
అవసరాలకు సరిపోకపోవడంతో నిరుద్యోగాన్ని ఎదుర్కొని
బాగా అవస్థలు పడ్డారు. ఈ బ్యూరోక్రసీ
విధానాన్ని అమలు పరుస్తూ అమలు పరుచుటలో
అందుకు వ్యతిరేకమైన ఖండాంతర విధానాన్ని
అనుసరించాడు. దీంతో అతనికి ప్రజల్లో
వ్యతిరేకతలు పెరిగిపోయాయి. పోర్చుగల్ పై
అతని దండయాత్ర, స్పెయిన్ రాజకీయాన్ని
కుతంత్రంతో లాగివేసుకోవడం, పోప్ ను
సామంతుడిగా అతనిని నిర్బంధించటం,
7 రష్యా పైన దండయాత్రలో ఓటమి మొదలైనవి
ఈ బ్యూరోక్రసీ విధానాన్ని అమలు చేయాలని
చక్రవర్తి జరిగాయి. స్పెయిన్ సింహాసనంపై

అలాగే చిన్న ప్రజాస్వామ్య వ్యవస్థలో, ఆ దేశ
ప్రజల్లో జాతీయతా భావం పెల్లుబికింది.
దీని ఫలితంగా యూరోప్ దేశాలలోనూ దేశభక్తిలో
కూడిన జాతీయ భావం రగులుకున్నది. స్పెయిన్,
ప్రష్యా, రష్యాలలో అలాగే ఇతర దేశాల్లో
జాతీయ భావ స్ఫూర్తి ~~అలాగే~~ నెపోలియన్
సామ్రాజ్యానికి ప్రమాదాలను తెచ్చింది.
హాలెండ్ ఆక్రమణ ద్వీపకల్ప యుద్ధానికి
దారితీసింది. నెపోలియన్ లోని పోరాట
బలహీనతలకు ద్వీపకల్ప యుద్ధం ఉదాహరణ.
అవకాశం కల్పించింది. ఫ్రెంచ్ సైనిక
సహాయంతో ద్వీపకల్ప వాసులు నెపోలియన్‌తో
ఎదురొడ్డి యుద్ధం చేయడానికి ఉద్యమం
లేపారు. ఈ జాతీయ పోరాటం నెపోలియన్‌కు
"వ్రణంగా" తయారై అలాగే నిలువునా కూలదోసింది. *

నెపోలియన్ సామ్రాజ్య వ్యవస్థ
~~పతనానికి~~ ~~[illegible]~~ నెపోలియన్ (9) రష్యాలో
ఓడిపోయిన సమయంలో ~~[illegible]~~ పతనం
ఆరంభమైనది. ఈ సమస్య అప్పటికే పెద్దదిగా
నెపోలియన్ సామ్రాజ్య పతనానికి కారణమైంది.
ఫ్రెంచి విప్లవ కాలం "స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం"

* స్పెయిన్ రాజుల [illegible] నెపోలియన్‌కు వ్యతిరేకంగా [illegible]

[illegible] ఫ్రాన్స్ [illegible]

నెపోలియన్ సామ్రాజ్యం పతనం (10) సైన్యంపై
ఆధారపడి వుంది. కాని రష్యా దండయాత్రలో
దురదృష్టవశాత్తు ఆ సైన్యం యావత్తూ నశించింది.
ఏ సైన్యం వల్లనైతే నెపోలియన్ అధికారానికి
(నాశనం (పతనం))
వచ్చాడో, ఆ సైన్యం కోల్పోవడంలో
అంతటి పతనమయ్యాడు. రష్యాలో ఓటమి [illegible]
ఇతర రాజ్యాలను అతనికి వ్యతిరేకంగా సైన్యం
పంపడానికి ప్రోత్సహించి అతడి పతనానికి
దారితీసింది.

నెపోలియన్ సామ్రాజ్యం నిరంకుశ (11)
సామ్రాజ్యంలా ఒకే వ్యక్తి (నెపోలియన్)పై
ఆధారపడింది. కాని ఎంతటి సమర్థుడైనా
ఒకే వ్యక్తి మహా సామ్రాజ్య భారం వహించడం
కష్టం. వయస్సు మళ్ళుతున్న కొద్దీ నెపోలియన్
శక్తి సామర్థ్యాలు క్షీణించడంతో యుద్ధ
వ్యూహాలలో, పరిపాలనలో పట్టు తప్పింది. [1]
[illegible] పరిస్థితులలో నెపోలియన్ లేని [illegible]
[illegible] అనుమానంతో [2] సమర్థులైన వారందరినీ
దూరం చేసుకున్నాడు. దీని వల్ల అతనికి లభించవలసిన
సహాయ సంపత్తులు క్షీణించిపోగా, అతనికి

ఆ ప్రకారం ³ సెయింట్ హెలీనా, ఎల్బా ద్వీపాలలో
చేర ద్రోహం చేసినారు. ముఖ్యంగా
నెపోలియన్ సన్నిహితుడైన బెర్నడోట్
ఆ ప్రకారం స్వీడన్ ... లో చేరినాడు.
నెపోలియన్ బంధుప్రీతితో తన కుటుంబ
సభ్యులను తన బంధువులను రాజులుగా
నియమించాడు. వారు అసమర్థులు. కాగా
వారు నెపోలియన్‌కి చేటు చేసినారు.
ఆ బంధువులు రాజులుగా ఉన్న దేశాలలో
ప్రజలు ... తిరుగుబాటు చేసిరి. ఒకే వ్యక్తి పై
ఆధారపడ్డ మహా సామ్రాజ్యము ఎలాగైనా, స్వయం
ఆ వ్యక్తి జీవించి ఉన్నా, అదృష్టవంతుడైనా
ఆధారపడి ఉంటుంది. అందువల్లనే
నెపోలియన్ పతనంతో అతని సామ్రాజ్యము
కూడ పేకమేడల వలె కూలిపోయినది.

బ్రిటన్ ప్రజాస్వామ్య రాజకీయాలు
(1815-50)

• 1815 వాటర్లూ యుద్ధంలో ఇంగ్లాండు విజయం

↓

టోరీ ప్రభుత్వ స్థాపన - ప్రాబల్యం మరో 15 ఏళ్ళ వరకు

↓

కన్సర్వేటివ్ భావాల కొనసాగింపు

↓

- రాడికల్స్ తిరుగుబాట్లు (గాడ్విన్, పెయిన్, బెంథామ్)
- కేథలిక్కులు, ప్రొటెస్టెంటు వ్యతిరేకుల తిరుగుబాట్లు
- మధ్యతరగతి ఉద్యమ దారులు
- పట్టణ కార్మికులు

↓

టోరీ ప్రభుత్వం తీవ్ర చర్యలతో అణచివేత
(1819 లో ఆరు చట్టాల ద్వారా)

↓

1820 ఉదార వాద సంస్కరణలు బలం పుంజుకున్నాయి.

↓

టోరీల్లో యువతరం కొన్ని సంస్కరణలు చేసింది

- 1829 లో కేథలిక్కులపై నిషేధాలు తొలగించారు.
- సుంకాలు తగ్గించడం
- లాటిన్ అమెరికా విప్లవ ప్రభుత్వాల్ని గుర్తించడం
- మెటర్నిక్ ఐ.రా.వ్య. కి సహకారాన్ని నిరాకరించడం.

↓

1830 జూలై పారిస్ లో జూలై విప్లవం
డ్యూక్ రాజీనామా ఎరల్ గ్రే ప్రధానమంత్రిగా

↓

1832 సంస్కరణ చట్టం.
(1835 మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం.)

↓

1832 తర్వాత జరిగిన ఎన్నికలు <
విగ్స్ → లిబరల్స్
టోరీలు → కన్సర్వేటివ్స్

↓

విక్టోరియన్ రాజ్

↓

1838 పీపుల్స్ చార్టర్

↓

పార్లమెంట్ లో తిరస్కరణ ఉద్యమకారుల నిర్బంధం
చార్టిస్టుల ఆందోళనకై నిర్ణయం

↓

చార్టిస్టు నాయకుల్లో విభేదాలు

↓

1848 మాంచెస్టర్ పిటిషన్

↓

ఫ్రాన్స్ ఆందోళన శక్తులు

↓

బ్రిటిష్ కార్మికులు స్వేచ్ఛా వర్తకం, ట్రేడ్ యూనియన్ల పై దృష్టి

"Corporate State" was Mussolini's answer to the Socio-political problems of Italy Elucidate.

20 వ శతాబ్దపు తొలి దశకాలలో ప్రపంచం లో తలెత్తిన వైషమ్యాలలో వర్గపోరాటాలు ముఖ్యమైనది. ఇటలీ లో నెలకొనియున్న ఆర్థిక దుస్థితి ని ఆసరాగా చేసుకొని సోషలిస్టులు, కమ్యూనిస్టులు దేశవ్యాప్తంగా కార్మికులను, వ్యవసాయ కూలీలను సమ్మెలకు దిగుటకు ప్రోత్సహించారు. దేశంలోని శాంతి భద్రతలు నెలకొల్పుటకు, బోల్షివిక్ ల వినాశకర ప్రభావముల నుండి ఇటాలియన్ వ్యవస్థలను పరిరక్షించుటకు ప్రేరణగా జనించిన ఫాసిజం నేత ముస్సోలినీ యజమానులు, కార్మికులు ఉత్పాదకత అనేది సామాజిక చర్యలో భాగస్వాములుగా కొనసాగవలెనని సామాజిక రాజకీయ సిద్ధాంతాన్ని 'కార్పొరేట్ రాజ్య' విధానం ద్వారా అమలు లోకి తెచ్చాడు.

ఇటలీ లో ముస్సోలినీ అతని ఫాసిస్టు అనుచరులు సిండికేట్ సంస్కరణల ద్వారా శ్రామిక వర్గాల మద్దతు కూడగట్టుకోగలిగారు. ఇంతవరకు ప్రపంచం ఉన్న "ఉదార రాజ్యం" స్థానే "కార్పొరేట్ రాజ్యం" ను స్థాపించదలిచారు. వ్యక్తిగతవాదం ను తెగనాడి పెట్టుబడిదారు-లకు - శ్రామికుల మధ్యనున్న విరోధ భావముల

తగ్గించ దలచారు. ఈ ఆలోచనలను దృష్టిలో ఉంచుకొని 1926 లో చేసిన చట్టం ద్వారా ఫాసిస్టేతర ట్రేడ్ యూనియన్లను రద్దు చేశారు. సమ్మెలు, లాకౌట్లను నిషేధించారు. 13 సిండికేట్లకు చట్టబద్ధత కల్పించబడినది.

<u>సిండికేట్లు</u>

ఆర్థికపరంగా ఒకే విధమైన ఆసక్తి గల వ్యక్తులు వృత్తి పరంగా ఏర్పాటు చేసే యూనియన్లే సిండికేట్లు. ఒక్కొక్క రకమైన పరిశ్రమకు చెందిన యజమానులు గ్రూపుగా కలిసి ఒక స్థానిక సిండికేట్ ను ఏర్పాటు చేస్తారు. అట్లే ఒక్కొక్క రకమైన పరిశ్రమలో పనిచేయు కార్మికులు గ్రూపుగా కలిసి ఒక స్థానిక సిండికేట్ ను ఏర్పాటు చేస్తారు. యజమానుల, కార్మికుల సిండికేట్లు ఎప్పుడూ వేరు వేరు గానే ఉంటాయి. వారు వీరు కలిసి ఏర్పడే సిండికేట్ ఉండదు. ఈ సిండికేట్లు చట్టపరమైన గుర్తింపు పొందవలసి ఉంటుంది. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క కేటగిరీ క్రింద ఒక సిండికేట్ ను మాత్రమే అనుమతిస్తారు. సిండికేట్ లోని సభ్యుల ఆర్థిక ప్రగతి, సాంకేతిక పరమైన కృషిని అందుబాటు లోకి తీసుకు రావటం వారి మరల నైతిక విద్యా విషయాల్లో

సమర్థమైన శాస్త్ర నిర్వహణాపద్ధతుల్ని బలపడడం 45
ముఖ్యోద్దేశం.

ఈ సిండికేటులపై ప్రభుత్వం యొక్క నియంత్రణ బాగా ఉండేది. సిండికేటు లు ఇచ్చిన సర్టిఫికెట్లను ప్రభుత్వం రద్దు పరచవచ్చు.

లేబర్ కోర్టులలో ఉన్న వివాదాలలో తమ సభ్యుల ప్రయోజనాలను ఈ సిండికేట్లు పరిరక్షించాలి. తమ పరిధిలో సామూహిక శ్రామిక కాంట్రాక్టులు కుదర్చటం వీటి బాధ్యత. ఈ కాంట్రాక్టులు పని వేళలు, పని గంటలు, సంవత్సరానికి వేతనంతో కూడిన సెలవులు, క్రమశిక్షణ నిబంధనలు, అనారోగ్యానికి గురైన పనివారలకు ట్రీట్‌మెంట్ ఇప్పించటం వంటి అంశాలకు సంబంధించి ఉంటాయి.

వీటిలో ఆరు యజమానుల కు చెందినవి, ఆరు ఉద్యోగులకు చెందినవి మిగిలిన ఒకటి వృత్తి పనివారలకు (Professionals) చెందినది. శ్రామిక తగాదాలు పరిష్కరించటానికి ఈ 13 సిండికేట్లు కాకుండా అధికారం లో ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయబడ్డాయి.

1927 లో చేసిన 'శ్రామిక శాసనం' ప్రైవేటు ప్రయోజనాలను ప్రోత్సహిస్తూ ప్రైవేటు ఆస్తికి గ్యారంటీని కల్పించింది. వారం లో ఆరు రోజులకు మించి రోజుకు 8 గంటలు మించి తమ పనివారలతో యజమానులు పని చేయించరాదని ఈ శాసనం నిషేధించింది. మాలటువ్ లో పనిచేయరాదని గాని అవకాశం గాని

స్త్రీలను ఈ పనుల నుంచి తొలగించరాదు. నిరుద్యోగం, వృద్ధాప్యం, ప్రమాదాలు, అనారోగ్యం మొ|| వాటికి తగిన పరిహారాలను యజమానులు చెల్లించే సౌకర్యం కల్పించవలెను. ఉద్యోగ భద్రత కూడా కల్పించబడెను.

1928 లో చేయబడిన ఎలక్టోరల్ చట్టం ఈ 13 సిండికేట్లకు రాజకీయ విధానము ఏర్పరిచింది. ఒక్కొక్క సిండికేట్ పార్లమెంటుకి కాండిడేట్లను నామినేట్ చేస్తే ఫాసిస్టు పార్టీ గ్రాండ్ కౌన్సిల్ సాధారణ ఎన్నికల ముందు 6 వందల లిస్టు సవరిస్తుంది. ఇట్లు సవరించిన జాబితాను సాధారణ ఎన్నికల్లో ఆమోదించటమో తిరస్కరించటమో ఓటర్లు నిర్ణయిస్తారు. అది రెఫరెండమే కాని ఎన్నిక కాదు. ఓటర్లు కేవలం అవును లేదా కాదు అని గుర్తు పెడతారు. 'మెజారిటీ పాలన' అను పునాది కలిగిన ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థను కాదని సామర్థ్య పాలన అను పునాది కలిగిన రాజకీయ వ్యవస్థను ఈ విధానం సూచిస్తుంది. ఇది భౌగోళిక ప్రాతినిధ్యం ను కలిగి ఉండక వృత్తిపరమైన ప్రాతినిధ్యం ను కలిగి ఉంది.

1930 లో ఈ 13 సిండికేట్లు సంస్కరణలకు గురిచేయబడి కార్పొరేషన్లుగా సాధారణ ఫాసిస్టు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీ క్రింద సమన్వయం చేయబడినాయి.

కార్పొరేషన్లు

ఇంతవరకు యజమానులు, కార్మికులు విడివిడిగా వ్యవస్థలలో ప్రాతినిధ్యం కలిగి ఉంటే ఈ కార్పొరేషన్ల లో ఉమ్మడి ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండి సమాన స్థాయిలో సహకరించుకునేట్లు అవకాశం కల్పించబడింది. ఒక రకమైన ట్రేడ్ కు సంబంధించిన యాజమాన్య ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులు సమాన సంఖ్యలో ఒక్కొక్క కార్పొరేషన్ లో సభ్యులుగా ఉంటారు. వీరితో బాటు ముగ్గురు సాంకేతిక నిపుణులు, ఫాసిస్టు పార్టీ సభ్యులు ఉంటారు. ఒక్కొక్క కార్పొరేషన్ గవర్నమెంట్ చే నామినేట్ చేయబడిన అధ్యక్షుని అధ్యక్షతన పని చేస్తుంది. 1934 నాటికల్లా వివిధ రకముల ట్రేడులకు 22 కార్పొరేషన్లు ఏర్పడినాయి.

ప్రైవేటు యాజమాన్యాలు కేవలం తమ లాభాల కోసం మాత్రమే చూడకుండా, కార్మికుల సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకునేట్లు చేయటమే ఈ కార్పొరేషన్ల ముఖ్యవిధి. యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడే పెద్ద, పెద్ద తగాదాలను ఇవి పరిష్కరిస్తాయి. కార్మికుల జీతభత్యాలను క్రమబద్ధీకరించడం, కార్మికులు పనిచేసే పరిస్థితులను, ఎంప్లాయిమెంట్ బ్యూరోలను పర్యవేక్షించడం, విద్యను ప్రోత్సహించేట్లు, పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వానికి సలహాలివ్వడం ఈ కార్పొరేషన్లు చేస్తాయి.

రాజకీయ పరంగా ప్రాముఖ్యత గల సమస్యలన్నిటి

అంశాలపై ఫాసిస్ట్ గ్రాండ్ కౌన్సిల్ ను సంప్రదించవలసి ఉంటుంది.

ఈ కార్పొరేషన్లు దేశ ఆర్థిక రంగం యొక్క అన్ని శాఖలను స్వీకరించటం ఇందలి విశేషం.

ఈ విధంగా ముస్సోలినీ కార్మికులను నియంత్రించి దేశంలో ఉత్పాదకాలన్ను ఆర్థిక రంగానికి దిశానిర్దేశం చేయ గలిగాడు.

ఈ కార్పొరేషన్లు ఫాసిస్ట్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీ క్రింద సమర్పించబడినాయి. ఈ కాన్ఫెడరేషన్ కు "స్టేట్ మినిస్టర్ ఆఫ్ కార్పొరేషన్స్" నేతృత్వం వహిస్తాడు. ఈ మంత్రి అధికారం పొందనిదే ఏ నిర్ణయాలకు విలువ ఉండదు.

వివిధ కార్పొరేషన్ల ఏర్పాటులో 1934 లో నేషనల్ కౌన్సిల్ ఏర్పాటుచేయబడింది. అది ఆర్థిక, సామాజిక చట్టాలపై పార్లమెంట్ కు సలహాల నిస్తుంది. అయితే దేశం లో చట్టాలు చేసే అంగమైన పార్లమెంటు ను నీరుగార్చే ఉద్దేశం లేకపోలేదు.

ముస్సోలినీ పాలన లోని దశాబ్దంలో ప్రగతి చెప్పుకోదగ్గట్లే జరిగింది. -----

పాలనా యంత్రాంగాల సామర్థ్యం పెరిగింది.
పరిశ్రమల రంగం పుంజుకుంది. 1930 నాటికి ఇనుము, ఉక్కు ఉత్పాదనల రెట్టింపయ్యింది. సిమెంటు నూలు ఉత్పత్తి పదింతలు పెరిగింది. 1937 నాటికి జలవిద్యుచ్ఛక్తి రెట్టింపయింది. స్వీడను సమృద్ధికి గోధుమ ఉత్పత్తిలో చేసిన కృషి కారణంగా 1935 నాటికి గోధుమ దిగుమతులు 75% తగ్గినవి. చిత్తడి నేలలను బంజరు భూములను సాగులోనికి తెచ్చి వ్యవసాయాభివృద్ధి సాధించబడింది. పర్వత ప్రాంతాలలో అడవుల పెంపకం చేపట్టబడింది. గణనీయమైన ప్రజా పనులు చేపట్టబడి నిరుద్యోగ సమస్య చాలా వరకు పరిష్కరించబడినది. రోడ్డు వేయుట, బ్రిడ్జిల నిర్మాణం, కాలువల నిర్మాణం, రైలు మార్గాలు, రైల్వే స్టేషన్ల నిర్మాణం, క్రీడా స్టేడియంలు, పాఠశాల భవనాల నిర్మాణం; పట్టణాలలో కొత్త కాలనీల నిర్మాణం, పట్టణ రైల్వేలైన్ల విద్యుదీకరణ, ప్రాచీన ప్రభుత్వ భవనాలను బాగు చేయడం మొదలైనవి ముస్సోలినీ చేపట్టిన ప్రజా పనులు. విద్యుత్ పరిశ్రమల వల్ల నిరుద్యోగులు 20% తగ్గెను.

ముస్సోలినీ ఈ విధంగా కార్పొరేట్ రాజ్య విధానం ద్వారా దేశ సాంఘిక - రాజకీయ సమస్యలను ఎదుర్కొని ఆర్థికాభివృద్ధిని సాధించాడని చెప్పవచ్చు.

China Revolution

1945 చివరినాటికి జపానీయుల నుండి విముక్తమైన కొమింటాంగ్ చైనా భూభాగం లో విస్తృత భాగం పై నియంత్రణ పొంది నగరాలు, రైల్వే కేంద్రాలను, పాటు సమాచార యంత్రాంగాల ఆధారంలోను కమ్యూనిస్టుల కంటే బాగా ముందంజలో ఉంది. అయితే చైనా సమాజం లోని పలుకుబడి గల వర్గాల అండ దానికి ఉంది. కాని చైనా సామాన్య ప్రజలలో గణనీయమైన అండ చైనా కమ్యూనిస్టు పార్టీకి ఉందని అంతర్జాతీయ సమాజం ఇంకా గుర్తించవలసి ఉంది.

విముక్త ప్రాంతాలలోని ప్రజలు కొమింటాంగ్, కమ్యూనిస్టుల పాలనను బేరీజు వేసుకొని కమ్యూనిస్టుల వైపు మొగ్గు చూపారు. సాధించుకున్న హక్కులు తమ ప్రయోజనాలుగా భావించారు.

ఇంకోవైపు కొమింటాంగ్ ఆధీనంలో గల ప్రాంతాలలో అస్థిరత్వం బాగా వ్యాపించి ఆర్థిక స్థైర్యం కొరవడింది. ప్రభుత్వ యంత్రాంగం, మిలిటరీ యంత్రాంగం అవినీతికి ఆలవాలమైనవి. యుద్ధానంతరం కూడా కొనసాగిన నిర్బంధపూరిత విధానం, పన్ను వసూళ్లు, నిర్హేతుకమైన ఇతర నిర్బంధాల పట్ల కొమింటాంగ్ ప్రాబల్య ప్రాంతాలలోని ప్రజలు తీవ్ర ఆగ్రహంలో ఉన్నారు. ద్రవ్యోల్బణ కారణంగా జీతభత్యాలపై ఆధారపడే వర్గాలు; రాజకీయ నియంత్రణ, అణచివేత కారణంగా మేధావి వర్గాల్లోనూ అసంతృప్తి ప్రబలింది.

కమ్యూనిస్టు ప్రాబల్య ప్రాంతాలు, కామినిటాంగ్ ప్రాబల్య ప్రాంతాలుగా గల ఈ భిన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు, కామినిటాంగ్ ల మధ్య విధానాలు సైద్ధాంతిక వైరుధ్యంగా పరిణమించాయి. ఒకవైపు కమ్యూనిస్టులు కబ్జాచేస్తున్న ప్రాంతీయత్వం పెరుగుతుండగా మరోవైపు పెద్ద భూస్వాములతో కూడిన కామినిటాంగ్ ప్రభుత్వం (అమెరికా సహకారం గల) ప్రాంతీయత్వం పెరిగింది.

జపాన్ లొంగుబాటు పిదప కూడా పరిశ్రమలను బ్యాంకింగ్ వ్యవస్థను, ఆర్థిక వ్యవస్థలను కొంతవరకు ప్రభుత్వానికి (కామినిటాంగ్) కు అందజేసింది. కమ్యూనిస్టులకు ఏమీ దక్కలేదు.

కమ్యూనిస్టులు చైనాలో కామినిటాంగ్ ఏకైక రాజకీయశక్తిగా ~~అవతరించాలని~~ ఈ పట్టుగడ అని తెలుసుకున్నారు. మావో సేటుంగ్ రెడ్ ఆర్మీ దళాలు లాంగ్ మార్చ్ మలుపులతో, మంచూరియా షెన్సీ & ఉత్తర దక్షిణ దిశలకు కవాతు చేసి కమ్యూనిస్టు విముక్తి ఆక్రమించారు.

మంచూరియా సరిహద్దు ఇరుపక్షాల పోరాటానికి తెరతీసింది. అంతర్యుద్ధం చైనాలో తన ప్రయోజనాలు గండి అని అమెరికాకు తెలుసు. అందుకే ఇరు వర్గాల మధ్య సయోధ్యకు అమెరికా ప్రయత్నించింది. అమెరికా అధ్యక్షుడు ట్రూమన్

జనరల్. సి. మార్షల్ ను శాంతి ప్రయత్నాలను చురుకుగా చైనాకు పంపాడు. కమ్యూనిస్టులు ఆక్రమించిన మంచూరియాలో అనేక స్థానం చేయాలని చియాంగ్ కై షేక్ పట్టుబట్టగా కమ్యూనిస్టులు అందుకు అంగీకరించలేదు. 1946 వసంత ఋతువు నాటికి చర్చలు విఫలం కావడం తో పూర్తిస్థాయిలో అంతర్యుద్ధం ఆరంభమైంది.

1946 జూన్ లో కొమింటాంగ్ ఉత్తర, మధ్య చైనాలో గల కమ్యూనిస్టు స్థావరాల పై దాడులు జరిపి కమ్యూనిస్టు సేనలను వెనుకకు మరలేటట్లు చేశారు. కమ్యూనిస్టుల పీఠం గా వున్న యేనాన్ ను కూడా ముట్టడించారు. అయితే ఈ విజయాలు నిజమైన విజయాలు కావు. కమ్యూనిస్టులు బల ప్రదర్శనకు దిగక వారి బలాల నన్నింటిని కాపాడుకునేందుకు ఉద్యమం లో ప్రతిఘటనను ప్రారంభించలేదు.

కమ్యూనిస్టులతో యుద్ధం చేయడానికి అమెరికా చేసిన సహాయానికి బదులుగా చైనా ఆర్థిక రంగాన్ని మొత్తం యు. ఎస్. కు తాకట్టు పెట్టేలాగా జాతీయ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చారు. ఈ అంతర్యుద్ధ కాలం లోనే 1946 నవంబరు లోనే కొమింటాంగ్ సినో - అమెరికన్ వర్తక - నౌకా ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా చైనా, అమెరికన్ ఉత్పత్తులకు ద్వారాలు తెరచుకున్నాయి. మొత్తం మీద అమెరికా పెట్టుబడి-దారులు చైనా ని వలస ఆర్థిక వ్యవస్థ గా మార్చి వేశారని చెప్పవచ్చు. ఇది చైనాలో జాతీయ

పరిశ్రమలు, వర్తక వాణిజ్యాల అభివృద్ధిని నిరోధించి అధికకాలం చైనా విదేశాంగవేత్తల వాణిజ్యవేత్తల బూర్జువా ప్రయోజనాలను గద్దెలెక్కించటంగా పరిణమించింది. దీనిలో వీరంతా చైనా లోని కమ్యూనిస్టులను సమర్థించటం -చేయ సిద్ధమయ్యారు. అందు వల్ల కమ్యూనిస్టులకు అనుకూలంగా చైనాలో సాంఘిక శక్తుల రీ-ఎలైన్మెంట్ జరిగిందని చెప్పవచ్చు.

ధరల పెరుగుదల మరింత పెద్దదిగా తీవ్రంగా ఉండి కుమింటాంగ్ అధికార ప్రాంతాల్లో తీవ్ర సాంఘిక, ఆర్థిక సమస్యలకు దారి తీసింది.

చైనీయులు తాము ఎన్నో త్యాగాల తర్వాత జపాన్ ను తమ దేశం నుంచి బయటికి తరిమేస్తే, కుమింటాంగ్ లేదా చైనాను అమెరికాకు అమ్మి వేసేందుకు సిద్ధపడిందని ఆగ్రహావేశాలను బాధను వ్యక్తం పరిచారు. కమ్యూనిస్టులు మాత్రమే నిరంతరం విదేశీ శక్తులతో పోరాడతారని గుర్తించారు.

1946 సెప్టెంబర్ లో కమ్యూనిస్టు ఇంటలెక్చువల్ నినాదమైన "చైనాను వదలివెళ్ళు" (leave China) బాగా ప్రసిద్ధి చెందింది. ప్రజా ఉద్యమం లేవెత్తింది. ఈ ఉద్యమ మద్దతుదారులు అమెరికా దళాలు చైనాను వదలి వెళ్ళే వరకు ఆందోళన సాగిస్తామని ప్రకటించారు. ఈ ఉద్యమం భిన్న ప్రాంతాల భిన్న తరగతులను సంతరించుకొంది.

(x) ఎర్రసైన్యానికిప్పుడు 'ప్రజావిముక్తి సైన్యం'
(Peoples Liberation Army) అని పేరు పెట్టారు.
ఈ సైన్యం 1947 వసంతంలో (మధ్యలో) డిసెంబర్ లోపు ఏడాదిలో
నైరృత్యం లో కొమింటాంగ్ సేనలపై పెద్ద దాడులను
చేసింది. నగరాలు తప్పించి మంచూరియా ను
కమ్యూనిస్టులు తిరిగి చేజిక్కించుకున్నారు. (x) 1947 ఫిబ్రవరి
లో చైనా కమ్యూనిస్టు పార్టీ (CPC) కేంద్రకమిటీ
కొమింటాంగ్ కాలపు ప్రభుత్వం కూల్చివేతకు
పిలుపు నిచ్చింది.]

1947 మే లో స్టూడెంట్ల ఉద్యమం
కొమింటాంగ్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా
ప్రారంభింప బడింది. ఈ ఉద్యమాన్ని కొమింటాంగ్ తీవ్రంగా
అణచివేసింది. ~~అయితే~~ ఇది దేశభక్త ఉద్యమాన్ని
దేశం ~~ఉవ్వెత్తున~~ లేపింది. 1947 చివర డిసెంబర్
కల్లా ఇది వివిధ వర్గాల ప్రతిఘటనోద్యమంగా రూపొందింది.

స్తబ్దుగా ఉన్న కార్మికుల ఉద్యమం కూడా
~~ఊపందుకుంది~~ ఊపందుకుంది. 1947 May లో కార్మికుల ~~సమ్మెలు~~
సమ్మెలు షాంఘై లో తలెత్తాయి. నగరాలు కూడా
ప్రజల నిరసన వర్షంలో ఎదిరించటానికి ప్రారంభించారు.

కొమింటాంగ్ ప్రాంతాలలో గ్రామాల్లో
ప్రాంతాల్లో రైతు ~~తిరుగుబాటు~~ ప్రతిఘటనలు, ~~అల్లర్లు~~, పన్నుల
నిరాకరణ, కౌలు చెల్లింపుల నిరాకరణ, కౌలు వసూలు అధికారుల
పై దాడుల రూపంలో వ్యక్తమైంది. కొమింటాంగ్
పాలన లో తైవాన్ లో కూడా ప్రజాతిరుగుబాటు ఎదురైంది.
కొమింటాంగ్ ప్రభుత్వం దురాగతాల లో

సమాధానం చెప్పింది.

కొంతకాలంగా నిరసన తెలిపే పోరాటాలు అవి సాయుధ పోరాటం లో కమ్యూనిస్టులను రైతుకూలీలను మద్దతుగా ఉన్నారు కమ్యూనిస్టులు దళారులతో అధికార దర్పానికి వ్యతిరేకంగా రైతుకూలీలు వైపు చేరారు.

1947 అక్టోబరులో ప్రవేశపెట్టిన వ్యవసాయ సంస్కరణల చట్టం ద్వారా రైతుకూలీలు తమ భూమిని మరింత పటిష్టం చేసుకున్నారు. ఈ చట్టం భూస్వాముల భూమిని స్వాధీనం చేసుకోవడాన్ని ఉద్దేశించింది. కానీ ఇది కేవలం వాటిని యంత్రాంగం చేత పై నుండి అమలు పరచబడలేదు. పేద, మధ్య తరగతి రైతులు ఈ వ్యవసాయక సంస్కరణలకు వెన్నెముకగా నిలిచారు. చట్టం అమలులోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే దాదాపు 10 లక్షల ఎకరాలను విముక్త ప్రాంతాల్లో భూమి పంచి పెట్టారు.

దీన్ని బట్టి 1947 లో రైతుకూలీల విజయం కేవలం సైనిక పరంగా మాత్రమే సిద్ధించినది కాదని తెలుస్తుంది. కమ్యూనిస్టు ప్రాంతాలు రైతుకూలీల ప్రాంతాల్లో భూస్వాముల పై వర్గ పోరాటం కమ్యూనిస్టులను బలపరిచారు. రైతుకూలీలు బలపడడం పైగా ఈ ప్రాంతాలలో జరిగింది.

భూమిని పొందిన రైతులు అమితోత్సాహం తో 57 అంతర్యుద్ధం లో కమ్యూనిస్టుల వైపు నుండి పోరాడారు.

1947 జూలై నాటికి 3,70,000 కు కొమింటాంగ్ సైన్యం తగ్గిపోయింది. కాగా పి.ఎల్.ఎ. సైన్యం 12 లక్షల నుండి 20 లక్షలకు పెరిగింది. ఫలితంగా యుద్ధ విధానం లో ఒక మౌలికమైన మార్పు వచ్చినది. గత 20 ఏళ్లుగా ఆత్మరక్షణా విధానం లో యుద్ధం కొనసాగించిన కమ్యూనిస్టులు, మొదటి సారిగా దూకుడు గా యుద్ధం చేయడం ప్రారంభించారు.

1948 లో PLA జరిపిన మూడు ముఖ్య దాడుల లో కొమింటాంగ్ బలగాలు పూర్తిగా ఓడించ బడ్డాయి. తూర్పు చైనా, ఈశాన్య చైనా, యాంగ్జీ నదికి ఉత్తరాన దక్షిణాన ఉన్న ప్రాంతాలు కమ్యూనిస్టుల వశమయ్యాయి.

1949 ఏప్రిల్ లో మొత్తం చైనా విముక్తి చేయటానికి కమ్యూనిస్టులు పోరు ప్రారంభించారు. కొమింటాంగ్ ప్రభుత్వానికి అధికార పీఠమైన నాన్కింగ్ ను వశపరచుకున్నారు. దీంతో కొమింటాంగ్ పాలన కి తెర దించినట్లయింది. ఈ తర్వాత మిగిలిన చైనా లో అన్ని ప్రాంతాలను కమ్యూనిస్టులు గెల్చుకున్నారు. చియాంగ్ షేక్ తన సైన్యం తో తైవాన్ పారిపోయాడు. పశ్చిమ ప్రావిన్స్ పై స్వతంత్ర పాలన కొనసాగిస్తున్న వార్‌లార్డ్స్ సైన్యాలు విసర్జించి కమ్యూనిస్టుల పాలనకు సహకరించారు. ఈ విధంగా అంతర్యుద్ధంలో కమ్యూనిస్టులు విజేతలుగా నిలిచారు. చైనా ప్రజలు

మొదటినుంచిగా దేశం అంతటా తమ ప్రాంత
ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. కొమింటాంగ్ ను
వ్యతిరేకించిన వర్గాలతో విశాలమైన రాజకీయ
మైత్రి ఏర్పరుచుకొని 1949 అక్టోబరు 1 న
మావో సేటుంగ్ అధ్యక్షుడిగా చౌ-ఎన్-లై
ప్రధానమంత్రిగా పీకింగ్ లో చైనా ప్రజా
రిపబ్లిక్ ఏర్పడింది.

~~First and Second World Wars as Total wars – Societal implications~~

ఫ్రెంచ్ విప్లవము

Q: French Revolution (1789) sought to remove both religious and secular props of the existing social order.

4.9.05

Ans:

1789 ఫ్రెంచ్ విప్లవంనాటికి ఫ్రాన్స్ సాంఘిక వ్యవస్థలో మతపరమైన ఊతం (prop) గా రోమన్ కేథలిక్ చర్చి ఉండేది. ఫ్రెంచ్ సమాజంలో మతాధికారులది ప్రథమ స్థానం. వీరు రాజ్యంలోని మొదటి ఎస్టేట్‌కు చెందినవారు. చర్చి బలమైంది; సంపన్నమైంది. ఫ్రాన్స్‌లోని 20 శాతం భూములు చర్చి ఆధీనంలో ఉండేవి. చర్చి ~~[illegible]~~ [illegible] ప్రత్యక్షంగా ఆయా ప్రాంతాలలోని [illegible] వ్యవసాయ భూముల నుండి టైత్ (Tithes) అనే పన్ను వసూలు చేసేది. అంతేకాక చర్చి ఉద్యోగుల నుండి కొన్ని రుసుములను వసూలు చేసేది. కాని చర్చి మతాధికారుల ఆదాయంపై ఎట్టి పన్నులు ఉండేవి కావు. చర్చి కార్యక్రమాలలో ప్రార్థనలు, ఆత్మల పరిపాలన, వివాహం, ప్రజల విమర్శలకు, ఆస్పత్రులకు కావలసిన సేవలు. పైగా చర్చి వ్యవస్థలో అధికారాలు, ఆస్తులు అనుభవిస్తున్న మతాధికారులలో ఉన్నత మతాధికారులు (బిషప్పులు, ఆర్చి బిషప్పులు, అబ్బట్‌లు మొ॥), సామాన్య మతాధికారులు (సామాన్య ప్రజల నుంచి వచ్చిన ప్రీస్టులు, ఫాదర్‌లు మొ॥) అని రెండు వర్గాలుండేవి. ఉన్నత మతాధికారులు ప్రభు కుటుంబాలకు చెందిన ధనవంతులు. తమ విధులను విస్మరించి ఎక్కువగా రాజసభలో ఉంటూ, విందులు

వినోదాలతో జీవనం సాగించేవారు. సామాన్య మతాచార్యులు (లోయర్ క్లెర్జీ) ప్రజల పక్షాన ఉండి మతవిధులను నిర్వర్తిస్తూ ప్రజలకు ఊరట కల్గించేవారు. కాని వీరి ఆదాయం బ్రతకడానికి సరిపోయేది కాదు.

<u>జాతీయ సభ లేదా జాతీయ రాజ్యాంగ పరిషత్ (ఆగస్టు 4, 1789 నుండి సెప్టెంబర్ 30 1791 వరకు)</u> పాలనలో ఫ్రాన్స్ లోని చర్చి ఆస్తులన్నింటిని ప్రభుత్వం (1789 నవంబర్ లో) స్వాధీనం చేసుకుంది. 1790 ఫిబ్రవరిలో మఠాలను, చర్చి సంస్థలను రద్దుచేసింది. 1790 ఏప్రిల్ లో అందరికీ మత స్వేచ్ఛ కలదని ప్రకటించింది. తదుపరి 1790 జులై లో మతాధికారులకు సివిల్ రాజ్యాంగాన్ని (civil constitution of clergy) ప్రకటించింది. దీని ప్రకారం మతాధికారులు ప్రజలచే ఎన్నుకొనబడతారు. వారికి ప్రభుత్వం జీతాలను ఇస్తుంది. ఉన్నత మతాధికారుల జీతాలు తగ్గించబడి, సామాన్య మతాధికారుల జీతాలు కొంత పెంచబడెను. ~~పోప్ తో మతాచార్యులకు నామమాత్రపు సంబంధమే ఉండాలని నిర్ణయించారు~~ సివిల్ రాజ్యాంగానికి చర్చి మతాచార్యులు బద్ధులై ఉండాలని, పోప్ తో వారికి నామమాత్రపు సంబంధమే ఉండాలని శాసించబడింది. వీటిని పోప్ మత విరుద్ధ చర్యలుగా ప్రకటించాడు.

7.9.08 వినాయక చవితి

<u>రాజ్యాంగబద్ధ రాచరిక పాలన</u> (అక్టోబర్ 1 (1791) to 22 సెప్టెంబర్ 1792) 1 అక్టోబర్ 1791 లోన ఏర్పడిన నూతన శాసనసభ, రాజ్యాంగ పరిషత్తు చేసిన చర్చి సివిల్ రాజ్యాంగాన్ని మతాచార్యులందరూ శిరసావహించవలెనని, లేనియెడల వారి భరణాలు రద్దు చేయబడి, విప్లవ శత్రువులుగా పరిగణింపబడుతారని తీర్మానం చేసింది.

(*) ఫ్రాన్స్ లో, దాదాపు 2400 చర్చిల [illegible]

కాని లూయీ ఈ తీర్మానాన్ని వీటో చేశాడు.

జాతీయ కన్వెన్షన్ (22 సెప్టెంబర్ 1792 నుంచి 26 అక్టోబర్ 1795 వరకు): * జాతీయ కన్వెన్షన్ చర్చిలను హేతువాద దేవాలయాలు (Temples of Reason) గా మార్చినది. అందులో కాథలిక్ బిషప్పులు, తదితర మతాచార్యులు మతాన్ని వదులుకుంటున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత పారిస్ కమ్యూన్ నాయకులు మరింత ముందుకు పోయి, నగరంలోని చర్చిలన్నిటిని మూసివేసి, నిరీశ్వరవాదాన్ని అమలుపర్చారు. మతం పూర్తిగా వ్యక్తిగత విషయమని, ప్రభుత్వానికి దానితో ఎట్టి సంబంధముండరాదని ప్రకటించారు. మతాన్ని రాజకీయాలనుంచి వేరుచేసి, మత సహనాన్ని, మత స్వేచ్ఛను ప్రకటించారు.* అయితే 1795 నాటికి కొంత మార్పు వచ్చింది. మతాచార్యులపై ఆంక్షలను, శాసనాలను తొలగించినా, అన్ని మతాలపట్ల సహనాన్ని చూపాలని ప్రకటించారు. క్రైస్తవ ప్రార్థనలకై పాతదేవాలయాలను వారికి తిరిగి ఇచ్చివేయడం జరిగింది.

* రాబస్పియర్ అధికారం చెలాయించినపుడు, ప్రార్థన మందిరాలుగా సర్వోన్నతుని గుర్తించాలని డిక్రీ విడుదల చేశాడు. ఈ నూతన మతాచారాలు జరిగినపుడు, బాస్టిల్ కోట వద్దకు ఒక ఊరేగింపు జరుపబడి, అరాచక విగ్రహాలు తగలబెట్టబడినవి. క్రైస్తవం మతాన్ని వ్యక్తిగత విషయం చేయగా ప్రభుత్వం దానిని మరల పరిపాలన పరిధిలోనికి తెచ్చాడు. 1794లో కన్వెన్షన్ ఒక డిక్రీ →

* ఫ్రాన్స్‌లో దాదాపు 2400 చర్చీలు క్రమంగా హేతువాద దేవాలయాలుగా మార్చివేయబడినవి. మతవిషయాల్లో జాతీయ కన్వెన్షన్ తీవ్రమైన ప్రయత్నాలు చేసింది. జాతీయతా సిద్ధాంతానికి మత ప్రాధాన్యతను ప్రసాదిస్తూ సాంప్రదాయ క్రైస్తవ వ్యవస్థపట్ల తీవ్ర విముఖతను వ్యక్తం చేశారు. క్రైస్తవ మతానికి వ్యతిరేకంగా పెక్కు శాసనాలు చేశారు.

1795-99 ల మధ్య ఫ్రాన్సును పరిపాలించిన డైరెక్టరీ కాలంలో "సివిక్ రిలిజియన్" (civic religion) కు పేరొందినదైన, దేశభక్తి ధోరణిలో సాగిన నూతన సూత్రాన్ని తరిగించి, కేథలిక్ మతం ప్రబలకుండా చేయడానికి ప్రయత్నించారు కాని వనరుల లేమి కారణంగా విఫలమైంది. బహుభావవాదం ప్రయోజనమైన విగ్రహారాధనలో కూడిన "థియోఫిలాంత్రోపి" దేవమతం అనే సామాన్య ప్రజలను ఆకర్షించలేదు. కేథలిజం వేగవంతంగా పుంజుకోవటం ప్రారంభించింది.

1799 లో నెపోలియన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రజలకు మతం ఉండవలసినదిగాని, అది ప్రభుత్వం అదుపులో ఉండాలని అభిప్రాయ పడ్డాడు. ప్రజా బాహుళ్యంలో కాథలిక్ చర్చికి గల విశేష ప్రాభవాన్ని గమనించిన నెపోలియన్, చర్చితో వైరం కన్నా సఖ్యతయే మేలని భావించాడు. అందుచేత విప్లవకాలంలో విచ్ఛిన్నమయిన కాథలిక్ చర్చిని పునః స్థాపించం చేయదలచి నెపోలియన్ పోప్ పదో పయస్‌తో 1802 లో సంధి చేసుకొన్నాడు. ఈ సంధిని కంకార్డట్ (concordat) అంటారు. దీని ప్రకారం ఫ్రెంచి మతాధికారులను, బిషప్‌లను మొదటి కాన్సల్ అయిన నెపోలియన్ నియమించునట్లు. వారిని పోప్ ధృవపరచునట్లు, వారందరికీ ప్రభుత్వము జీతాలనిచ్చును. విప్లవ కాలంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న చర్చి ఆస్తులను చర్చి కోరరాదు. దానికి పోప్ అంగీకరించాడు. ఈ విధంగా కాథలిక్ మతం తిరిగి దేశమతం అయినప్పటికీ,

ఇతర మతాలని నిర్బంధించేరు. ప్రొటెస్టెంట్లని, యూదులకు అట్టి స్వేచ్ఛ ఇవ్వబడింది. ప్రజలకి భక్తి మత స్వేచ్ఛ ఇవ్వబడింది. పరమత సహనం అందరూ పాటించాలని ఆదేశింపబడింది. ఈ విధానం ఫ్రాన్స్‌లో 1905 వరకు అమల్లో వుంది.

నెపోలియన్ మతంలో చేసుకున్న ఈ సర్దుబాట్లు ప్రజా బాహుళ్యం హర్షం వెలిబుచ్చినా, కొందరు మేధావులు, రాజకీయ, సైనిక నాయకులు వ్యతిరేకించారు.

[ఏ వ్యవస్థనైతే సమూలంగా విచ్ఛిన్నం చేయాలని దాదాపు పది మిలియన్ల ప్రజల ప్రాణాలు బలిగొన్నదో ఆ వ్యవస్థని నెపోలియన్ తిరిగి ప్రతిష్ఠించాడు]

ఫ్రెంచి విప్లవానికి ముందు (ఫ్రాన్సు సాంఘిక వ్యవస్థలో
లౌకిక పరమైన ఆస్తులు (secular prop) గా
భూస్వాములు గా ప్రభువులు (nobility) ఉండేవారు. వీరు క్రైస్తవ
స్వార్థపర వర్గాలకు చెందిన
సమాజంలో ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించారు. [illegible]
[illegible] (serni Estate)
[illegible]
~~[illegible]~~
~~[illegible]~~. వీరిలో రెండు ప్రధానమైన వర్గాలుండేవి.

మొదటి వర్గం ప్రభువుల సంఖ్య చాలా
చాలా తక్కువ సుమారు వెయ్యి వరకు ఉండవచ్చు.
వీరు ~~[illegible]~~
~~[illegible]~~
~~[illegible]~~
~~[illegible]~~. [illegible] ఈ ప్రభువులు
తమ ~~[illegible]~~ తమ ఎస్టేట్లలో, [illegible] నెలకొల్పుకొని ఉండి,
[illegible] తమ ఆస్తుల [illegible] సంపాదించి ఉండేవారు.
వారు. ఈ [illegible] వారికి పన్నులు చెల్లించవలసిన
ప్రత్యేక అధికారాలు, పెద్ద స్వాధికారాలు (privileges)
ఉండేవి. అయితే ~~[illegible]~~ [illegible]
~~[illegible]~~ వారి అధికారాలు, బాధ్యతలు
కోల్పోయి ఉన్నారు. కాని ~~[illegible]~~
~~[illegible]~~, స్వాధికారాలు [illegible]
~~[illegible]~~ [illegible] తమ తమ నెలవులలో పదవి,
[illegible], రాజ సేవలో రాజ ప్రసాద భోగ భాగ్యాల్లో

[illegible] (right margin, written vertically)

తిరుగుబాటునుండి కేవలం అలంకార ప్రాయులుగా మారిపోయారు.
బలరాజీ వారి వీరి బాధ్యతలు తీసుకున్నా వీరికి పన్నుల 165
మినహాయింపులు, స్థానిక కాలం అనుసరించు బడలేదని
ఉన్నాయి. ఈ ప్రభువర్గాలు చాలా విస్తృత
నిర్వహణాధికారాలు ఏ కొంతమందికో లేకుండా చేశారు.
ఈ ఏకంతృత్వ కేంద్ర బానిసత్వం, వెట్టి చాకిరి లాంటి
నరకయాతనలు, ప్రభువుల భూములు సాగుచేసే
రైతులను పీల్చి పిప్పి చేసేవారు. ఈ కారణంగా ప్రభువులు
ప్రజల కాళ్ళకింద నిప్పులాగా
~~ప్రభువులు~~ రెండు వర్గాలుగా రాష్ట్రంలో ఉండే వీలుండి
ప్రభువులు వచ్చారు. రాజుగారి కొలువుల్లో ఉన్నవారికి
బాధలు లేని విలాసవంత జీవితానికి
సంపాదించుకొనేవారు. వారి పరిస్థితి ప్రశాంతంగా
సాగేది. రైతుల వల్ల నిండిన సామాన్యులతో
ప్రవర్తించేవారు. ఈ వర్గానికి చెందిన ప్రభువుల్లో
కొందరు సమకాలీన విప్లవాల వల్ల ఆకర్షితులై
మార్పులను పెద్దగా వ్యతిరేకించలేదు. సామాన్య
ప్రజల కోర్కెలను సామాన్యులతో అర్థం చేసుకున్నారు.

1789 జూలై విప్లవం నాటినుండి నగరాల్లో, పల్లెల్లో
విధ్వంసకాండ, హింసాత్మక చర్యలు
జరిగాయి. ~~ఎందరో ప్రభువులను వధించడం జరిగింది.~~
~~వారి భవనాలు నేలమట్టం చేశారు.~~ అప్పటికే నెలకొన్న
కరువు పరిస్థితులతోపాటు అప్పటి ఆకలి తోడైంది.
రైతులు ఉగ్రంగా భూస్వామ్య ప్రభువులపై విరుచుకుపడ్డారు

వంతలో ప్రభుత్వాలు పడగొట్టబడ్డాయి. వారి భవనాలు నేలమట్టమయ్యాయి. రాజు ఆస్థానాల చట్టాలను ఆ తర్వాత సందర్భాలలో ప్రభుత్వాలే స్వచ్ఛందంగా వదులుకున్నాయి. కొన్ని సందర్భాలలో పోరాటం వల్ల ఇది సాధ్యమైంది.

ప్రభుత్వాల అన్నిరకాల ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న భూస్వామ్య వ్యవస్థ రద్దుకు చర్యలు తీసుకోబడ్డాయి. ఆగస్టు 4, 1789న జాతీయ అసెంబ్లీ ~~భూస్వామ్య వ్యవస్థను రద్దుచేసింది. నిరంకుశ సర్కారును రద్దుచేసి ప్రభుత్వ ప్రత్యేక స్థానాలను తొలగించారు. రాజ్యాంగ సభ~~ ఒక శాసనం చేసిన హక్కుల పత్రంలో సమానత్వాన్ని ప్రకటించింది. భూస్వాములకు చెల్లించాల్సిన చెల్లింపులు రద్దుచేశారు. సభలో కలిపిన వారిలో ప్రభుత్వాలు ఇంకా తమ ప్రత్యేక హక్కులను, వారసత్వ పదవులను వదులుకోవడానికి ముందుకు వచ్చారు. మిగతా వారు కూడా వారిని అనుసరించారు. భూస్వామ్య వ్యవస్థ, నిరంకుశ సర్కారు రద్దయ్యాయి. ప్రభుత్వాల ప్రత్యేక స్థానాలను తొలగించారు. చర్చి వసూలు చేసే పన్నులు రద్దు, ప్రత్యేక హక్కులు రద్దుచేయబడ్డాయి. ఉద్యోగాల అమ్మకం నిషేధించబడింది. ప్రభుత్వోద్యోగాలు, సైనికోద్యోగాలు ప్రజలందరికీ

అవకాశం కల్పించబడింది. సాంఘికంగా, పరంగా,
పౌర పరంగా సమానత్వం ఉన్న ~~పౌర~~ ప్రజాస్వామ్య
పాలనకు ప్రారంభం జరిగింది.

ఫ్యూడల్ వ్యవస్థ నేషనల్ కన్వెన్షన్ కాలంలో
~~ఈ~~ సంపూర్ణంగా నాశనం చేయబడింది. జూలై 17, 1793 న
సమస్త ఫ్యూడల్ హక్కులు, స్వామ్యాలకు ఎటువంటి నష్టపరిహారం
చెల్లించనవసరం లేకుండానే రద్దుచేస్తూ నేషనల్ కన్వెన్షన్
ప్రకటించింది. మూడు నెలలలోగా ఫ్యూడల్ పత్రాలు
అన్నీ మునిసిపాలిటీలలోను బహిరంగంగా ~~తగలబెట్టా~~
తగలబెట్టాలని నిర్ణయింపబడింది. ఫలితంగా రైతులు
తాము సాగు చేసే భూమికి ఉచితంగా, నిజమైన
హక్కుదారులయిరి.

తరువాత జరిగే దశలో ~~...~~
తట్టుకొనలేక చాలామంది ప్రభువులు (భూస్వాములు)
ప్రాణభయంతో దేశం వెలుపల ప్రవాసులయిరి.
వీరిని ఎమిగ్రేస్ లన్నారు. వారికి ఒక పెద్దదెబ్బ,
వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని
వాటిని చిన్న చిన్న విభాగాలుగా విభజించి, రైతులకు
~~...~~ 10 సంవత్సరాలలో చెల్లించే సులభ వాయిదాలపై
అమ్మినది.

జెకొబిన్స్, ~~ఈ~~ ఉద్యమ ప్రభువులను, ఎమిగ్రేస్ బంధువులను
~~...~~ అణచివేసే విధానం పాటిస్తూ పాలన
ప్రారంభించారు. రోబిస్పియర్ నాయకత్వ ప్రభుత్వాన్ని
నిర్వహించారు. రాజకాలువు వెరపబడేది. ~~ఆ~~ రాజకాలువు

ప్రభువర్గంతోక, తత్వవేత్తలలో రాజరిక
ప్రభువర్గానికి Legion of Honour పేరున
ప్రభుత్వానికి గణనీయమైన సేవచేసినవారికి
ఆడంబరమైన బిరుదాలివ్వడం ద్వారా దానికి తోడు
1808 లో ఇది భారీగా పెరుగుడి వంశపారంపర్యంగా
ప్రభువర్గం నాల్గింటే బిరుదులివ్వబడ్డాయి.
కొద్దిమంది వ్యక్తులకు. ఈ విధంగా ప్రతిష్టాత్మకమైన
తోడా కల్పించటంద్వారా ప్రజాస్వామ్య పరమైన
సమానత్వానికి నెపోలియన్ కొంత విలువ కల్పించాడని
అనుకోవాల్సి ఉంటుంది. ఇంగ్లండ్ అంతర్యుద్ధ
ని విప్లవయుద్ధకాలంద్వారా
నెపోలియన్ వంశపారంపర్య ప్రభువర్గానికి
తెరతీసినట్లయింది. పాత ప్రభువర్గం అంతం
అయినా నూతన రాజరిక ప్రభువర్గం స్థాపించ-
-బడినట్లయింది. ఇది మొత్తం తిరోగమన చర్య అని
చెప్పక తప్పదు.
ఆకాలంనాటి సాంఘిక వ్యవస్థలోగల
1789 ఫ్రెంచి విప్లవం ఉదారపరమైన,
లౌకికపరమైన ఉదారవాదాలను (PTO)
తొలగించటానికి 1789 ఫ్రెంచి విప్లవం
చేసిన ప్రయత్నాలు సంపూర్ణంగా విఫలం
పొందలేదని అనిపిస్తుంది.

Q: "The Spanish imbroglio was one of the Napoleon's most serious mistakes, and one of the principal causes of his fall" Elucidate ["Ketelbey"]

or

"Spanish ulcer ruined me" [– Napolean] Explain

A: నెపోలియన్ ఖండాంతర విధానము (ఇంగ్లాండ్ వర్తక వ్యాపారములను దెబ్బతీసి తనకు దాసోహమనునట్లు చేయుటకుగాను నెపోలియన్ అవలంబించిన ఒక సూత్రమైన [illegible] (ప్రత్యేక విధానము) ను పోర్చుగల్ పై యుద్ధమునకు తెరతీసినది. క్రీ.శ. 1703 నుండి ఇంగ్లాండ్ తో స్నేహపూర్వక వర్తక సంబంధాలేర్పరచుకున్న పోర్చుగల్, ఈ విధానాన్ని వ్యతిరేకించినది. అందుచే నెపోలియన్ పోర్చుగల్ ను, దాని వలసలను ఫ్రాన్స్, స్పెయిన్ ల మధ్య పంచుకొనుటకు స్పెయిన్ తో ఒక రహస్య ఒప్పందము (ఫాంటెయిన్ బ్లో ఒప్పందము) ను కుదుర్చుకొని, ఆ ప్రకారముగా తన సైన్యాధిపతియైన జునోట్ (Junot) ను పోర్చుగల్ పై, స్పెయిన్ సహకారంతో దండెత్తుటకు వినియోగించెను. జునోట్ పోర్చుగల్ ఆక్రమించెను, లిస్బన్ రాజవంశీయులు

నిర్బంధించుటలో విఫలుడయ్యెను. పోర్చుగల్ పై యుద్ధమునకు దిగుటలో నెపోలియన్ కు స్పెయిన్ను కూడ తనకు సామ్రాజ్యములో చేర్చుకోవలెనని ఉద్దేశం ఉన్నది. జునాట్ను సహాయంగా ఫ్రెంచ్ సేనలను ~~పంపుతూ~~ పంపాలన్న మిషతో స్పెయిన్ లోకి ఫ్రెంచ్ సేనలను తరలించి, ఆ దేశంలోని కీలక ప్రాంతాలను ఆక్రమించినాడు. అంతటితో ఆగక స్పెయిన్ రాజు నాలుగో చార్లెస్, యువరాజు ఫెర్డినాండ్ లు - ఇద్దరి తగాదాల్ని నెపోలియన్ ఉపయోగించుకొని ఆ ఇరువురిని తొలగించి, తన సోదరుడైన జోసెఫ్ ను స్పెయిన్ రాజుగా చేశాడు. విదేశీయుడైన జోసెఫ్ పరిపాలనను స్పెయిన్ జాతీయవాదులు సహించక తిరుగుబాటు ప్రారంభించారు. యావత్తు స్పెయిన్ జాతి ఒక్క మనిషి వలె ఆయుధములు ధరించి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలైనా అర్పించుటకు సిద్ధపడి పోరు సాగించారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న ఇంగ్లండ్ సర్ ఆర్థర్ వెల్లస్లీ (డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్) ~~1808~~ నాయకత్వాన (1808) స్పెయిన్, పోర్చుగల్ రాష్ట్రాలకు సైనిక సహాయం పంపింది. దీనితో ద్వీపకల్ప యుద్ధం ప్రారంభం అయినది.

పోర్చుగల్ ను ముట్టడించి ఆక్రమించుకొని, వెల్లస్లీ స్పెయిన్ లో ప్రవేశించి ఫ్రెంచ్ సైన్యాలను ఓడించాడు. ఫ్రెంచ్ పరాజయంతో విన్న నెపోలియన్, స్వయంగా స్పెయిన్ లో ప్రవేశించి, బ్రిటిష్ సైన్యాన్ని ఓడించి, జోసెఫ్ ను తిరిగి స్పెయిన్ రాజుగా నియమించాడు. కాని ఈ విజయం తాత్కాలికమైనది. ఇంగ్లీషు వారి సహాయంతో పోర్చుగల్, స్పెయిన్ ప్రజలు వీరోచితంగా యుద్ధాన్ని 1808 నుండి 1813 వరకు కొనసాగించారు. ఈ యుద్ధంలో స్పెయిన్ జాతి యువకులు పాల్గొన్నది. తరువాత దీనిని స్పెయిన్ జాతీయ యుద్ధం అని పిలిచారు. 5 సంవత్సరాల సుదీర్ఘ కాలం జరిగిన ఈ యుద్ధాన్ని స్పానిష్ వ్రణము అని వర్ణించినారు. ఇంగ్లీషు, స్పెయిన్ సేనలు 1812లో సలమంకా వద్ద, 1813 లో విక్టోరియా వద్ద, ఫ్రెంచ్ సేనలను ఓడించినవి. ఈ ద్వీపకల్ప యుద్ధంలో సమర్థులు అనుభవజ్ఞులు అయిన 3 లక్షల మంది ఫ్రెంచ్ సైనికులు మరణించగా, దీని ఆర్థిక వనరులు హరించుకుపోగా, పరాజయ పరాభవములతో నెపోలియన్ ప్రతిష్ఠ మసకబారెను. స్పెయిన్ స్వతంత్రమైనది. ఇది మిగిలిన రాజ్యాలలో జాతీయ పోరాటాలకు నాంది అయినది. నెపోలియన్ పతనం ప్రారంభమైనది. తనుకనే నెపోలియన్ స్పానిష్ రాచపుండు తనను తినివేసినదని స్వయంగా చెప్పుకున్నాడు.

Q: The French Revolution (1789) really achieved far less than what it intended to effect. Do you agree?

Ans: మానవ చరిత్రలో ఫ్రెంచి విప్లవం(1789) ఒక మహత్తర సంఘటన.

ఫ్రెంచి విప్లవ ఆశయాలు (aims of the Revolution):

ఫ్రెంచి విప్లవంలో పాల్గొన్న విన్న వర్గాల ప్రజలను భరించలేనన్ని బాధలను సహించి వారి ఆశయాలను కలిగి ఉండెను. రైతులు, పట్టణాల లోని పనివారు లేదా చేతివృత్తుల వారు, మధ్య తరగతి ప్రజలు ఫ్రెంచి జనాభాలో అత్యధికంగా (దాదాపు 98%) ఉండేవారు. వీరు మానవ హక్కులు [illegible] చెందినవారు.

రైతులు భూస్వామ్య విధానంలో మార్పును కోరారు. మతాధికారులు, భూస్వాములు (లేదా ప్రభువులు) నష్టపరిహారం లేకుండా సంపదా భూములు ఇవ్వాలని కోరుతున్నారు. భూస్వామ్య వ్యవస్థ, సైన్యానికి సేవ, రద్దు కావాలని వాంఛించారు. పన్నుల విధానంలో ప్రస్తుతం ఉన్న లోపాలను [illegible] వ్యవస్థ లేని [illegible] కల్పించాలని కూడా కోరుతున్నారు.

పట్టణాల లోని పనివారు లేదా చేతివృత్తుల వారు శ్రేణి వ్యవస్థ (guild system) వల్ల [illegible] అప్పుల పాలు [illegible]. స్వాధికార వర్గాల [illegible] ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలని వారు వాంఛించారు.

మధ్య తరగతి ప్రజలు లేదా బూర్జువాలు వర్తకులు, పట్టణ [illegible] సంపన్నులు.

విద్యాధికులు. వారు తమ ~~సాం~~ ఆర్థిక హోదాకు తగినట్లుగా సాంఘిక, రాజకీయ హోదా ఉండాలని ఆకాంక్షించారు. మొత్తం మూడవ ఎస్టేట్ బాధలను వ్యక్తీకరించడంలో వీరు ప్రముఖ పాత్ర వహించారు.

వీరి ఆశయాలు

(i) పాలనాపరమైన అవకతవకలపై నిఘానేత్రంలా పనిచేసే పత్రికా స్వేచ్ఛను కోరుకున్నారు.

(ii) క్రిమినల్ చట్టంలో సంస్కరణలను కోరుకున్నారు.

(iii) పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ పరిరక్షణకు ప్రభుత్వానికి, రాజు ప్రజలకు మధ్య ఒక ఒప్పందాన్ని సిఫారసు చేశారు.

(iv) ప్రభుత్వ, సైనిక, మత రంగాలకు చెందిన ~~ఉద్యోగాలను~~ ఉద్యోగాలు పొందటానికి ఫ్రెంచ్ ప్రజలందరికీ హక్కు ఉండాలని ప్రతిపాదించారు.

(v) పన్ను విధానం అన్ని వర్గాల ప్రజలకు ఒకే రీతిలో ఉండి చట్టబద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు.

(vi) ప్రైవేటు ఆస్తి యొక్క పవిత్రతను నొక్కి వక్కాణించారు.

క్లుప్తంగా చెప్పాలంటే పురాతన రాజకీయ, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలు రూపుమాసి వాటి స్థానంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలపై ఆధారపడిన నూతన వ్యవస్థను స్థాపించడమే ఫ్రెంచ్ విప్లవం [illegible]

టెన్నిస్ కోర్టు శపథం (జూన్ 20, 1789)

ఇక్కడ మూడవ ఎస్టేట్ ప్రజలు ఫ్రాన్స్‌కొక రాజ్యాంగం తప్పనిసరి అని భావించినట్లు తెలుస్తున్నది.

ప్రజలు ఉద్దేశించిన రాజ్యాంగబద్ధ రాజరికం ~~[illegible]~~ ~~[illegible]~~ నేషనల్ అసెంబ్లీ అందించింది. విప్లవ పథం లో 21 సెప్టెంబర్ 1792 లో రిపబ్లిక్ వచ్చింది. 1795, 1799 లలో రాజ్యాంగం కొన్ని మార్పులు పొందింది. ~~అయితే అంతిమంగా~~ 1804 లో నెపోలియన్ సామ్రాజ్యాన్ని ప్రకటించి నియంతృత్వాధికారాన్ని హస్తగతం చేసుకోవడం లో ఈ విషయం లో 1789 విప్లవం అది సాధించ దలచుకున్న దానికంటే చాలా వెనుకబడినట్లు గా చెప్పవలసి వస్తుంది.

ఫ్రెంచి విప్లవపు ఒక ముఖ్య లక్ష్యం సమానత్వం.

1789 ఆగష్టు రోజుల్లో జాతీయ అసెంబ్లీ చేసిన శాసనాల ద్వారా భూస్వామ్య వ్యవస్థ, సేవ్య బానిసత్వం రద్దయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాల అమ్మకం నిషేధించబడింది. దీంతో శతాబ్దాల నించి వస్తూవున్న దోపిడీ వ్యవస్థకు ప్రతీకలు గా ఉన్న సాంఘిక వ్యవస్థలు కుప్పకూలి ~~సాంఘిక~~ సమానత్వం బాటు లో పెద్ద ముందడుగు వేసినట్లయింది. ~~సిద్ధించినట్లయింది.~~ ఈ దృష్ట్యా ఫ్రెంచి విప్లవం కర్షకుల ఆశయాన్ని నెరవేర్చినట్లే.

ఫ్రెంచి విప్లవ ఫలితంగా భూస్వామ్య అధికారాలు లేక స్వాధికారాలను ప్రభువులు, మతాచార్యులు వదులు కున్నారు, తద్వారా సాంఘిక సమానత్వం సిద్ధించినట్లయింది. [illegible]

ఫ్రెంచి విప్లవ ఆదర్శమైన సమానత్వాన్ని ప్రతిబింబిస్తూ మానవ హక్కుల ప్రకటన (1789 ఆగష్టు 27 న) " మానవులందరూ

స్పష్టంగా సమానంగా వ్యక్తపరచలేక అలాగే హక్కులను
రాజ్యాంగపరంగా అనుసరించాలి అంటూ స్త్రీలకు ఉద్యోగాల
ద్వారా గుర్తించాలి," అని పేర్కొంది. ఓటుహక్కు
విషయంలో మాత్రం 1791 రాజ్యాంగం ఓటుహక్కు
కల్పించబడలేదు. ఓటుహక్కు ద్వారా కూడా
అందరికీ పోటీ చేసే హక్కు ఉంటుంది. ఇలా రాజకీయాల్ని
ధనికులకే చెయ్యడం వల్ల ఈ విషయంలో
ఫ్రెంచి విప్లవం రాజకీయ సమానత్వాన్ని సాధించలేక
పోయిందని చెప్పాల్సి వస్తుంది.

1789 విప్లవం చట్టపరమైన సమానత్వాన్ని
మాత్రం స్థాపించగలిగింది. చట్టం దృష్టిలో
అందరు పురుషులు సమానంగా చేయబడ్డారు.
పిల్లలకు వారసత్వ ఆస్తిలో సమాన వాటాకు
అవకాశం కల్పించబడింది. నెపోలియన్ కు సమానత్వం
పట్ల అంత మక్కువ లేదు. స్త్రీలు అణగద్రొక్కబడటంలో
అతను చూరవబడటంలో ఆశ్చర్యపడవలసినదేమీ
లేదు.

ప్రాథమిక పౌర హక్కుల స్థాపన విషయానికి వస్తే,
1791 రాజ్యాంగంలో మానవ హక్కుల పై ప్రకటనను
ఉంచటం ద్వారా చక్కని ప్రారంభాన్ని ఇచ్చినట్లయింది.
అయితే రాజ్యాంగ వివరంగా రూపొందించే
సమయంలో దీనిలో ఉల్లేఖించబడిన కొన్ని సూత్రాలను
అసాధ్యంగా అనిపించాయి. ఉదాహరణకు దానిలో విశ్వసనీయ
పెట్టుబడి అంతర్లీనంగా ధ్వనించినా, ఆ వర్గాల దీని

ప్రసాదించబడుతుందని శాసన సభ సుమారు ఆరు చూపారు.
మూడవ సంవత్సర రాజ్యాంగానికి ~~కి~~ (1795) కూడ
మానవహక్కుల ప్రకటన పీఠికగా ఉంది. ~~అ~~ అయితే
విధులను ~~ఈ సంబంధించిన~~. చట్టబద్ధతకు సంబంధించిన
అన్ని రక్షణాస్త్రాలకు గండంలో జాగ్రత్తపడి వదిలివేయటం.
జరిగింది. అప్పటి పాలకుల రాజ్యం ~~[illegible]~~
అందరికీ వలసిన సహాయం గుర్తింపు ఇవ్వలేదు.
1799 రాజ్యాంగం సర్వజనీన ఓటుహక్కును తప్పించిన
మాట వాస్తవమే కాని ఎన్నిక కాబడే పద్ధతి (శాసన
శాసనసభ విభాగాలన్నిటి శాసనపరమైన బాధ్యతలను
విభజించడం వల్ల) ఈ ఓటుహక్కు నిష్ప్రయోజనమైంది.
నెపోలియన్ అధికారంలోకి వచ్చినప్పటి రాజకీయ
స్వేచ్ఛ హరించబడింది. అతని నిరంకుశత్వం
పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛను గండి కొట్టింది. సివిల్ కోడ్
గుర్తింపు సివిల్ స్వేచ్ఛను ~~ప్రసాదించిన~~ అందించిన ~~ది~~ కాని
అది ఎక్కువగా విదేశాలకు ఎగుమతికే ఉపయోగపడ
బడింది. నెపోలియన్ వ్యక్తుల సామాన్య ప్రజల
స్వేచ్ఛను అర్థంచేసు. అతని పాలనలో ప్రజల వ్యక్తిగత
జీవితంలో పోలీసు నిఘా వ్యవస్థ ప్రారంభం చేసుకుంది.
రాజకీయ అనుమానితులకు విచారణలో హెబియస్
కార్పస్ సస్పెండ్ చేయబడింది. అనుమానితులను
జైళ్లలో నిర్బంధించేవారు. వందలాది పోలీసు ఏజెంట్లు,
గూఢచారులు ~~నిఘా~~ పౌరులపై నిఘా కొనసాగించబడ్డారు.
వార్తాపత్రికలపై కఠినమైన ఆంక్షలు ఉండేవి. చాలావరకు

స్వేచ్ఛ విషయానికి వచ్చిన ఫ్రెంచి విప్లవం 77
సాధించింది లక్ష్యమని చెప్పవచ్చు.

~~ఫ్రెంచి~~ విప్లవ లక్ష్యమైన సౌభ్రాతృత్వం కూడ సంపూర్ణంగా సాధించబడలేదు.

నేషనల్ కన్వెన్షన్ కాలంలో దరంటన్ సౌభ్రాతృత్వ ప్రకటన (Fraternity) చేశాడు. దాని ప్రకారం ఏ ప్రభుత్వమైనా తమ ప్రజలకు రాజ్యాంగ సమానత్వాన్ని స్వేచ్ఛను ఇవ్వని ఎడల ఆ ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు సంకల్పించిన ప్రజలకు ఫ్రాన్సు మద్దతు నిచ్చునని ప్రకటించినాడు. దీంతో ఫ్రెంచి విప్లవ భావమైన సౌభ్రాతృత్వాన్ని కూడా ~~[illegible]~~ చాలా కల్పించినట్లయ్యింది.

ఫ్రెంచి విప్లవానికి ముందు జాతి రాజ్యం రాజు, రాజవంశంలో తాదాత్మ్యం చెందేది, రాజుకే విధేయులై వెల్లడయ్యేది. ఈ విప్లవం వల్ల ప్రజల విధేయులై దేశానికి జాతీయులై మారిపోయింది. రాజు బదులు జాతియే కూడా స్థానభ్రంశం చేసింది. విప్లవం అందించిన ఈ 'జాతీయత' సూత్రాన్ని తర్వాత కాలంలో నెపోలియన్ కేవలం ఫ్రెంచి జాతీయతకే ఆపాదించి ఇతర జాతీయుల జాతీయతను గౌరవించక వాటిపై ఇతర దేశాలపై దండయాత్రలు చేసి దురాక్రమణలు జరిపాడు. ఫలితంగా విప్లవ మౌలికమైన సౌభ్రాతృత్వాన్ని జాతీయత అంశం దృష్ట్యా నెపోలియన్ కాలరాచినట్లయ్యింది. ~~[illegible] ఫ్రెంచి విప్లవం~~

కాంట్రాక్టుల సమస్యలో విరాలు చేయటంలో సఫలమైనా దాన్ని సంపూర్ణత్వంలో ఇతర శాఖలకి వర్తింపజేయడం లో మాత్రం విఫలమైందని చెప్పక తప్పదు.

అధికార వికేంద్రీకరణ విషయంలో విప్లవం మంచి ప్రారంభాన్ని ఇచ్చింది. ఒక నాయకత్వ, ఏకరీతి సరళమైన స్థానిక స్వపరిపాలన విధానం ఏర్పాటు చేయబడింది. స్థానిక స్వపరిపాలన స్థానిక ప్రజలు ఎన్నుకున్న అధికారుల చేతుల్లో ఉంచబడింది. అయితే ఈ ఎన్నికలు సక్రమంగా జరగటం, పేద ప్రజలకు ఉపయోగపడక పోవటం, రాజు స్థానిక ప్రభుత్వ అధికారాలను సస్పెండ్ చేసే అధికారం కలిగి ఉండటం వంటి లోపాలు. అయితే నెపోలియన్ అధికారంలోకి రావటంతో ఈ విషయంలో తిరోగమించినట్లయింది. తర్వాత పారిస్ మేయర్ నుండి డిపార్ట్మెంట్ యొక్క ప్రిఫెక్ట్ వరకు కేంద్ర ప్రభుత్వం చే నియమించబడే వారు.

విప్లవం లక్ష్యమైన సమానత్వమైన పన్నుల వ్యవస్థ కోసం నేషనల్ అసెంబ్లీ కృషి చేసింది. గతంలో ఉన్న పెద్ద ప్రత్యక్ష పన్నుల స్థానంలో కేవలం మూడు ప్రత్యక్ష పన్నులు మాత్రమే విధించబడ్డాయి. అన్ని పరోక్ష పన్నులు రద్దు చేయబడినాయి కాని నెపోలియన్ అధికారంలోకి వచ్చిన తరువాత, పరోక్ష పన్నులను ప్రవేశ పెట్టాడు.

ఈ కాల మతపరంగా చూసినప్పుడు ఫ్రెంచి విప్లవానికి ముందు, ఫ్రాన్స్‌లో చర్చి మత సంస్థలు నిర్వహించబడేవి. ఏ సంపన్నులు ఆ సంస్థలను నడపడం మొదలైన సేవా కార్యక్రమాలు చేపట్టేవి. దానశాలలు, పాఠశాలలు నడపడం, రాజులతో మరింత దగ్గరగా మెలిగింది. జాతీయ సభ చర్చి విషయాల్లో పెద్ద అసామాన్యమైన చర్యలను తీసుకున్నది. 1789 నవంబర్ లో చర్చి భూములను స్వాధీనం చేసుకొని, 1790 ఫిబ్రవరిలో మఠాలను, చర్చి సంస్థలను రద్దుచేసింది. 1790 జూలైలో అందరికీ మత స్వేచ్ఛ కల్పించి ప్రకటించారు. 1790 లో మతాధికారుల సివిల్ రాజ్యాంగాన్ని ప్రకటించారు. దీన్ని చర్చి మతాధికారులు ప్రజలచే ఎన్నుకోవాలని సూచించారు. కాథలిక్ క్రైస్తవ చర్చిలు దేవాలయాలుగా మార్చగా, పారిస్ లోని నాయకులు మరింత తీవ్ర నిర్ణయాలను తీసుకున్నారు. మతం వ్యక్తిగత విషయమని, ప్రభుత్వానికి దానితో ఎట్టి సంబంధం ఉండదని ప్రకటించారు. ~~అయితే~~ రోబెస్పియర్ ప్రార్థనల బదులుగా సర్వోన్నతుని ఆరాధనలు చేపట్టాల చేశారు. అయితే 1795 నాటికి కొంత మార్పు వచ్చి, క్రైస్తవ ప్రార్థనలకై వారి దేవాలయాలను వారికి తిప్పి ఇవ్వడం జరిగింది. అయితే నెపోలియన్ అధికారంలోకి రాగానే, కాథలిక్ మతాన్ని రాజ్యమతంగా చేశారు. అలా మతపరంగా ఫ్రెంచి విప్లవం అనుకున్నదానికంటే సాధించింది తక్కువే.

మొత్తం మీద భూస్వామ్యవ్యవస్థ,
సర్వాధికారత్వం, ప్రత్యేకాధికార వర్గాల ప్రివిలేజెస్ ని రూపుమాపడం; చర్చి ని రాజ్యాధికారాల నుంచి తొలగించడం వంటి విషయాల్లో ఫ్రెంచి విప్లవం విప్లవాత్మకమైన ఫలితాల్ని సాధించిందనడం వాస్తవం. అయితే రాజకీయ సమానత్వం సాధించలేకపోవడం, నెపోలియన్ చేత నియంతృత్వం తిరిగి రావడం - పౌర హక్కులు కొన్ని అణచివేయబడడం. వంటి విషయాల్లో విప్లవం అనుకున్నదానికంటే సాధించింది తక్కువే.

Q: "I found the crown of France lying on the ground and I picked it up with my sword." - Napoleon
Explain

Ans: A) Short notes [illegible]
పే.నెం. 363 of A Study of European History (1453-1815) by L. Mukherjee

B) Essay question [illegible]
పే.నెం. 63 of M.A. H(P)-3 [illegible] [illegible] [illegible] 2 of Ambedkar O.U.

Q: "If the conquests of Napolean were ephemeral his civilian work is built upon granite" — Explain

or

"The consulate was the period of Bonaparte's chief and most enduring contributions in the development of French institutions" — Hayes
Elucidalé

Ans. పే.నెం. 66 of M.A. H(P)-3 [illegible] [illegible] [illegible] 2 of Ambedkar O.U.

Q: నెపోలియన్ ఫ్రెంచి విప్లవ వారసుడా - లేదా చర్చించుము

నేనే విప్లవాన్ని, విప్లవ వారసుణ్ణి అని నెపోలియన్ చెప్పుకున్నాడు. అది సమంజసమా? చర్చించుము.

Ans: పు.టే. 97, ఆధునిక ప్రపంచ చరిత్ర, B.A. III year Vikram Series

Q: నెపోలియన్ పతనానికి కారణాలు ఏవి?

Ans: పు.టే. 92 of ఆధునిక ప్రపంచ చరిత్ర B.A. III year p. Vikram Series.

Q: ఫ్రెంచి విప్లవ స్వభావమును తెల్పుము.
or
Write about the character and nature of French Revolution.

A: పు.టే. 82 of M.A.H (P)-3 చరిత్ర ~~ఆధునిక~~ విప్లవాలు 2.

మరియు

పు.టే. 158 of Gopala Reddy - W.H.

Q: Achievements of the French Revolution:

Ans: పు.టే. 177 of Gopala Reddy

Q: ఫ్రెంచి విప్లవ ఫలితాలను వ్రాయండి.

Ans: p: 83 of Ambedkar O.U. book M.A.H (P)-3 చరిత్ర.

Q: వియన్నా కాంగ్రెస్ (1815) నిర్ణయాలను పేర్కొని, దాని [illegible] ఫలితాలను వివరించుము

Ans: పుట 56 ఆధునిక యూరపు చరిత్ర, M.A. Technical Series.

Also see p: 192 of Gopala Reddy.

Q: నెపోలియన్ సామ్రాజ్యము ఫ్రెంచి విప్లవం నుండి సంక్రమించిన (→ Napoleon Empire) novel principles (which it inherited from the French Revolution) ను వివరించుము.

Ans: పుట 572 of C.J.H. Hayes.

IMP

Q: "Napoleon showes himself at once the heir of the Revolution and the product of the reaction against it" comment

Ans: పుట 362 of L. Mukherjee book.

Q: How did Napoleon Bonaparte heal the wounds of France inflicted by the Revolution and correct the errors perpetrated by its leaders? (2000 CSE)

Ans: మొదటి కాన్సల్ గా అధికారాలు చేపట్టిన వెంటనే, నెపోలియన్ విప్లవము వల్ల కలిగిన గాయాలను మాన్పుటకు కృషిని ప్రారంభించినాడు.

ఫ్రెంచి విప్లవకాలంలో ఫ్రెంచి ప్రజలు ఎంతో, భయభ్రాంతులకు లోనైనారు. ఎంతో రక్తపాతం జరిగినది. ఎంతోమంది హత్య చేయబడినారు. విప్లవ ఫలితాలు నెపోలియన్ అధికారం చేపట్టిన తర్వాతే మాత్రమే అనుభవంలోనికి వచ్చినవి. నెపోలియన్ ఉన్నతమైన, పరిపక్వమైన పాలనా విధానాన్ని అమలుపరిచినాడు. దేశంలో ప్రశాంతత, సుస్థిరత ఏర్పడినవి. దేశంలో (అరాచకాన్ని అణిచివేసి) ఫ్రెంచి భద్రతను (1) ప్రజలలో విశ్వాసాన్ని పునఃప్రతిష్ఠించినాడు.

విప్లవ శాసనసభలు విచారణకు నోచుకొనకుండా (2) నిర్బంధించిన వారిని నెపోలియన్ విడుదల చేసినాడు. బందీలను నిర్బంధించే శాసనమును రద్దు చేసినాడు. (3) ఎమిగ్రేస్ (విప్లవము వల్ల బాధపడి దేశమును వదలివెళ్ళిపోయిన ఉన్నత కుటుంబీకులు) ప్రభువులు. వీరంతా తిరిగి స్వదేశానికి రావడానికి వారి ఆస్తులను తిరిగి ఇచ్చి, వారిని స్వాగతించి ఫ్రాన్స్ కు ఆహ్వానించినాడు. పైవిధంగా 40,000 వచ్చినవారు ఫ్రెంచి పౌరులుగా గౌరవంగా జీవించారని నెపోలియన్ ప్రకటించాడు.

దీనికి పర్యవసానంగా అంతవరకూ ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడి ఇచ్చిన ఆస్తిలేని రాజకీయ జీవులను కొనసాగించారు. ఆసక్తిపరులైన కొందరిని తమను ఉన్నత ఉద్యోగాలలో నియమించారు.

ఉద్యోగాల్లో, సంపదలో నిలకడ లేకుండా ప్రభావ గల వర్గాలు ఏ సాంఘిక, రాజకీయ వర్గమునకు చెందినా సరే పంపకాలను అధికారాలను, సైన్యంలోను ఉద్యోగాలను ఇచ్చారు. ఈ విధంగా సాంఘిక సమానత్వాన్ని పాటించారు.

విప్లవం, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బాగా దెబ్బతీసింది. నెపోలియన్ అధికారంలోకి రాక ముందు వర్తక, వ్యాపార వర్గాల, ఆర్థిక లావాదేవీలు నష్టపోయిన వర్గాల విశ్వాసము బాగా దెబ్బతిని ఉంది. ~~బూర్స్~~ బోర్స్ (Bourse) పై పడు ధరలకు పడిపోయిన స్టేట్ బాండ్ విలువ నెపోలియన్ అధికారానికి వచ్చిన కొద్ది వారాలకే ఇరవై ఫ్రాంకులకు పెరిగింది. డిపాజిట్ తీసిన [illegible], దాని స్థానంలో ఒకేసారి వసూలు ప్రత్యక్ష పద్ధతిలో వసూలును ప్రవేశపెట్టి నెపోలియన్ పెట్టుబడిదారులను, వర్తకులను మెప్పించారు. "నేషనల్ క్రెడిట్" పెంపొందించేందుకు "సింకింగ్ ఫండ్" ను ఏర్పాటు చేసినాడు. అమ్ముతుండా ఉన్న ప్రభుత్వ బాండ్లలో కొంత భాగాన్ని, దీని

అందుబాటులో ఉంచబడి సర్క్యులేషన్ లో ఉన్న
స్టేట్ బాండ్లు ప్రజలనే తిరిగి కొని తృణీకరించ
-బడింది. దాదాపు 60% పైగా విభిన్న పేపర్
సెక్యూరిటీల లో మనీ మార్కెట్ వెల్లువెత్తి ఉంది.
వీటన్నిటి విలువ బాగా పడిపోయింది. మనీ మార్కెట్ ని
విముక్తి చేసేందుకు నెపోలియన్ ఈ విభిన్న పేపర్
సెక్యూరిటీలని వెనక్కి తీసుకున్నాడు. ఈ పాత సెక్యూరిటీల
ప్రస్తుత విలువ & అంత ఎక్కువ విలువ గలిగిన కొత్త ప్రభుత్వ
సెక్యూరిటీలని ప్రజలకి ఇచ్చాడు. జాతీయ శాసన సభ
ముద్రించిన 'అసిన్యాట్స్' అను కాగితపు డబ్బును
(paper currency) రద్దు చేసి కొత్త నాణేలను
ముద్రించెను. డబ్బు ద్వారా అమ్మకాలను స్థిరీకరించుటకు,
పరిశ్రమలను, వర్తకాలను ప్రోత్సహించుటకు 1800 లో
'బాంక్ ఆఫ్ ఫ్రాన్స్' స్థాపించబడింది.
యాన్యుటీస్ హోల్డర్స్ (annuities holders) కు
చెల్లింపులు చేయుట (నగదులో చెల్లింపులు చేయుటకు)
కావలసినంతగా బ్యాంక్ నోట్లు జారీ చేయుట
ఈ బాంక్ యొక్క ప్రారంభ ముఖ్యమైన విధులు.
1803 లో పారిస్ కు బాంక్ నోట్లు జారీ చేసే
సర్వహక్కుని ఈ బ్యాంక్ సాధించింది.
బాంక్ ఆఫ్ ఫ్రాన్స్ ప్రపంచంలోని ఆర్థిక సంస్థల్లో
ప్రముఖమైనదిగా గుర్తింపబడింది. వ్యాపార
పరిశోధనలకు బహుమానాలను ప్రకటించి, పరిశ్రమల

ప్రోత్సహించబడింది. 1812 వరకు నెపోలియన్ దగ్గర [illegible]
[illegible] ఇతర వ్యవస్థ [illegible] మార్కెట్ [illegible]

~~1789లో విప్లవం రావడానికి, ఆదాయ వ్యవస్థ~~
~~కూలడానికి~~, 1799 లో డైరక్టరీ పతనం కావడానికి ఆర్థిక వ్యవస్థ కారణాలయ్యాయి. అట్టి పరిస్థితి ఏర్పడకుండా నెపోలియన్ చాల ముందు జాగ్రత్తలు తీసుకొన్నాడు. పన్నుల విధింపు, వసూళ్ళను కేంద్రీకృతంలో అంతర్గతంగాను విద్యలు చేసి, పన్నుల వసూళ్ళను సమర్థవంతంగా నిర్వహించి. రాజ్య ఆదాయాన్ని పెంచాడు. సులభంగా చెల్లింపగలిగే పరిమిత మొత్తాన్ని భారం పడేటట్లు పన్నుల విధించడం జరిగింది. ఇంతకు ముందు తన ఆదాయంలో 2/5 లేదా 3/5 వంతు పన్నుల రూపంలో చెల్లిస్తున్న వ్యక్తి, ఇప్పుడు తన ఆదాయంలో 1/5 వంతును మాత్రమే పన్నుగా చెల్లించే వెసులుబాటు కల్పించబడింది. ప్రభుత్వానికి రాజ్య ఆదాయం రెట్టింపు అయింది. అనవసరమైన ఖర్చులను తగినంత తగ్గించాడు. ఇతర దేశాల్లో ఉన్న ఫ్రెంచ్ సైన్యాల పోషణ, ఖర్చులను ఆయా దేశాలపైనే విధించాడు. పెద్ద పొదుపు చర్యలను చేపట్టాడు. (ప్రభుత్వ) ఖర్చులను తగ్గించాడు. సుస్థిరమైన ఆర్థిక కార్యకలాపాన్ని కొనసాగించడంలో శ్రద్ధ తీసుకున్నాడు.

ఫ్రెంచి విప్లవకాలంలో చర్చి (6) అధికారానికి రాజ్యాధికారానికి మధ్య తీవ్ర సంఘర్షణ ఏర్పడింది. జాతీయ శాసనసభ సివిల్ రాజ్యాంగానికి చర్చి మతాచార్యులు బద్ధులై ఉండాలని ~~ఆదేశిస్తే~~, ~~ఆదేశించగా~~, జాతీయ కన్వెన్షన్ మతాలను మొండుకేసి వేయు, చర్చిల స్థానంలో హేతువాద దేవాలయాలను స్థాపించి పెద్ద మతవిరుద్ధ చర్యలను చేకొన్నది. ప్రజా జీవితంలో కాథలిక్ చర్చికిగల విశేష ప్రాధాన్యతను గమనించిన నెపోలియన్ చర్చితో వైరంకన్నా సఖ్యత చేయుట మేలని భావించాడు. విప్లవ కాలం వలన విచ్ఛిన్నమైన కాథలిక్ చర్చిని ~~పునఃస్థాపనలో~~, పునఃస్థాపించ తలచి, పోప్ పయస్‌తో 1802లో ఒక ఒప్పందమును కుదుర్చుకొన్నాడు. దీనినే కంకార్డట్ (Concordat) అంటారు. దీని ప్రకారం చర్చి ఆస్తులను ప్రభుత్వం జాతీయం చేసుకోవడం, మఠాలను రద్దుచేయడం, మతాచార్యుల జీతాలను ప్రభుత్వం చెల్లించడం మొదలైన విషయాలకు పోప్ అంగీకారం తెల్పగా, మతాచార్యులను అధికార ప్రతిష్ఠాపన చేయడాన్ని పోప్ పాత్రగా నెపోలియన్ సమ్మతించడం జరిగింది. కానీ ఫ్రెంచి

మతాధికారుల నియామకంలో నెపోలియన్ 89
సూచించిన వ్యక్తిని పోప్ ఆమోదించును.
చర్చి ప్రభుత్వానికి లోబడి యుండవలెనని
నెపోలియన్ అనేక ఆదేశములను జారీచేసెను.
కాథలిక్ మతము ఫ్రెంచి ప్రజలలో అత్యధికుల
మతంగా గుర్తించబడినదిగాని, ఎవ్వరైనా వ్యక్తిగతంగా
ఇష్టపడితేనే తప్ప, ఆ మతాన్ని అనుసరించవలెనని
బలవంతమేమీ లేదు. అనగా మతస్వేచ్ఛ
ప్రసాదించబడింది. ప్రొటెస్టెంట్ చర్చిలకు, యూదుల
సభలకు (Synagogues) ఇదే విధమైన అవకాశాలు
ఇవ్వడం జరిగింది. అధికారిక మతసహనం
సాధించడంలో ఇది ఒక పెద్దముందడుగు. ఎన్నో
అవరోధాల తర్వాత చివరికి మతసహనం
నెలకొల్పడం జరిగింది.

(7) ప్రజల ఆమోదం లేకపోవుటచే విప్లవ కేలండర్
ఉపయోగంలో లేకుండా పోయినదని నెపోలియన్
గ్రహించాడు. కనుక అతడు ఫ్రెంచి విప్లవం నిషేధించిన పాత గ్రెగోరియన్
కాలెండరను పునరుద్ధరించాడు - పునఃస్థాపించాడు.

(Q.) "Marxian Communism is primarily the offspring of German Hegelianism and French Socialism."

Ans: మార్క్సు కమ్యూనిజం లోని మౌలిక సూత్రాల్లో ఒకటి 'డైయలెక్టికల్ మెటీరియలిజం'. అస్థిత్వాల వాదప్రతివాద అంటే వైరుధ్యాల అధ్యయనమే డైయలెక్టిక్. మార్క్సు హెగెల్ యొక్క థీసిస్, యాంటీ థీసిస్, సింథసిస్ల డైయలెక్టిక్ అను చరిత్ర యొక్క మౌలిక వాస్తవం గా అంగీకరించాడు. అయితే ఈ చారిత్రక డిటర్మినిజం ను మార్క్సు రూపం గా డైయలెక్టికల్ మెటీరియలిజం ను చెప్పాలి. ఇది హెగెల్ యొక్క ఆదర్శ డైయలెక్టిక్ కన్నా భిన్నమైంది. హెగెల్ భౌతిక పరిస్థితుల్ని ఆధ్యాత్మిక శక్తులు మలుస్తాయని విశ్వసించాడు. మార్క్సు ప్రపంచం ప్రాథమికం గా భౌతికమైందని ప్రపంచం లోని భిన్న విషయాలు పదార్థాల కదలిక యొక్క భిన్న రూపాలని వాదించాడు. దీని ద్వారా [illegible] సమాజం లో భౌతిక జీవితం ప్రాథమికమైందని ఆధ్యాత్మిక జీవితం ద్వితీయమైందని తెలుస్తుంది- మార్క్సు దృష్టిలో. సమాజం లో భౌతిక జీవనం అనగా జీవనావసరాలని సంపాదించుకునే మార్గం మీదా భౌతిక విలువల్ని ఉత్పత్తి చేసే మార్గం మీదా ఆధారపడి ఉంటుంది. ఈ విధంగా మార్క్సు హెగెల్ ఆదర్శ డైయలెక్టిక్ లోని అవాస్తవ అంశాన్ని

వాస్తవిక ఉత్పత్తి సంబంధాలలో స్థానభ్రంశం చెందించాడు. ఏ సమాజపు వర్గ నిర్మాణం అయినా ఈ ఉత్పత్తి సంబంధాల లోనే నిర్ణయించబడుతుందని మార్క్సు చెప్పాడు.

మార్క్సిజం లో మరో వక్రీకరణం —

ప్రొలెటేరియట్ (కార్మికులు) నియంతృత్వం. ఇది తొలుత ఫ్రెంచ్ సోషలిస్టు లూయిస్ అగస్టి బ్లాంక్ చేత రూపొందించబడింది. బాబెయుఫ్ (Babeuf) యొక్క సోషలిస్టు కార్యక్రమాలలో మార్క్సు ఎమోషనల్ గా సానుభూతి చూపాడు. బాబెయుఫ్ సోషలిస్టు సిద్ధాంతాన్ని హెగెలియన్ ఆదర్శాల లో reconcile చేసేందుకు మార్క్సు యత్నించాడు.

UN Dispute Resolution

① కోర్ఫు ఛానెల్ సమస్య :

కోర్ఫు ఛానెల్ లో తన నౌక & ప్రాణ, ధన హాని కలగడానికి అల్బేనియా కారణమని ఐరాస లో బ్రిటన్ ఆరోపించింది. బ్రిటన్ తన సముద్ర జలాల సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించిందని అల్బేనియా ఆరోపించింది. భద్రతా సమితి వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి అప్పగించింది. ఈ కోర్టు అంతర్జాతీయ న్యాయం ప్రకారం అల్బేనియా దే తప్పని చెప్పి దాన్ని నష్టపరిహారం చెల్లించమన్నది.. అల్బేనియా ఆ నష్టపరిహారాన్ని ఎప్పుడూ చెల్లించలేదు!

② హంగేరీ వివాదం

1956 లో హంగేరీ ప్రజలు తిరుగుబాటు చేయగా USSR సేనలు దాన్ని అణచివేసేందుకు పంపబడ్డాయి. సోవియట్ యొక్క ఈ చర్యని UK, USA, ఫ్రాన్స్ లు భద్రతా మండలి దృష్టి కి తెచ్చి రష్యా సేనల్ని ఉపసంహరించుకోవాలని తీర్మానం చేసాయి. ~~ఈ~~ తీర్మానాన్ని రష్యా 'వీటో' చేసింది.

హంగేరీ పై ఐరాస నియమించిన కమిషన్ నివేదిక ఆధారంగా జనరల్ అసెంబ్లీ హంగేరియన్ల స్వేచ్ఛని, రాజకీయ స్వాతంత్ర్యాన్ని కాలరాస్తున్నందుకు రష్యాని ప్రజల మానవహక్కుల్ని ఉల్లంఘించినందుకు హంగేరీ ప్రభుత్వాన్ని నిందించింది.

ఒక దేశం మొత్తం క్రూరంగా అణచివేసినా [illegible] ఐరాస ని నిస్సహాయం చేయవచ్చని... ఇందుకు అణచివేసే వాడికి 'వీటో' ఉండడం ... అణచివేయడం లో ఆసక్తి

ఉండటం మాత్రమే కారణాలు ప్రపంచానికి విదితమవుతోంది. 93
సోవియట్ రష్యా, ఐ.రా.స. వీరిద్దరు ఎంతమేరకైనా పరస్పరం సహకరించుకున్నప్పటికీ హింసాత్మక ప్రయోజ్ఞ కూడా ఏమీ చేయలేదని హంగేరీ ఘటన నిరూపించింది.

(3) <u>సూయజ్ వివాదం</u>

<u>"The Suez crisis dealt a blow to western imperialism"</u>

20 M

<u>1956 జూలై</u>లో ఈజిప్టు ప్రెసిడెంట్ నాజర్ సూయజ్ కాలువని జాతీయం చేస్తున్నట్లు ప్రకటించాడు. ఈజిప్టులోని సూయజ్ కెనాల్ కంపెనీ షేర్లని ఫ్రీజ్ చేశాడు.

బ్రిటన్, ఫ్రాన్స్ లు దీనిని తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈజిప్టు చర్య 1888 కాన్స్టాంటినోపుల్ ఒప్పందం ద్వారా ఏర్పరచబడ్డ "ఇంటర్నేషనల్ చార్టర్ ఆఫ్ కెనాల్" ని ఉల్లంఘించడమేనని ఆరోపించారు.

కెనాల్ ను నిర్వహిస్తున్న ఫ్రెంచ్ కంపెనీ యొక్క షేర్ హోల్డర్స్ కు భారీ నష్టపరిహారాన్ని చెల్లిస్తామని ఈజిప్టు చెప్పింది. ఈ కంపెనీ లో పలువురికి ఇంటరెస్ట్ ను బ్రిటిష్ ప్రభుత్వం కలిగి ఉంది.

ఇంగ్లాండు, ఫ్రాన్స్ ల నిరసన & ~~[illegible]~~ ఒత్తిడి తీసుకురావటం లో <u>1956 ఆగస్టు</u>లో లండన్ లో 24 దేశాల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 22 దేశాలు తమ ప్రతినిధులను పంపాయి. ఈ సందర్భంగా అమెరికా ప్రతినిధులు డల్లెస్ ప్లాన్ ను, ఇండియా ప్రతినిధులు కూడా ఒక్క

అంగీకరించలేదు.

ఫలితంగా విషయం తిరిగి భద్రతామండలి కి చేరింది. కెనాల్ గుండా ఏ వివక్షలేకుండా పోవడానికి స్వేచ్ఛ, బహిరంగ రవాణా ఉండాలని సూత్రాలతో కూడిన ఆరు ప్రతిపాదనలు చేసింది.

ఈ రెండు ప్రయత్నాలు జరుగుతుండగానే 1956 అక్టోబర్ లో ఇజ్రాయిల్ సూయజ్ కెనాల్ ప్రాంతం లోని ఈజిప్షియన్ పొజిషన్స్ పై దాడి చేసింది. వెంటనే ఇంగ్లాండు ఫ్రాన్సులు ఇజ్రాయిల్ ని అనుసరించాయి. అమెరికా భద్రతామండలి లో అగ్రదేశాలు ఈజిప్టు లో బలప్రయోగాన్ని వెంటనే నిల్పివేయాలని తీర్మానం చేయగా దాన్ని బ్రిటన్, ఫ్రాన్సులు 'వీటో' చేశాయి.

ఆ తర్వాత జనరల్ అసెంబ్లీ జోక్యంతో 1957 ఏప్రిల్ నాటికి ఐరాస వల్ల ఈజిప్టు నుండి విదేశీ బలగాలు వెనుదిరిగాయి. ఈజిప్టు కూడా 1888 కాన్స్టాంటినోపిల్ ఒప్పందాన్ని, ఐరాస ఛార్టర్ ని గౌరవించేందుకు అంగీకరించింది.

1958 జూలై లో జెనీవా లో సూయజ్ షేర్ హోల్డర్స్ కి చెల్లించాల్సిన నష్టపరిహారం విషయమై అంతిమ ఒప్పందం పై సంతకాలు జరిగాయి. ఇలా సూయజ్ సంక్షోభం పశ్చిమ/పాశ్చాత్య రాజ్యాల సామ్రాజ్యవాదానికి చావుదెబ్బ తీసింది.

సూయజ్ ఘటన ప్రపంచశాంతి కి ప్రమాదకారి గా ఎదురైనా, వివాదంలో జోక్యం, పరస్పర అంగీకారమైన ఒప్పందం కుదర్చడంలో ఐరాస విజయం సాధించింది!

④ <u>అల్జీరియా - ఫ్రాన్స్</u>

ఫ్రెంచ్ పాలన నుంచి విముక్తికై అల్జీరియన్ల పోరాటం, ఆఫ్రో ఆసియా 1955 ఫ్రాన్స్ పైన చర్యల్ని భద్రతా మండలి ముందుకు తెచ్చింది. ఈ విషయంలో ఐరాస జోక్యాన్ని ఫ్రాన్స్ ఏ మాత్రం ఒప్పుకోలేదు. చివరికి 1962 లో ఇరుపక్షాల మధ్య రాజీల ద్వారా ఈ సమస్య అదే పరిష్కారమైంది!

⑤ <u>కాంగో సంక్షోభం</u>

2-9-2

2-9-2007

Colonial Liberation

Latin America - Bolivar

నెపోలియన్ I, 1808 లో స్పెయిన్ పై దండయాత్ర చేయటం, లాటిన్ అమెరికాలో విమోచనా పోరాటానికి తక్షణ ప్రోత్సాహం కల్పించింది.

దక్షిణ అమెరికా యొక్క దక్షిణ ప్రాంతంలో శాన్ మార్టిన్ అనే గొప్ప నాయకుడు, దక్షిణ అమెరికా యొక్క ఉత్తర ప్రాంతంలో సైమన్ బొలివార్ అనే గొప్ప నాయకుడు శక్తివంతమైన పెరూ అక్రమాలను చీల్చి క్రమంగా మూడు తెలిసిన స్వతంత్ర రిపబ్లిక్‌లు ఏర్పడేందుకు తోడ్పడ్డారు.

సైమన్ బొలివర్ వెనెజులా లో 1783 లో ఒక సంపన్న కుటుంబంలో జన్మించాడు. విదేశాలలో విద్య గరిపాడు. స్పెయిన్, మెక్సికో, ఫ్రాన్స్ దేశాలలో విస్తృతంగా పర్యటించాడు. స్పెయిన్లో కొంత కాలం గడిపాడు. ఆ సమయంలో స్పెయిన్ రాజు యొక్క అవినీతి పాలనను ప్రత్యక్షంగా చూశాడు. 1802 లో వెనెజులాకి తిరిగి వచ్చాడు. తన భార్య అకాల మరణంతో క్రుంగిపోయిన బొలివర్, ~~తిరిగి యూరప్ కు వెళ్ళాడు. అక్కడ~~ యువకుడుగా కలిసిన ఒక గురువు ప్రేరణతో తన సంపదను, కాలాన్ని తన దేశం యొక్క స్వాతంత్ర్యానికి వెచ్చించాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడు కొంత సైన్యాన్ని, కొంత నాయకులను సేకరించి, ఫ్రాన్సిస్కో డి మిరాండా

నేతృత్వంలోని దేశభక్త సైన్యంలో జాలీకలిశారు.

"అమెరికన్ డిక్లరేషన్ ఆఫ్ రైట్స్ అండ్ గ్రీవాన్సెస్" మరియు "డిక్లరేషన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ మాన్" ~~ఆధారంగా~~ లను ఆధారంచేసుకొని మిరాండా, బొలివర్‌లు వెనిజులాకు రాజ్యాంగాన్ని రచించారు. ~~(అంతలో మిరాండాను గెరిల్లా దాడి ప్రయోగాలు మధ్య పోరాటాలు జరిగాయి. మిరాండా స్పానిష్ వారికి చిక్కి కాడిజ్ (Cadiz) లోని జైలులో నాలుగేళ్ళ అనంతరం మరణించాడు)~~

స్పానిష్ సైనికుల ~~చేతుల్లో~~ ~~నుండి~~ ప్రాణాలు తప్పి ~~రక్షించుకున్న~~ బొలివర్ కొలంబియాకు వెళ్లాడు. కొలంబియా పాక్షికంగా దేశభక్తుల నియంత్రణలో ఉంది. ~~బొలివర్~~ కార్టజీనా సైన్యంలో బొలివర్ నేతృత్వంలోని చిన్న సైన్యం మగ్దలీన నది ప్రాంతం నుండి పోరాటాలు ప్రారంభించాడు. వేగంగా కదిలే తదితరుల, గెరిల్లా విధానాన్ని అవలంబించడం ద్వారా, ~~సైనికులను~~ సామాజిక వర్గాలకు, వర్ణానికి అతీతంగా కేవలం ప్రతిభ ఆధారంగా సైనికులను ఎంపిక చేసుకోవడం బొలివర్ ప్రత్యేక విజయాలను సాధించాడు. ~~ఫలితంగా~~ కొలంబియన్ సైన్యంలో జనరల్ స్థాయికి ఎదిగాడు. వెనిజులాకు విమోచనం కలిగించేందుకు ఆయన రచించిన ప్రణాళికకు కూడా ఆమోదం లభించింది.

~~ఈ ప్రణాళికను అమలు పెట్టి ప్రయత్నంలో~~
భాగంగానే ఆగస్టు నెలలోపాలు సాగిన తరువాతలో, బొలివర్ 499
500 మంది సైన్యంతో అష్టకష్టాలు, ఓటములు లాంటి బాధలతో
కారకాస్ చేరుకుంది, స్పెయిన్ సైన్యం ఆ నగరం నుండి
వెనక్కు మరలింది. బొలివర్ విజయంతో కారకాస్‌లో
ప్రవేశించాడు. ఆ నగరవాసులతని
"<u>లిబరేటర్</u>" అనే బిరుదునిచ్చింది. రిపబ్లిక్
పునఃస్థాపన చేయబడింది. ఆ రిపబ్లిక్ యొక్క కాంగ్రెస్
బొలివర్‌కు నియంతృత్వ అధికారాలని
కట్టబెట్టింది. అయితే బొలివర్ యొక్క విజయం
ఎంతో కాలం నిలువలేదు. <u>1814</u> లో నెపోలియన్
ఓటమితో స్పెయిన్ సైన్యం అమెరికా ఖండంలోకి తిరిగి
~~పంపించబడింది~~ పంపబడింది. రాజరికవాదులలో తిరిగి వెనిజులా మైదానాలలో
ఉద్యమం తిరుగుబాటులు సాగించారు. ప్రజలంతా, ఇలనెరోస్ (లేదా
కౌబాయ్స్) రాజరికవాదులతో చేయికలిపారు. ఇలనెరోస్
గుంపు ఒకటి కారకాస్‌పై దాడిచేసి ఎదుర్కొన్న వారిని
అణచివేయడంతో బొలివర్ కారకాస్‌ను వదలి
మిగిలిన సైన్యంతో కొలంబియాను చేరాడు. కాని
అంతఃకలహాలతో అట్టుడుకుతున్న కొలంబియాను
వదలి 1815 మే నెలలో బ్రిటిష్ వలసదీవి అయిన
జమైకా చేరాడు.

ఇంతలో స్పెయిన్ సైన్యం వెనిజులాను, ఉత్తర
కొలంబియాను తన అధీనంలోకి తెచ్చుకుంది. దక్షిణ
అమెరికా ఖండంలో ఒక్క అర్జెంటీనాలోనే తిరుగుబాటు
ఉంది.

స్వేచ్ఛాయుత విజయం పట్ల ప్రజలకు విశ్వాసం కల

బొలివర్ను ఈ పరిణామాలు ఏ మాత్రం క్రుంగదీయలేదు. జమైకాలో ఉండి (అతడు వ్రాసిన-గా ఉన్న పత్రం "ది లెటర్ ఫ్రం జమైకా" గా ప్రఖ్యాతం. దీనిలో దక్షిణ అమెరికా పట్ల సమగ్రమైన వ్యూహం వేసినా లాటిన్ అమెరికాలో రాజరికం సరిపడదన్నాడు. వివిధ ప్రాంతాల సాంఘిక, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏ ప్రాంతానికి ఏ తరహా ప్రభుత్వం సరిపోతుందో తెలిపాడు. ఉదాహరణకు చిలీలో ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని, పెరూలో నియంతృత్వం ఏర్పడుతుందని పేర్కొన్నాడు.

జమైకానుండి బొలివర్ "హైతి" చేరుకున్నాడు. అక్కడ కొంత ఆయుధాల మద్దతు పొంది వెనిజులాలో కాలుమోపేందుకు రెండు విఫల ప్రయత్నాలు చేసి ఒరినోకో నదీ లోయలో స్థావరం ఏర్పరచుకున్నాడు. ఈ ప్రాంతం స్పానిష్ అధికార కేంద్రాలకు దూరంగా ఉండటం, దేశభక్త బృందాలు కూడా ఈ ప్రాంతంలో పనిచేస్తూండటం దీనికి కారణం. 1816 సెప్టెంబర్లో ఒరినోకో నదీ డెల్టాకు చేరి అంగోస్తురా (ప్రస్తుత సియుడాడ్ బొలివర్) పట్టణాన్ని తన కేంద్రస్థానంగా చేసుకున్నాడు.

దేశభక్త గెరిల్లా దళాలు, ల్లనేరోస్ కూడా అతని తోపాటు వచ్చారు. నెపోలియనిక్ యుద్ధానంతరం మాజీ సైనికులు బ్రిటిష్ సైన్యం కొంత వెనిజులాకు వచ్చి దేశభక్త సైన్యంలో చేరుకుపోయారు. (బ్రిటిష్ వర్తకులు ఆయుధాల కొనుగోలుకు బొలివర్కు సహకరించారు. వలస ప్రజలకు ఫెర్డినాండ్ ఎటువంటి రాయితీలు ఇచ్చేందుకు

నిరాకరించినప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం బొలీవర్‌కు నైతిక
మద్దతును అందించింది. నిర్ణయాత్మకమైన పోరాటం
సమయములోన బొలీవర్ అంగోస్తుర ఒక సభను
నిర్వహించి నియంతృత్వ అధికారాలను దఖలుపరచుకున్నాడు.
~~బొలీవర్~~ ప్రకటించిన దినమునుండి స్పానిష్ సేనలను
వెళ్ళగొట్టాలని బొలీవర్ ప్రయత్నం చేశాడు.
ఒరినోకో మరియు అరౌకో (ORINOCO & ARAUCO)
నదుల వెంబడి మైదానాల గుండా ముందుకు సాగి
కొలంబియాన్ ఆండెస్ (ANDES) ను ఎక్కి, అటు
భాగాలు ఉన్న పీఠభూమిని చేరాడు. బొయకా
(Boyaca) వద్ద రాచరికవాదులను నిర్ణయాత్మక సైన్యం
సంక్షిప్త పోరాటంలో ఓడించి బొగోటా ~~[illegible]~~
ప్రవేశించింది. కొలంబియా స్వేచ్ఛను పొందింది. (1)
తరువాత బొలీవర్ వెనిజులాను స్వేచ్ఛాయుతం చేసేందుకు
సన్నద్ధుడైనాడు. 1821 జూన్‌లో ~~[illegible]~~ కారబోబో
(carobobo) వద్ద నిర్ణయాత్మక రణరంగం ఉదార యుద్ధమైన
స్పెయిన్ సైన్యాన్ని చెల్లాచెదరు చేశాయి. కొన్నాళ్ళలోని
కొన్ని పట్టణాలు, కోటలు లభించి వెనిజులా స్వేచ్ఛను (2)
పొందింది.

అయితే పెరూ ఆండెస్ పర్వత ప్రాంతం స్పెయిన్
సైన్యం ఆధీనంలో ఉన్నంతకాలం స్పానిష్ అమెరికా
స్వాతంత్ర్యానికి ప్రమాదం పొంచి ఉన్నట్లు భావించిన బొలీవర్
క్విటో ఈక్వెడార్ రాజధాని ~~[illegible]~~ ఆక్రమణకు సిద్ధమైన బొలీవర్,
తన లెఫ్టినెంట్ జోస్ ఆంటోనియో డి సుక్రే ని

ఈక్వెడార్లోని గుయాక్విల్ పోర్ట్‌ను ముట్టడించడానికి కొలంబియా పసిఫిక్ తీరం నుంచి సముద్రం నుండా వచ్చాడు. సుక్రె, గుయాక్విల్ (Guayaquil) చేరుకున్నాడు, అక్కడి క్రియోల్స్ ఆయనకు లోబడి స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. ఇంతలో సుక్రె ఈక్వెడారియన్ ఎత్తు (పాంటాలు) సాగరం క్విటో వద్ద పిచించా (pichincha) పర్వతంలో స్పెయిన్ సైన్యాన్ని ఓడించాడు. సుక్రె విజయం వార్త తెలిసిన బొలీవర్ రాజకీయాల ప్రణాళిక అంతం అయింది. ఇంతవరకు స్వతంత్రం పొందిన కొంతభాగాన్ని మూడు ప్రాంతాలు అనగా వెనిజులా, కొలంబియా, ఈక్వెడార్ లను గ్రేట్ కొలంబియా పేరుతో విలీనం చేశాడు. 1830 లో ఇది విచ్ఛిన్నమైంది. దాని స్థానంలో వెనిజులా, కొలంబియా మరియు ఈక్వెడార్ లుగా మూడు స్వతంత్ర రాజ్యాలు ఏర్పడినాయి.

దక్షిణ అమెరికా ఖండం పెరూలోని లిమా నుండి స్పెయిన్ సైన్యం లోపించిపోయిన వెంటనే శాన్ మార్టిన్ పెరూ స్వాతంత్ర్యం ప్రకటించాడు. అయితే చెప్పుకున్న సాంఘిక సంస్కరణలు కొంతమంది భూస్వాముల నుండి వ్యతిరేకత ఎదురైంది. కాగా లిమా నుండి పారిపోయిన స్పెయిన్ సైన్యం మోహరించబడింది. ఇద్దరూ పాటు సైన్యం మొత్తంగల శాన్ మార్టిన్ దీనిని ఎదుర్కొనలేదు.

ఈ లోగా (జూలై) 1822లో గ్వాయాక్విల్ వద్ద శాన్ మార్టిన్, బొలివర్‌ను కలిశారు. వారిద్దరి మధ్య చర్చల సారాంశం నేటికీ చరిత్రకారులలో జిజ్ఞాస రేపుతూ ఉన్నాయి. అయితే పెరూ సమస్యను పరిష్కరించడానికి కావలసిన సైనికపరమైన, రాజకీయపరమైన మానసికపరమైన స్థైర్యం బొలివర్ మాత్రమే కలిగి ఉన్నాడని శాన్ మార్టిన్ భావించి ఉండవచ్చు.

శాన్ మార్టిన్ తన అంతిమ విజయాన్ని చేపట్టేందుకే అతని కల్పనలు ఆకాంక్షలు హస్తగతం చేసుకోగా అందువల్ల 1822లో రాజీనామా సమర్పించి ఫ్రాన్స్‌కు వెళ్ళిపోయాడు. 1850లో అక్కడ మరణించాడు. అప్పటికి సియర్రాలోని స్పెయిన్ సైన్యం నుంచి లిమాకు ఉద్యమకర్తల ఆశలకు తీవ్ర ముప్పు ఏర్పడగా

(4) పెరూ కాంగ్రెస్ బొలివర్ సాయాన్ని అర్థించింది. బొలివర్ 1823 సెప్టెంబర్‌లో పెరూ వెళ్ళారు. అక్కడ రాజకీయ స్థిరత్వం సాధించడానికి, తన సైన్యాన్ని సమీకరించు-కోవడానికి, వివిధ జాతుల వారిని తన అధీనంలోకి తెచ్చుకోవడానికి దాదాపు ఒక సంవత్సరకాలం పట్టింది. సియర్రాను కష్టంతో అధిరోహించిన తర్వాత, దేశభక్త దళాలు జునిన్ సరస్సు వద్ద 1824లో విజయం సాధించాయి. ఈ యుద్ధంలో అయకుచో వద్ద జరిగిన చివరి పెద్ద పోరాటంలో స్పెయిన్ సైన్యాన్ని ఓడించిన ఘనత సూక్రేకు చెందుతుంది.

ఆ విధంగా మొత్తం విమోచన కృషి



సాధించబడింది. వెనిజులా పెరు మరియు
(5) చర్కాస్ లు ఒకే రాజ్యంగా ఏర్పడ్డాయి కాని 1834లో
రెండు వేర్వేరు రాజ్యాలుగా అవతరించాయి.
బొలివార్ జ్ఞాపకార్థం చర్కాస్ ను బొలీవియాగా
మార్చారు. స్పానిష్ లాటిన్ అమెరికా
విమోచనకు విశేష కృషిచేసిన బొలివార్
గారు మార్చిలో 1830లో కన్నుమూశారు.
హెచ్. జి. వెల్స్ బొలివార్ ను "వాషింగ్టన్
ఆఫ్ సౌత్ అమెరికా"గా వర్ణించారు.



* Africa - Apartheid to Democracy *

దక్షిణాఫ్రికా లో శ్వేత దురహంకార పాలన

పెట్టిన 19 వ శతాబ్దం చివర్లో దక్షిణాఫ్రికా లో బ్రిటిష్ వారు తమ వలస రాజ్యం స్థాపించారు.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత

1) కామన్వెల్తు లో పెరుగుతున్న జాతుల సమానత్వం & భయంతో తెల్లవారు తమ ఆధిపత్యానికై పోరాడడం

2) డచ్ రిఫార్మ్డ్ చర్చ్ తెల్లవారు పాలక జాతి అని ఇతరులు సేవకులని అందుకు బైబిల్ వాక్యాల్లో కూడా ఉదహరించింది

3) దక్షిణాఫ్రికా లో తొలి సామ్రాజ్యవాదులైన డచ్ వారిని బోయర్లు లేదా ఆఫ్రికనర్లు (Afrikaners) అంటారు. తెల్లవారి ఆధిక్యతను కాపాడగలరని 1948 ఎన్నికల్లో Afrikaner Nationalist Party & అధికారం కట్టబెట్టారు. (ANP)

మొదటి ప్రధాన మంత్రి డా॥ మలన్ (1948-54) దక్షిణాఫ్రికా లో "అపార్థీడ్" ను ప్రవేశ పెట్టారు.

మలన్ తర్వాత ప్రధాన మంత్రులు స్ట్రైజ్‌డం (1954-58) వెర్‌వోయర్డ్ (1958-66) వోర్‌స్టర్ (1966-78) వీరంతా అపార్థీడ్ ను మరింత కొనసాగించటం గాక వృద్ధి చేశారు!

అపార్థీడ్ ముఖ్య లక్షణాలు

1) అన్ని స్థాయిల్లో తెల్ల-నల్ల వారిని గట్టిగా వేరు చేయడం వేరు ఊళ్ళల్లో నివసించడం మొదలు రైళ్ళు, హాస్పిటల్స్

విద్యాలయాలు, పార్కులు మొ॥ అన్నీ నల్ల - తెల్ల వారికి వేరు వేరు గానే ఉంటాయి.

2) ప్రతీ వ్యక్తికి జాతి వర్గీకరణం, ఒక గుర్తింపు కార్డు ఇవ్వబడ్డాయి.

3) తెల్ల - నల్ల వారి మధ్య వివాహం, వివాహేతర సంబంధాలు నిషేధించబడ్డాయి.

4) బంటూస్ (Bantus) స్వపరిపాలనా చట్టం (1959) ద్వారా నల్లవారికి సొంతభూములుగా 'బంటుస్తాన్'లు ఏర్పరిచారు. ఇవి అధిక జనాభాతో బాగా క్షీణించిన పేద ప్రాంతాలుగా ఉండేవి.

5) నల్లవారి అన్ని రాజకీయ పార్టీలూ రద్దు చేశారు.

అపార్థీడ్ కి వ్యతిరేకంగా నల్లవారుగాని తెల్లవారుగాని ఎవరు గళం విప్పినా వారిని "కమ్యూనిజం అణచివేత చట్టం" క్రింద విచారణ జరిపేవారు. అయినా నిరసనలు చోటు చేసుకున్నాయి.

1) 1952 లో నల్లవారి రాజకీయ పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ANC) నేత లుథూలి ప్రేరణలో పద్ధతి ప్రకారం అపార్థీడ చట్టాల్ని నల్లవారు ఉల్లంఘించే ఉద్యమం చేశారు.

2) 1955 లో ANC క్లిప్‌టౌన్ (జొహన్నెస్‌బర్గ్ సమీపంలోని) లో "ఫ్రీడం చార్టర్" ను ప్రకటించింది

— చట్ట సమత్వం
— సమావేశం, కదలిక, వాక్, మత, పత్రికా స్వాతంత్ర్యాలు
— పనిహక్కు

— సమాన, పని సమాన వేతనం సూత్రంపై పనివాళ్ళ
— ఉచిత వైద్యం
— ఉచిత, నిర్బంధ, సమ విద్య మొదలైనవి కోరింది.

3) ప్రతీకార మోడలపైన మొదటి నల్ల, తెల్ల చర్చి నాయకులు & మిషనరీలు అపార్థీడ్ కి వ్యతిరేకంగా మాట్లాడారు.

4) 1957 బస్ బాయ్‌కాట్... పెరిగిన బస్ ఛార్జీలు చెల్లించకుండా రోజూ వేల మంది నల్లవారు 10 మైళ్ళు (up & down 20 miles) నడిచి - వెళ్ళి & వచ్చేవారు. చివరికి ప్రభుత్వం ఛార్జీలు తగ్గించింది.

5) 1960 లో షార్ప్‌విల్లె లోని పెద్ద ప్రదర్శన పై పోలీసు కాల్పుల వల్ల 67 మంది చనిపోగా వేల మంది గాయపడ్డారు. ఆ ఏప్రిల్ 15,000 ఆఫ్రికన్లని అరెస్టు చేసి ANC ని నిషేధించారు.

6) ద్రవ్యోల్బణం కి తగ్గట్టు ఆఫ్రికన్ వేతనాల్లో పెరుగుదల లేకపోవడంతో 1970 లలో నిరసన పెరిగింది. డచ్ వారి భాష దక్షిణాఫ్రికాలో డచ్ వారి భాష Afrikaans ని నల్లవారి పాఠశాలల్లో తప్పనిసరి చేశారు. దీని వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేశారు. వీటిపై పోలీసు కాల్పుల్లో వందల అఫ్రికన్లు మరణించారు. కానీ ఇలాంటి పోలీసు దౌర్జన్యానికి బదులుగా నిరసన దేశవ్యాప్తంగా విస్తరించింది.

దక్షిణాఫ్రికా వెలుపల కూడా అపార్థీడ్ పై నిరసన బలపడసాగింది. 1961 కామన్వెల్త్ సమావేశంలో

దక్షిణాఫ్రికా పై విమర్శలు వెల్లువెత్తాయి. దక్షిణాఫ్రికా కామన్వెల్త్ సభ్యత్వం ~~అంతమవుతుంది~~ కూడా. ఐక్యరాజ్యసమితి, ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటీలు కూడా అపార్థీడ్‌ని నిరసించాయి. ఐరాస 1962 లో దక్షిణాఫ్రికాని ఆర్థికంగా బహిష్కరించాలని తీర్మానం చేసింది. ~~అయితే~~ బ్రిటన్, USA, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీలు అపార్థీడ్‌ను బహిరంగంగా ఖండించినా దక్షిణాఫ్రికాతో వ్యాపారం మాత్రం కొనసాగించాయి. దాంతో ఐరాస తీర్మానం ఆచరణ లో కొరగానిదయ్యింది. ఈ దేశాలు ఆఫ్రికా లో కమ్యూనిజం వ్యాప్తిని నియంత్రించగలదని దక్షిణాఫ్రికా కి పెద్ద ఎత్తున ఆయుధాలు అమ్మేవి.. దాంతో వెర్వోయర్డ్ (1958-66), వార్స్టర్ (1966-78) ప్రధానులు అపార్థీడ పై తీవ్ర ప్రపంచం నిరసనల్ని 1970ల దాకా పట్టించుకోలేదు.

కాని 1979 లో నూతన ప్రధానమంత్రి P.W. బోథా తెల్లవారి నియంత్రణ కొనసాగాలి అంటే అపార్థీడ్ లో తీవ్ర ప్రజాస్వామ్యీకరణ రావాల్సి ఉంటుంది తప్పదని గ్రహించాడు ... ఈ మార్పు కి కారణాలు

1) కామన్వెల్త్, ఐరాస, OAU ల విమర్శలు వెల్లువెత్తడం
2) దక్షిణాఫ్రికా చుట్టూ నల్లరాజ్యాలు స్వాతంత్ర్యం పొందడం

ఈ నూతన స్వతంత్ర దేశాల నల్లవారు దక్షిణాఫ్రికాలోని

తమ పాలనలో & ఆధీనం విముక్తి తర్వాత వరకూ అంగోలా 1989
విక్రయించామని ప్రతిజ్ఞలు చేయడం...

3) 1970ల చివర్లో ఆర్థిక మాంద్యం.. చాలా మంది తెల్లవారు యూరోప్ & వెడలి పోవడం..

4) ఆఫ్రికన్ హోం లాండ్స్ పథకం ఘోర వైఫల్యం..

5) 1970 లో తమ దేశ నల్లవారిని బాగా చూడడం మొదలు పెట్టిన USA దక్షిణాఫ్రికా పై నిరసన పెంచడం మొదలైంది.

బోథ క్రమంగా అపార్థీడ్ లో కొన్ని మార్పులు ప్రవేశపెట్టి అవి ఫలితం ఇవ్వటం వివక్షలను సడలించేలా చేయగలవని ఆశించాడు. ఆ మార్పులు—

1) నల్లవారు ట్రేడ్ యూనియన్లు చేరవచ్చు, సమ్మెలు చేయవచ్చు..(1979)

2) స్థానిక పరిపాలన కౌన్సిల్ ని నల్లవారు తామే ఎన్నుకోవచ్చు (కాని జాతీయ ఎన్నికల్లో ఓటు చేయలేరు.) (1981)

3) పార్లమెంటు లో రెండు కొత్త సభలు — Coloureds కోసం (వీరు మిశ్రజాతీయులు), ఆసియన్ల కి. (కాని ఆఫ్రికన్ల కి ఏ సభా లేదు!)

4) వివిధ జాతుల మధ్య వివాహం, వివాహేతర బంధాల్ని అనుమతించారు. (1985)

5) పాస్ చట్టాల్ని (pass laws) రద్దు చేశారు. (1986)

కాని బోథ ANC ఉద్యమ నాయకుల్ని, దేశ పాలన లో పూర్తి భాగస్వామ్యం లను అసలు

అంగీకరించలేదు. కానీ చివరి ఈ సంవత్సరాలు అత్యున్నతని బుజ్జగింపు లేకపోగా మరింత రాజ్యాంగం చేత పాలన లో అనేకులంటూ భాగస్వామ్యం ప్రతిఘటనలను వారు బాగా ప్రేరేపించారు.

ప్రభుత్వం నల్లవారు మరియు పక్షాల ప్రభుత్వం వల్ల విరోధం బాగా పెరిగిపోయింది. 1986 జూన్ నాటికి దేశమంతా అత్యవసర స్థితి (emergency) ని విధించారు.

అయితే ఇప్పటికి మారినప్పటికీ పెద్దగా నియంతృత్వ ప్రభుత్వం లేదా ఇంకా సంస్కరణ యత్నాలు ఇక ఆ మార్పు ప్రక్రియని సంపూర్ణంగా కాకుండా నిరోధించడం అసాధ్యమైంది కనిపించింది. (USSR లో గోర్బచేవ్ సంస్కరణల సంస్కరణ యత్నాలే కీలకమైంది).

1980ల చివర్లో దక్షిణాఫ్రికా పై అంతర్జాతీయ ఒత్తిడి ప్రభావం పెరిగింది, అంతర్జాతీయ వైఖరి మారింది.

- 1986 August బ్రిటన్ తప్ప కామన్వెల్త్ దక్షిణాఫ్రికా పై కఠిన ఆంక్షలు అమలుపరిచింది.
- 1986 Sept. లో USA కూడా వీటిలో చేరింది.
- నల్లవారు ఈ మధ్య కేవలం బహుళజాతి ప్రభుత్వం పనివారు కాదు... వారిలో తెల్ల విద్యార్థులు, మేధావులు కూడా చేరారు.
- డచ్ రిఫార్మ్డ్ చర్చ్, పెద్దలుగా ఆంగ్లికన్

సమర్థించింది... ఇప్పుడు అపార్థీడ్ ప్రస్తావనకు విరుద్ధమైన ||| ప్రకటించింది.

• చాలా మంది దక్షిణాఫ్రికా తెల్లవారు ఈ విధంగా వేరు రాజకీయ వ్యవస్థ నుంచి నల్లవారిని పూర్తిగా వెలివేయడం సాధ్యం కాదని గుర్తించారు.

1989 లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడైన ప్రెసిడెంట్ డి క్లెర్క్ వ్యక్తిగతంగా అపార్థీడ్ పట్ల ఆసక్తి నల్లవారి మెజారిటీ పాలన రావాలని తెలిపాడు. అయితే చిక్కులు లేకుండా మైనారిటీ హింస, అంతర్యుద్ధం వంటివి లేకుండా సాధించడం ఎలా అన్నదే. డి క్లెర్క్ ఉదార-పక్ష ఆఫ్రికనర్లు (దక్షిణాఫ్రికా లోని డచ్ వారు) నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైనప్పటికీ నిబద్ధతతో పట్టుదలతో డి క్లెర్క్ దేశాన్ని నల్లవారి మెజారిటీ పాలన వైపు క్రమంగా నడిపించగలిగాడు. ఈ దిశలో ముఖ్యమైన మైలురాళ్లు:

1) 27 ఏళ్ళ జైలు జీవితం తర్వాత నెల్సన్ మండేలా విడుదల అయ్యాడు. అప్పుడే చట్టబద్ధం చేయబడ్డ ANC కి నాయకుడు అయ్యాడు.
2) మిగిలిన్న అపార్థీడ్ చట్టాలు చాలా వరకు రద్దు అయ్యాయి.
3) 1919 నుంచి దక్షిణాఫ్రికా పాలిస్తున్న పొరుగు దేశం నమీబియా కి నల్లజాతి ప్రభుత్వ సారథ్యంలో స్వాతంత్ర్యం ఇచ్చారు.
4) 1991 లో ప్రభుత్వానికి ANC కి మధ్య నల్లవారికి పూర్తి రాజకీయ హక్కులు కల్పించేలా నూతన రాజ్యాంగ నిర్మాణానికి సంబంధించి చర్చలు మొదలయ్యాయి.

ఇంతలో ANC లోను విభేదాలు పొడచూపాయి.

సంపూర్ణ జాతీయీకరణం మాత్రమే చేయాలని, నల్లవారి పాలనలో తెల్లవారు భద్రత, సంతోషం పొందగలరని వివరించ యత్నించింది. నెల్సన్ మండేలా విడుదల తర్వాత నల్ల-తెల్ల వారి మధ్య సయోధ్యకు కోరాడు. చర్చలు దీర్ఘమైనవి, చాలా క్లిష్టమైనవి. డి క్లెర్క్ తెల్లవారిని మోసగించాడని విమర్శింపబడ్డాడు. కాగా ANC మరియు నల్లపార్టీ Inkatha నుండి అధికారానికి పోటీ ఎదురైంది.

1993 Spring నాటికి చర్చలు ఫలమయ్యాయి నల్లవారి మెజారిటీ పాలన కు పరిణామం ఎలాగన్న దానిపై అంగీకారం కుదిరింది. జనరల్ ఎలెక్షన్ జరిగింది. $\frac{2}{3}$ వంతుల సీట్లు ANC పొందింది. 1994 మే లో నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాకు తొలి నల్లజాతి ప్రెసిడెంటుగా డి క్లెర్క్ డిప్యూటీ ప్రెసిడెంట్ గా ఉండాలని అంగీకారం ప్రకారం ANC, నేషనల్ పార్టీ, ఇంకథ -- సంకీర్ణ ప్రభుత్వం ఏర్పరిచాయి. కొంత హింస, రక్తపాతం జరిగినా అంతర్యుద్ధం లేకుండా దక్షిణాఫ్రికా వలసపాలన నుండి ప్రజాస్వామ్యంవైపు ప్రస్థానించేలా చేయడం లో నెల్సన్ మండేలా, డి క్లెర్క్ ల కృషి అజరామరమైంది.